ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్త వారికి కూడా అవకాశం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు :
9440897445, 8074636674

శనివారం 7 మార్చి 2026 | సంపుటి: 27 సంచిక: 302
Saturday 7 march 2026 | Vol.No 27 Issue No .302
హైదరాబాద్ | Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

## ప్రజల మద్దతుతో పాలన సాగిస్తున్నాం

- మీ అందరి మద్దతుతోనే గెలిచాం
- మాటలు, మూటలతో గెలిచి రాలేదు
- మా వద్ద ఎలాంటి అక్రమ సంపాదన లేదు
- వర్గీకరణ కోసం చేసిన పోరాటానికి మద్దుతుగా నిలిచా
- మాదిగ ఎంప్లాయిస్ సమన్వయ కమిటీ సమావేశంలో రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మార్చి6 :చిత్తశుద్ధితో ప్రజాసమస్యలు పరిష్కరిస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. శుక్రవారం హైదరాబాద్ శిల్పకళావేదికలో మాదిగ ఎంప్లాయిస్ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పుడున్నది మీరంతా కోరుకున్న ప్రభుత్వమని తెలిపారు. ఇది మీరంతా కష్టపడి తెచ్చుకున్న







ప్రభుత్వమని పేర్కొన్నారు. ఎన్నికల్లో మీరంతా తమకు అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. మార్పు కోసమే ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని వివరించారు. తమది పేదల పక్షపాత ప్రభుత్వమని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. గత పాలకులు ఎన్నో అక్రమాలు చేశారని సీఎం రేవంత్ విమర్శించారు. గత ఎన్నికల్లో తాము మాటలు, మూటలతో గెలవలేదని కుండబద్దలు కొట్టారు. కేవలం ప్రజల మద్దతుతోనే తాము అధికారంలోకి వచ్చామని చెప్పారు. తమ వద్ద ఎలాంటి అక్రమ సంపాదన

మిగతా 2లో..

## మూసీ చుట్టూ నైట్ టూరిజం అభివృద్ధి

### కొత్వాల్ గూడ ఎకో పార్క్ ప్రారంభించిన సీఎం రేవంత్



రంగారెడ్డి,మార్చి6 : మూసీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. మూసీ చుట్టూ వ్యాపారాలు, నైట్ టూరిజం అభివృద్ధి చేస్తామన్నారు. రంగారెడ్డి జిల్లాలోని కొత్వాల్‌గూడ ఎకో పార్కును శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు.

మిగతా 2లో..

## సివిల్స్ ఫలితాలు విడుదల

- సత్తా చాటిన తెలుగు అభ్యర్థులు,
- అనూజ్ అగ్నిహోత్రి ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్

మిగతా 2లో..






## మూడు వారాల్లో క్యాతన్ పల్లి ఎన్నిక

- ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్,మార్చి6 : క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక మూడు వారాల్లో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. క్యాతనపల్లి

మిగతా 2లో..

## రాజ్యసభ నామినేషన్ల పరిశీలన



- స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ తిరస్కరణ
- సింఘ్వీ, వేం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లే

హైదరాబాద్,మార్చి6: రాజ్యసభ అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ల పత్రాలు పరిశీలన శుక్రవారం పూర్తయింది. ఈ సందర్భంగా ఈ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన సాయి అనే వ్యక్తి నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. రాజ్యసభ అభ్యర్థిగా బలపరుస్తూ 10

మిగతా 2లో..

## ఈ నెలాఖరు నాటికి నక్సలిజం పీడ విరగడవుతుంది

- దేశాన్ని నక్సలిజం రహితంగా మార్చే ప్రక్రియ తుది దశకు చేరుకుందన్న అమిత్ షా
- సీఆర్‌పీఎఫ్, కోబ్రా బెటాలియన్లపై ప్రశంసలు
- ఆయుధాలు పట్టే వారికి ఆయుధాలతోనే సమాధానం ఇస్తామని హెచ్చరిక



న్యూఢిల్లీ,మార్చి6 : దేశంలో వామపక్ష తీవ్రవాదాన్ని పూర్తిగా తుడిచిపెట్టేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా మరోసారి స్పష్టం చేశారు. ఒడిశాలోని కటక్‌లో జరిగిన సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) 57వ రైజింగ్ డే వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ మార్చి నెలాఖరు నాటికి

మిగతా 2లో..

## 9 నుంచి పార్లమెంట్ రెండోదశ సమావేశాలు

- ఈ సమావేశాల్లోనే స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాసం
- ఎంపిలకు విప్ జారీ చేసిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలు



మిగతా 2లో..



## నాచారం బ్రహ్మోత్సవాలకు కెసిఆర్‌కు ఆహ్వానం

హైదరాబాద్,మార్చి6 : బీఆర్ఎస్ అధినేత , మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను నాచారం గుట్ట శ్రీ లక్ష్మి నృసింహ స్వామి దేవస్థానం ప్రతినిధులు కలిశారు. ఈ నెల 8 నుంచి 19 వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ శుక్రవారం ఆహ్వాన పత్రికను , స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భగా ఆలయ అర్చకులు కేసీఆర్‌ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రవీందర్ , ఈవో రంగాచారి , అర్చకులు పాల్గొన్నారు.

## ప్రజలను ఏమార్చే పాలన

- రెండేళ్లుగా అదే చేస్తున్నారు
- మరోమారు ప్రజలను మోసం చేసే యత్నం
- గతంలో ఇచ్చిన దరఖాస్తులకే దిక్కులేదు
- 99 రోజుల ప్రజాపాలనపై మండిపడ్డ హరీష్ రావు

హైదరాబాద్,మార్చి6 : గతంలో రెండుసార్లు నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజల నుంచి తీసుకున్న లక్షలాది దరఖాస్తులు పరిష్కారం కాక ఇంకా చెత్తబుట్టల్లోనే మగ్గుతున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ దరఖాస్తులకు దిక్కు లేదు కానీ, మళ్లీ ఇప్పుడు పది వారాల పాటు పది రకాల నాటకాలతో ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధం కావడం సిగ్గు చేటని అన్నారు. రెండున్నరేండ్లలో అసలు ఏం చేసారని ప్రచారం నిర్వహిస్తున్నారు. రేవంత్ రెడ్డి గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించి మీ పైఫల్యాలు ప్రచారం చెప్పుకుంటారా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రజా



పాలన- ప్రగతి ప్రణాళికపై హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. యాక్షన్ ప్లాన్ పేరిట పాలనా వైఫల్యం నుంచి దృష్టి మరల్చేందుకు డైవర్షన్ ప్లాన్ డ్రామాకు తెర తీశారని ధ్వజమెత్తారు. ప్రచార కోసమేనని, ప్రజలకు ఒరిగేదేమి లేదని అన్నారు. 800 రోజుల పాలనలో చేసిందేం లేక, 99 రోజు ప్రణాళిక పేరిట రేవంత్ రెడ్డి మరో

మిగతా 2లో..

## అసంపూర్తిగా అంబర్‌పేట ఫ్లై ఓవర్ సర్వీస్ రోడ్డు

- వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోండి
- సిఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ




హైదరాబాద్,మార్చి6 : అంబర్‌పేట ఫ్లై ఓవర్ కింద ఉన్న సర్వీస్ రోడ్డు నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి శుక్రవారం లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. తెలంగాణ ఆర్థికాభివృద్ధికి ఎంతో కీలకమైన జాతీయ రహదారుల నిర్మాణం విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న రూ. 1.85 లక్షల కోట్ల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టుల కేటాయింపులు కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ అభివృద్ధి మీద ఉన్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనమని

మిగతా 2లో..

## జగన్ హయాంలో ఆర్థిక విధ్వంసం

- వైసిపి వల్ల 30 ఏళ్లు వెనక్కి వెళ్లిన రాష్ట్రం
- ఐదుకోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్
- ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రూ. 3.32లక్షల కోట్ల బడ్జెట్
- పెన్షన్ల కోసమే రూ.33వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం
- వైసిపి విద్యుత్ కొనుగోళ్లతో రూ.12,250కోట్ల నష్టం
- విద్యుత్ సంస్థలకు రూ.1.29 లక్షల కోట్లు నష్టం
- రూ.8,700 కోట్లు జలజీవన్ మిషన్ నిధులు నిరుపయోగం
- రాష్ట్రాన్ని నిలబెట్టాలనే కూటమి కోసం పాటుపడ్డా
- ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

అమరావతి,మార్చి6 : జగన్ హయాంలో ఆర్థిక విధ్వసం చేసి, ఏపీని గందరగోళంలోకి నెట్టివేశారని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ఆర్థిక విధ్వంసం వల్ల ఏపీ 30ఏళ్లు వెనక్కు వెళ్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ద్రవ్యవినిమయ బిల్లుపై పవన్ కల్యాణ్ అసెంబ్లీలో మాట్లాడారు. మంత్రి పయ్యావుల కేశవ్ అసెబ్లీలో



ప్రవేశపెట్టిన బడ్జెట్ ఐదుకోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా ఉందని వ్యాఖ్యానించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 3.32లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. సామాజిక భద్రత పెన్షన్ల కోసమే రూ.33వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. ఇలాంటి పరిస్థితిని తట్టుకోవటం, పథకాలు ఇవ్వటానికి సీఎం చంద్రబాబుకు ఎంతో ధైర్యం ఉండాలని ప్రశంసించారు. ఈ సందర్భంగా 'నేను నాటిన చెట్ల ఫలాలు నా కోసం కాదని...

మిగతా 2లో..

## 13 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా బ్యాన్

- సోషల్ మీడియాతో పిల్లలు నష్టపోవడానికి వీల్లేదు
- అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటాం
- 25 నూతన పాలసీలతో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం
- 3 లక్షల మందికి ఉద్యోగాలు కూడా వచ్చే అవకాశం
- పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం
- స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలతో స్వర్ణాంధ్ర విజన్
- లడ్డూ కల్తీ జరిగినా ఇంకా క్షమాపణలు చెప్పరా
- అసెంబ్లీలో ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చలో సిఎం బాబు



అమరావతి,మార్చి6 : రాష్ట్రంలో 13 ఏళ్లలోపు వారికి సామాజిక మాధ్యమాలను బ్యాన్ చేసే అంశంపై చర్చిస్తున్నామని ఏపీ శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సోషల్ మీడియా వల్ల పిల్లలు నష్టపోవడానికి వీల్లేదన్నారు. సామాజిక మాధ్యమాల్లో విచ్చలవిడితనంపై ఐటీ శాఖ మంత్రి లోకేశ్ ఓ సిఫార్సు కూడా చేశారని సీఎం తెలిపారు. ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం ప్రసంగించారు. సోషల్ మీడియా వల్ల పిల్లలు నష్టపోవద్దనే సంకల్పానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్నారు. స్వప్రయోజనాల కోసం సాంకేతికతను ఉపయోగించుకుంటే అద్భుతాలు సృష్టించవచ్చని , దానికి బానిసై చెడుకు ఉపయోగిస్తే నాశనమవుతారని అన్నారు. 13 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా బ్యాన్ చేస్తే బాగుంటుందని సూచన వచ్చిందని, వారికి సోషల్ మీడియా అందుబాటులో లేకుండా చేసే కార్యక్రమానికి 90 రోజుల్లో శ్రీకారం చుడతామని, 13-16 ఏళ్ల లోపు వారికి ఏం చేయాలన్నదానిపై అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో 25 నూతన పాలసీలు తీసుకురావటం ద్వారా రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని తెలిపారు. వీటితో 23 లక్షల మందికి ఉద్యోగాలు కూడా వచ్చే అవకాశం ఉంటుందన్నారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధికి అవరోధంగా ఉన్న నాలా చట్టాన్ని పూర్తిగా రద్దు చేసి అవినీతిని కట్టడి చేశామని సీఎం చెప్పారు. జన్ విశ్వాస్ ద్వారా పాత చట్టాలను మారుస్తున్నామని.. దీనికి సంబంధించి బిల్లుకు కూడా శాసనసభ ఆమోదం

మిగతా 2లో..

## మూసీ చుట్టూ నైట్ టూరిజం అభివృద్ధి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫామ్‌హౌస్‌లో ఉన్నవారికి పేదల కష్టాలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. నేను సీఎం అయిన తర్వాత రేషన్ కార్డు ఇచ్చా. సన్నబియ్యం ఇచ్చా. ఫ్రీ బస్సు పథకం ఇచ్చా. ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మహిళలంతా నిండు మనసుతో ఆశీర్వదించాలని అన్నారు.మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందాం. అభివృద్ధి విషయంలో రాజకీయాలు లేవు. అభివృద్ధి కార్యక్రమాల్లో రాజకీయ ఉపన్యాసాలకు తావులేదు. అందర్నీ కలుపుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు నడిపిస్తా అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొత్వాలగూడలో ఎకో హిల్ పార్క్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బుద్వేల్ లేఅవుట్‌తో కలిపే రేడియల్ రోడ్–2 ఇంటర్‌చేంజ్‌కు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమానికి శాసనమండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి,ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,మల్లు రవి,ఎంఎల్ ఏలు ప్రకాష్ గౌడ్, మల్‌రెడ్డి రంగా రెడ్డి ,సీఎం మాజీ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులుహాజరయ్యారు. ఈ సందర్భంగా ఎకో హిల్ పార్క్ ను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించి పరిశీలించారు.

## సివిల్స్ ఫలితాలు విడుదల

న్యూఢిల్లీ,మార్చి6 : సివిల్స్ పరీక్ష ఫలితాలను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ శుక్రవారం విడుదల చేసింది. ఈ పరీక్షల్లో అనూజ్ అగ్నిహోత్రి ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించారు. రాజేశ్వరి సువే రెండో స్థానంలో నిలిచారు. ఆకాన్ష్ ధుల్ మూడో ర్యాంక్ పొందారు. రాఘవ్ ఝున్‌ఝున్ వాలా నాలుగో ర్యాంక్ సాధించారు. ఈ పరీక్షల్లో తెలుగు రాష్ట్రాల్లోని అభ్యర్థులు సత్తా చాటారు. సృజన (55వ ర్యాంక్), డీఎస్‌కే ప్రచేత్ (193వ ర్యాంక్), ఎస్. వర్షిత్‌రెడ్డి (259వ ర్యాంక్), ఎం.పవన్‌కుమార్‌రెడ్డి (297వ ర్యాంక్), వి. విక్రమసింహారెడ్డి (541వ ర్యాంక్), గుమ్మల శ్వేత (573వ ర్యాంక్), పోతుపురెడ్డి భార్గవ్ (537వ ర్యాంక్), పుదారి రాహుల్ (748వ ర్యాంక్), కత్తిమాని అనిరుధ్ (786వ ర్యాంక్), కోరపాతుల శ్రీకర్‌రాజు (806వ ర్యాంక్), ఇస్లావత్ శ్రీరామ్ హర్ష (823 ర్యాంక్), కట్టా ప్రత్యూష (908వ ర్యాంక్), గోగుల రాజశేఖర్ (920వ ర్యాంక్), గుగులోతు జితేందర్ నాయక్ (939వ ర్యాంక్) సాధించారు. ఈ పరీక్షా ఫలితాలు విడుదలైన 15 రోజుల్లో వెబ్ సైట్‌లో మార్కులు అప్ లోడ్ చేస్తామని యూపీఎస్సీ ప్రకటించింది. మరిన్ని వివరాలు కోసం ఈ ఫోన్ నెంబర్లు.. 23385271, 23381125, 23098543 సంప్రదించాలని ఉత్తీర్ణులైన అభ్యర్థులకు సూచించింది. ఉదయం 10 నుంచి 05.00 గంటల మధ్య సంప్రదించాలని యూపీఎస్సీ స్పష్టం చేసింది. గతేడాది అంటే.. 2025లో ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షల్లో అర్హత సాధించిన వారికి ఆగస్ట్, సెప్టెంబర్‌లో మెయిన్స్ పరీక్షలు చేపట్టారు. వాటిలో అర్హత పొందిన వారికి ఈ ఏడాది ఫిబ్రవరిలో మౌఖిక పరీక్ష నిర్వహించారు. ఈ చివరి వడపోతలో మొత్తం 1087 మంది అభ్యర్థులు సివిల్స్ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపీఎస్‌తో పాటు గ్రూప్ ఎ, గ్రూప్ బిలో వివిధ సెంట్రల్ సర్వీస్‌లో వీరంతా చేరనున్నారు.

## మూడు వారాల్లో క్యాతన్ పల్లి ఎన్నిక

మున్సిపాలిటీ వివాదంపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు పై విధంగా ఆదేశించింది. మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం మంచిర్యాల జిల్లాలోని క్యాతనపల్లిలో పలు రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక అర్థంతరంగా నిలిచిపోయింది. ఇక బీఆర్ఎస్ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆయనకు కోర్టు రిమాండ్ విధించింది. బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించగా.. ఇటీవల బెయిల్ మంజూరు అయింది. అనంతరం ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. ఆ తర్వాత కేతనపల్లిలోని తన నివాసంలో బాల్క సుమన్ విలేకర్లతో మాట్లాడుతూ.. స్థానిక ఎంపీ వంశీ కృష్ణ, ఎమ్మెల్యే వివేక్‌పై తీవ్ర ఆరోపణలు గుప్పించారు. తనను జైల్లో తీవ్ర ఇబ్బందులకు గురి చేశారంటూ పోలీసులపై ఆయన మండిపడ్డారు. ఫిబ్రవరి 11వ తేదీన తెలంగాణలోని 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు పోలింగ్ నిర్వహించారు. ఫిబ్రవరి 14వ తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. అనంతరం మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు మేయర్లు, డిప్యూటీ మేయర్లు, చైర్మన్లు, వైస్ చైర్మన్ పదవుల ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అలాగే క్యాతనపల్లిలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక వేళ.. ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దీంతో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఆగిపోయింది. దీనిపై బీఆర్ఎస్ పార్టీ నేతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు పై విధంగా ఆదేశాలు జారీ చేసింది.

## ఈ నెలాఖరు నాటికి నక్సలిజం పీడ విరగడవుతుంది

భారతదేశం మావోయిజం నుంచి పూర్తి విముక్తి పొందుతుందని ధీమా వ్యక్తం చేశారు. గతంలోనే నిర్ణయించుకున్న లక్ష్యం ప్రకారం, దేశాన్ని నక్సలిజం రహితంగా మార్చే ప్రక్రియ తుది దశకు చేరుకుందని ఆయన వివరించారు. ముఖ్యంగా ఒకప్పుడు మావోయిస్టులు కలలుగన్న 'తిరుపతి నుంచి పశుపతి' వరకు రెడ్ కారిడార్‌ను నిర్మించాలనే కలలను భద్రతా దళాలు పూర్తిగా నాశనం చేశాయని కొనియాడారు. నక్సలిజం పీడను వదిలించడంలో సీఆర్‌పీఎఫ్, కోబ్రా బెటాలియన్ల అసాధారణ కృషిని అమిత్ షా ప్రశంసించారు. భద్రతా దళాల పటిష్ఠ వ్యూహాల వల్ల నక్సల్స్ ప్రభావం ఇప్పుడు చాలా తక్కువ ప్రాంతాలకు, అది కూడా కొన్ని మారుమూల ప్రాంతాలకే పరిమితమైందని పేర్కొన్నారు. అభివృద్ధికి అడ్డుపడుతూ, పాఠశాలలు, ఆసుపత్రులను ధ్వంసం చేసే మావోయిస్టుల పట్ల ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడదని ఆయన హెచ్చరించారు. ఆయుధాలు పట్టి అమాయకులను పొట్టనబెట్టుకునే వారికి ఆయుధాలతోనే సమాధానం చెబుతామని హోం మంత్రి కఠిన హెచ్చరికలు జారీ చేశారు. మావోయిజం వల్ల దశాబ్దాలుగా వెనుకబడిన గిరిజన ప్రాంతాల్లో ఇప్పుడు అభివృద్ధి పరుగులు తీస్తోందని అమిత్ షా వివరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ వంటి మారుమూల ప్రాంతాల్లో ఇప్పుడు రోడ్లు, విద్యుత్, మొబైల్ కనెక్టివిటీ వంటి మౌలిక సదుపాయాలు వేగంగా అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. ఒకప్పుడు హింసకు నిలయంగా ఉన్న ఆ ప్రాంతాలు ఇప్పుడు అభివృద్ధికి చిహ్నాలుగా మారుతున్నాయని, గిరిజన బిడ్డలకు ఉపాధి, విద్యావకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.

## రాజ్యసభ నామినేషన్ల పరిశీలన

మంది ఎమ్మెల్యేల సంతకాలు నామినేషన్ పత్రాలు ఉండాలని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. కానీ ఆ సంతకాలు సాయి దాఖలు చేసిన నామినేషన్ పత్రాలపై లేవని అధికారులు వివరణ ఇచ్చారు. అందువల్ల ఈ పత్రాలను తిరస్కరించినట్లు వారు తెలిపారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నుంచి రాజ్యసభ బరిలో నిలిచిన అభ్యర్థులు అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. అభిషేక్ సింఘ్వీకి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం వరుసగా మరోసారి అవకాశం కల్పించింది. ఇక వేం నరేందర్ రెడ్డిని తొలిసారిగా రాజ్యసభకు ఎంపిక చేసింది. అసలు అయితే రాజ్యసభ సీటు ఒకటి అభిషేక్ మను సింఘ్వీకి కేటాయిస్తున్నట్లు పార్టీ అధిష్ఠానం గతంలో ప్రకటించింది. ఇక మరో రాజ్యసభ పదవి కోసం కాంగ్రెస్ పార్టీలో చాలా మంది పోటీ పడ్డారు. దాదాపు 16 మందితో కూడిన జాబితాను సిద్ధం చేసి .. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి తీసుకు వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానంతో చర్చించి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని ఎంపిక చేశారు. వివాదరహితుడు కూడా కావడంతో.. ఆయన వైపు అధిష్ఠానం మొగ్గు చూపినట్లు తెలుస్తోంది.

# ప్రజలను ఏమార్చే పాలన

డ్రామాకు తెరతీసిందని ఆరోపించారు.రెండున్నరేండ్ల పాలన తర్వాత ప్రగతి ప్రణాళికలు గుర్తుకు వచ్చాయా?అంటూ నిలదీశారు.అమలుకు నోచుకోని ఆరు గ్యారెంటీలు, పాలన వైఫల్యాలు, కోట్లు కొల్లగొట్టేందుకు చేసిన స్కాంలు, ప్రజల ఛీత్కారాల నుంచి దృష్టి మరల్చేందుకు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మరో డైవర్షన్ ఎ÷-లాన్ అని విమర్శించారు. కోతల సమయం వచ్చినా ఈ సీజన్ ఇప్పటి వరకు రైతు భరోసా దిక్కు లేదు.గత సీజన్ పంట బోనస్ ఇవ్వక చేతులెత్తేసారు. చివరకు యూరియా కూడా సరఫరా చేయలేక రైతులను నడిరోడ్డు మీదకు ఈడ్చారు.నమ్మించి గొంతు కోసిన ఈ మోసాల గురించి రైతులకు వివరిస్తారా? చెప్పాలని డిమాండ్ చేశారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు అని ఊదరగొట్టి, అధికారంలోకి వచ్చాక యువతను మోసం చేశారు. జాబ్ క్యాలెండర్ జాబ్ లెస్ క్యాలెండర్ చేశారు. నోటిఫికేషన్లు ఇవ్వకుండా మూసీ బ్యుటిఫికేషన్ పేరిట లూటీకి తెగబడ్డారు. రాజీవ్ యువ వికాసం పేరిట తీసుకున్న దరఖాస్తులు దిక్కు లేకుండా పోయాయని హరీష్‌రావు విమర్శించారు. యువతకు నైపుణ్య శిక్షణ కార్యక్రమం అంటూ కొత్త పాట పాడుతున్నారని దుయ్యబట్టారు .అందని గ్యారెంటీల కోసం ఎదురుచూస్తున్న లక్షల మంది బాధితుల సంగతేంటో చెప్పాలని,సోలార్ విద్యుత్, పర్యావరణం, డ్రగ్స్ అడ్డుకట్ట లాంటివన్నీ పత్రికల్లో పబ్లిసిటీ ఇచ్చుకునేందుకు పెట్టుకున్న పేర్లు తప్ప, ఇందులో ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ఆరోపించారు.పాలన గాలికి వదిలి పబ్లిసిటీ పేరిట చేస్తున్న మీ గారడీలను ప్రజలు గమనిస్తున్నారని, దుర్మార్గ పాలనను నిలదీసేందుకు గ్రామ గ్రామాన ప్రజలు సిద్దంగా ఉన్నారని హెచ్చరించారు

# ప్రజల మద్దతుతో పాలన సాగిస్తున్నాం

లేదన్నారు. వర్గీకరణ కోసం మాదిగ జాతి ఎంతో పోరాడిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ గుర్తు చేశారు. ఈ పోరాటంలో కొందరు ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 20 ఏళ్ల నుంచీ వర్గీకరణ సమస్య ఉందన్నారు. మీ న్యాయమైన హక్కు కోసం మొదటి నుంచీ మద్దతుగా ఉన్నానని తెలిపారు. వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి సైతం పంపామని వివరించారు. మిత్రుడి కోసం కొన ఊపిరి వరకు కర్ణుడు నిలబడ్డాడని చెప్పారు. కర్ణుడి మాదిరిగా మిత్రధర్మానికి కట్టుబడి మాదిగల వెంట నిలబడ్డామని సీఎం రేవంత్ పేర్కొన్నారు. వర్గీకరణ అంశంలో మాదిగల వైపు న్యాయం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా మీవైపే నిలబడ్డామని ఆయన స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత.. వర్గీకరణ కోసం ప్రకటన చేసిన తొలి రాష్ట్రం తెలంగాణనేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తమ ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లు ప్రభుత్వ ఉద్యోగులేనని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాతే అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చామన్నారు. ప్రగతి ప్రణాళికలో జాగ్రత్తగా వ్యవహరించాలని ఉద్యోగులకు సీఎం రేవంత్ హితవు పలికారు. తెలంగాణలో ఆర్థిక సమస్యలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వం వద్ద పంచడానికి భూములు లేవన్నారు.ప్రభుత్వ ఆర్థిక వెసులుబాటు అంతంత మాత్రంగానే ఉందని తెలంగాణ సీఎం తెలిపారు. మాదిగలకు మెరుగైన విద్య అందించాలన్నదే తమ ఆలోచన అని పేర్కొన్నారు. ప్రక్షాళన చేసేందుకే విద్యాశాఖను తన వద్ద పెట్టుకున్నానని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బర్రెలు, గొర్రెలు, చేపలు ఇచ్చిందని గుర్తు చేశారు. ఇవన్నీ మనకు తెలియవా?.. వీళ్లు కొత్తగా ఇచ్చిందేంటి? అంటూ బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ మండిపడ్డారు. మనం బర్రెలు, గొర్రెలు కాచుకోవాలా?.. వాళ్ల పిల్లలు రాజ్యం ఏలుతారా? అంటూ ఆ పార్టీ నేతలను సీఎం రేవంత్ సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కడియం శ్రీహరి, ఎంపి కడియం కావ్య, దామోదర రాజనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## 9నుంచి పార్లమెంట్ రెండోదశ సమావేశాలు

న్యూఢిల్లీ,మార్చి6 : కేంద్ర బ్జడెట్‌పై రెండో దశ సమావేశాలు ఈ నెల 9 నుంచి ప్రారంభం కానున్నాయి. మొదటి దశ సమావేశాలు అర్ధాంతరంగా వాయిదాపడ్డాయి. సభలో నెలకొన్న గందరగోళం నేపథ్యంలో సమావేశాల్ని వాయిదా వేశారు. రెండో దశ బ్జడెట్ సమావేశాల్లోనే ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెడతారు. తర్వాత దీనిపై చర్చ, ఓటింగ్ ఉంటాయి. ఈ పక్రియ ప్రారంభమయ్యే వరకు స్పీకర్ చైర్‌లో ఓం బిర్లానే ఉంటారు. సోమవారం ప్రారంభం కానున్న చర్చ సమయంలో మాత్రం ఆయన సాధారణ ఎంపీలాగే సభలో కూర్చుంటారు. పార్లమెంట్ నిబంధనల ప్రకారం ఒక ఎంపీగా.. తన స్పీకర్ పదవిని రక్షిస్తూ మాట్లాడే అవకాశం కూడా ఉంటుంది. తాజా సమావేశాలు ఏప్రిల్ 2 వరకు జరుగుతాయి. వచ్చే వారం లోక్‌సభలో స్పీకర్‌పై కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రతిపక్షం అవిశ్వాస తీర్మానం పెట్టబోతుంది. ఈ నేపథ్యంలో ఈ తీర్మానంపై ఉత్కంఠ నెలకొంది. అందుకే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ ఎంపీలకు విప్ జారీ చేశాయి. ప్రతి ఒక్కరూ సభలో చర్చ, ఓటింగ్ సందర్భంగా అందుబాటులో ఉండాలని ఆదేశించాయి. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాను పదవి నుంచి తొలగించాలని కోరుతూ గత నెలలోనే కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానానికి నోటీస్ ఇచ్చాయి. దీనిపై ఈనెల 9, 10 తేదీల్లో చర్చ, అనంతరం ఓటింగ్ జరగనుంది.

అందువల్ల ఈ రెండు రోజుల్లో తమ ఎంపీలు అందరూ సభకు హాజరవ్వాలని, అందుబాటులో ఉండాలని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ ఎంపీలకు విప్ జారీ చేశాయి. ఈ మేరకు తమ ఎంపీలు సభలో ఉండి, ప్రభుత్వానికి మద్దతు తెలపాలని బీజేపీ సూచించింది. స్పీకర్ ఓంబిర్లా పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని కోరుతూ గత నెలలో ప్రతిపక్షాలకు చెందిన 118 మంది ఎంపీలు సంతకాలు చేసి, నోటీసులు ఇచ్చారు. అయితే, నోటీసు ఇచ్చిన తర్వాత నుంచి సభ వాయిదా పడి కార్యకలాపాలు నిలిచిపోయాయి.

# అసంపూర్తిగా అంబర్‌పేట ఫ్లై ఓవర్ సర్వీస్ రోడ్డు

పేర్కొన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు తెలంగాణలో 2,800 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందని కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. మరో 2,500 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడించారు. తద్వారా తెలంగాణలో నూతనంగా ఏర్పాటైన జిల్లాలతో కలిపి మొత్తం 33 జిల్లాలు కూడా తక్కువ సమయంలోనే జాతీయ రహదారులతో అనుసంధానించామని.. ఇది చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని, ప్రయాణ సమయాన్ని తగ్గించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ రూ.265 కోట్ల వ్యయంతో ఔఊ163 (గతంలో ఔఊ–202) మీద నగరంలోని అంబర్‌పేట క్రాస్ రోడ్డు వద్ద 1.5 కిలోమీటర్ల పొడవైన 4 వరుసల ÷÷-ల ఓవర్‌ను నిర్మించిందని గుర్తుచేశారు. 5 మే, 2025 నాడు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఈ ఫ్లై ఓవర్‌ను ఘనంగా ప్రారంభించారని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తనతోపాటుగా తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా పాల్గొన్నారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. ఈ ÷÷-ల ఓవర్‌కు అవసరమైన భూసేకరణ పూర్తి కాలేదని అన్నారు. దీని నిర్మాణం జరిగి, ప్రారంభోత్సవం కూడా పూర్తి చేసుకున్నప్పటికీ దీని కింద ఉన్న సర్వీస్ రోడ్డు నిర్మాణం మాత్రం పూర్తిస్థాయిలో జరగలేదని తెలిపారు. భూసేకరణ విషయంలో కొన్ని శక్తులు అడ్డుతగులుతోండటంతో అనవసరంగా తీవ్ర జాప్యం జరుగుతోందని చెప్పుకొచ్చారు. ఇది 2018లో మంజూరయినప్పటికీ లేని సమస్యలు సృష్టించి భూసేకరణ పూర్తి కాకుండా కుట్రలు చేసి సర్వీస్ రోడ్డు నిర్మాణం పూర్తిస్థాయిలో జరగనివ్వకపోవడంతో ఈ రహదారి వెంట ప్రయాణించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని అప్పటి సీఎం కె. చంద్రశేఖరరావు, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డికి అనేకసార్లు

తెలియజేశానని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ మంత్రులకు స్వయంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కూడా అనేకసార్లు తెలియజేశారని అన్నారు. జీహెచ్ఎంసీ కమిషనర్, ఇతర సంబంధిత అధికారుల దృష్టికి తాను కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లి అనేకసార్లు మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేసినప్పటికీ, ఈ సమస్య ఓ కొలిక్కి రాలేదని చెప్పుకొచ్చారు. భూసేకరణకు సంబంధించిన భూమికి రూ. 2.54 కోట్ల పరిహారం లబ్దిదారులకు ప్రభుత్వం చెల్లించినప్పటికీ మధ్య దళారులు అడ్డుకుంటున్నారని అన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యక్తిగతంగా చొరవ చూపించి, సర్వీసు రోడ్డు నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి సంబంధిత జీహెచ్ఎంసీ, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ అధికారుల ద్వారా తగిన చర్యలు తీసుకొని సర్వీస్ రోడ్డును పూర్తిస్థాయిలో నిర్మించటానికి సహకరించాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కోరారు.

## 13 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా బ్యాన్

తెలిపిందని సీఎం తెలిపారు. గత పాలకులు ఐదేళ్లలో 884 కి.మీ సీసీ రోడ్లు, 234 కిలోమీటర్ల బీటీ రోడ్లు వేశారని ముఖ్యమంత్రి వివరించారు. 4,998 కిలోమీటర్ల సీసీ రోడ్లను కేవలం 20 నెలల్లో పూర్తి చేయించేలా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకున్నారన్నారు. పల్లె పండుగ, అడవి తల్లి బాట పేరిట గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం జరుగుతోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గోశాలల నిర్మాణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం కూడా జరుగుతోందన్నారు. 9 కోట్ల పనిదినాలు కల్పించేలా కూడా ఉపముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారని సీఎం తెలిపారు. నరేగా నుంచి వీబీజీ రామ్ జీ పథకానికి మార్పు జరిగిందన్నారు. బ్జడెట్ తగ్గకుండా ఆ పథకాన్ని సమర్థంగా వినియోగించుకుందామన్నారు సీఎం. పల్లెల్లో కొత్త వెలుగులు చూసేందుకు ఉప ముఖ్యమంత్రి తీసుకుంటున్న కార్యక్రమాలను స్వాగతిస్తున్నామని తెలిపారు. విద్యా రంగంలోనూ వివిధ సంస్కరణల్ని అమలు చేసి నైపుణ్యం పెంచేలా చర్యలు చేపడతామని ముఖ్యమంత్రి వెల్లడించారు. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలతో స్వర్ణాంధ్ర విజన్ తయారు చేసుకున్నామని సీఎం తెలిపారు. అభివృద్ధి వికేంద్రీకరణ జరిగేలా నిర్ణయం తీసుకుంటున్నామని.. మూడు ప్రాంతాల్లో ఎకనామిక్ రీజియన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సుప్రీం కోర్టు అనుమతితో కర్నూలుకు హైకోర్టు బెంచ్ సాధించుకునేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో 5 లక్షల మంది మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే అంశంపై సంకల్పం చేస్తామన్నారు. ఉగాదికి 3 లక్షల గృహ ప్రవేశాలు చేయించేలా చర్యలు చేపడుతున్నామని సీఎం తెలిపారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీగా ఏపీని తీర్చిదిద్దేలా కార్యాచరణ చేపడుతున్నామన్నారు ముఖ్యమంత్రి. సంజీవని ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు తయారు చేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. గిన్నిస్ రికార్డు సాధించేలా విశాఖలో అంతర్జాతీయ యోగా డేను నిర్వహించామన్నారు. యోగా, నేచురోపతి లాంటి అంశాలను మేళవించి ప్రజారోగ్యాన్ని కాపాడతామని తెలిపారు. ప్రిడెక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానంలో ప్రజారోగ్యాన్ని సంరక్షించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వైట్ కాలర్ క్రైమ్స్, డిజిటల్ క్రైమ్స్, సైకోలు సోషల్ మీడియాలో అరాచకం చేస్తున్నారని.. మహిళలపై నేరాలకు పాల్పడితే వారికి అదే చివరి రోజు అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. మావోయిస్టులను కట్టడి చేశామని.. ఫ్యాక్షనిజాన్ని రూపుమాపామని తద్వారా ప్రగతి సాధించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పుడు కొత్తగా రప్పా రప్పా రాజకీయం వచ్చిందని.. 'పెళ్లికి వెళ్తే కూడా రప్పా రప్పా అంటూ దాడులు చేయాలా? భద్రతకు వెళ్లిన ఎస్ఐ గాయపడేలా పర్యటనలు ఉంటాయా? గంజాయి, డ్రగ్స్, బ్లేడ్ బ్యాచ్‌లను పక్కన పెట్టుకునే నాయకుడు ఎక్కడైనా ఉంటారా? కటౌట్లకు పొట్టేళ్లతో రక్తాభిషేకం చేయటం ఏమిటి? ఇంత నేరుగా హింసను ప్రోత్సహిస్తారా?' అంటూ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. పోస్టు మార్టానికి కారకులైన వారు పోస్టు మార్టానికే వెళ్తారని ముఖ్యమంత్రి హెచ్చరించారు. 'రాష్ట్రంలో ఈ విధ్వంస యాత్రలు ఏమిటి.. టైర్ల కింద మనుషుల్ని తొక్కించి నింద ప్రభుత్వంపై వేస్తారు. పరామర్శలకు వెళ్లి బలప్రదర్శనలు చేయటం ఏమిటి. 5 కిలోమీటర్లను 6–7 గంటల ప్రయాణం ఎవరైనా చేస్తారా? ప్రతిపక్షంలో ఉండి పెట్టుబడులు రాకుండా ఇష్టానుసారం మాట్లాడతారా? మేం అధికారంలోకి వస్తే పెట్టుబడులు రద్దు చేస్తామంటూ హెచ్చరికలు చేయటం ఏమిటి? దేశంలో ఏ రాజకీయ పార్టీ ఈ విధంగా వ్యవహరించలేదు' అంటూ సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు చేశారు. శ్రీవేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేశారని సీఎం విమర్శించారు. తెలియకుండా జరిగిన నేరంకాదని.. కుట్రతోనే కావాలని చేసిన నేరం ఇది అని అన్నారు. ఏడు కొండలను రెండు కొండలు చేసినప్పటి నుంచే ఈ కుట్ర కొనసాగుతోందని వ్యాఖ్యలు చేశారు. ఎన్డీడీబీ ఇచ్చిన నివేదికలో కూడా 'అది కల్తీ నెయ్యి' అని స్పష్టంగా ఉందన్నారు.

దేశ వ్యాప్తంగా హిందూ మఠాలు, పీఠాలు ముక్త కంఠంతో వ్యతిరేకించినా కనీసం ఆ పార్టీ క్షమాపణ చెప్పలేదని సీఎం అన్నారు. ప్రభువా క్షమించు అంటూ సాక్షి పత్రికలో పెద్ద ఎత్తున వార్తలు రాయించుకున్న వ్యక్తి నైవేద్యం కల్తీ చేసి క్షమాపణలు చెప్పరా అని నిలదీశారు. మత సామరస్యాన్ని గౌరవిస్తూ క్షమాపణ చెప్పకుండా దౌర్జన్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనమండలిలోనూ ఇదే అంశంపై గొడవ చేసి హిందువుల మనోభావాలు దెబ్బతీస్తారా అంటూ సీఎం చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వైసీపీ హయాంలో ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులు తెచ్చి ప్రజలపై భారం మోపారని ఆరోపించారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులున్నా అన్ని పథకాలు కొనసాగిస్తున్నామని, వచ్చే ఏడాదికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని వెల్లడించారు.

## జగన్ హయాంలో ఆర్థిక విధ్వంసం

భావితరాల కోసం' అన్న రవీంద్రనాథ్ ఠాగూర్ సూక్తులను పవన్ కల్యాణ్ ప్రస్తావించారు. బడ్జెట్ లో చంద్రబాబు దూరదృష్టి, దక్షత, దార్శనికత అడుగడుగునా ఉందని కొనియాడారు. వైసీపీ హయాంలో చేపట్టిన విద్యుత్ కొనుగోళ్ల కారణంగా డిస్కంలకు రూ.12,250కోట్ల నష్టం వచ్చిందని చెప్పుకొచ్చారు. కరెంట్ సరఫరాలో కూడా ఇబ్బందులు వచ్చాయని వివరించారు. రూ.1.29 లక్షల కోట్లు విద్యుత్ సంస్థలు నష్టపోయాయని.. ఆ భారాన్ని ప్రజలపై మోపారని ఆగ్రహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ట్రూఅప్ చార్జీలు రద్దు చేసి ట్రూడౌన్ పేరిట ఛార్జీలు తగ్గించామని ప్రస్తావించారు. వైసీపీ ప్రభుత్వం రూ.9లక్షల కోట్ల మేర అప్పులు తమపై ఉంచి వెళ్లిందని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. రూ.35వేల కోట్ల బిల్లులను పెండింగ్‌లో పెట్టి వెళ్లారని.. అందులో రూ.25వేల కోట్లు చెల్లించామని స్పష్టం చేశారు. కేంద్ర పథకాలకు రాష్ట్ర వాటా రూ.7వేల కోట్లకు పైగా జత చేశామని వెల్లడించారు. గతంలో వైసీపీ రాష్ట్ర వాటా ఇవ్వకపోవటం వల్ల రూ.8,700 కోట్లు జలజీవన్ మిషన్ నిధులు నిరుపయోగమయ్యాయని చెప్పుకొచ్చారు. వైసీపీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వదిలేసిన అనేక ప్రాజెక్టులను కూటమి ప్రభుత్వంలో ప్రారంభించామని తెలిపారు. జలజీవన్ మిషన్‌కు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వైసీపీకి 11మంది సభ్యులున్నా 11వందల మంది ఉన్నట్లుగా మాట్లాడుతారని పవన్ కల్యాణ్ ఎద్దేవా చేశారు. వైసీపీ నేతలు చెప్పే అసత్యాలు కూడా ప్రజలు నిజాలని బలంగా నమ్మే ప్రమాదం ఉందని చెప్పుకొచ్చారు. ఇతరుల స్వేచ్ఛను, హక్కులను హరించటం తమ హక్కని వైసీపీ భావిస్తోందని మండిపడ్డారు. ఇలాంటి అసభ్య పదజాలంతో మాట్లాడే వారిని కట్టడి చేయాలని కోరారు. దోపిడి చేసే దొంగ పోలీసులను చూసి.. దొంగే దొంగ అని అరిచినట్లుగా జగన్ అండ్ కో తీరు ఉందని సెటైర్లు గుప్పించారు. ద్రవ్యవినిమయ బిల్లుపై పవన్ కల్యాణ్ అసెంబ్లీలో మాట్లాడారు.కల్తీ వాళ్లే చేస్తారని... నిందలు మాత్రం కూటమి ప్రభుత్వంపై మోపుతారని పవన్ కల్యాణ్ ఆగ్రహించారు. ఎవరు ఎమ్మెల్యేగా గెలవాలన్నా.. అన్ని కులాల వాళ్లు ఓట్లు వేయాల్సిందేనని తెలిపారు. ఈ మధ్య కొందరు ఇష్టం వచ్చినట్లుగా తిట్టి కులం వెనుక దాక్కుంటున్నారని ఫైర్ అయ్యారు. ఇష్టం వచ్చినట్లుగా తిట్టి కులం వెనుక దాక్కుంటే రాష్ట్రం నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కులం దాటకపోతే ఏపీ విచ్ఛిన్నమవుతుందని.. ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా మనమే చెప్పాలని అన్నారు. లేకపోతే ఎంత బ్జడెట్ పెట్టినా ఉపయోగం ఉండదని చెప్పుకొచ్చారు. పోలవరం, అమరావతిని వైసీపీ పక్కన పెట్టిందని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి నేతలందరం ఐక్యంగా ముందుకెళ్దామని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. కూటమి చాలా బలంగా ఉండాలనేది తన ఆకాంక్ష అని ఉద్ఘాటించారు. ఏపీ అభివృద్ధి కోసమే 2014లో అలయన్స్ కోసం కష్టపడ్డానని తెలిపారు. 2019లో అది సాధ్యం కాలేదని.. 2024లో మరోసారి వెనక్కు తగ్గి పొత్తు పెట్టుకున్నానని ప్రస్తావించారు. ప్రజల ఆకాంక్షలు, ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలంటే మనలో ఏదైనా చిన్నచిన్న సమస్యలున్నా సర్దుకోవాలని దిశానిర్దేశర చేశారు. రాజ్యాంగంలోని మూడు వ్యవస్థలు పరస్పర సహకారంతో పని చేయాలని తెలిపారు. ఏ వ్యవస్థలో లోపాలు ఏర్పడినా ప్రజలకు సేవ చేయటంలో ఇబ్బందులు వస్తాయని పేర్కొన్నారు. జగన్ అండ్ కో కుట్రలను ఎదుర్కోవాలంటే మనం కలిసి ఉండాలని పవన్ కల్యాణ్ సూచించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ నిధులను పారదర్శకంగా ఖర్చు చేశామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు ఎవరొచ్చినా వారు అడిగింది ఇవ్వటానికి తాను ప్రయత్నించానని పేర్కొన్నారు. నియోజకవర్గాల వారీగా తన శాఖల తరఫున ఇచ్చిన నిధుల వివరాలు అందజేస్తున్నానని తెలిపారు. బడ్జెట్ వస్తుందంటే ప్రతి ఒక్కరూ ఎన్నో ఆశలుపెట్టుకుంటారని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. 15సంవత్సరాలు ఏపీ కోసం కూటమి పని చేస్తుందని వ్యాఖ్యానించారు. కూటమి బలంగా ఉండాలని ప్రజలు కూడా కోరుకుంటున్నారని అన్నారు. మంత్రులు కందుల దుర్గేశ్, నాదెండ్ల మనోహర్ తమ శాఖల్లో బాగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. పర్యాటక రంగంలో రూ.20వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని వివరించారు. ధాన్యం రైతులకు 24గంటల్లో డబ్బులు జతచేశామని వెల్లడించారు. మూడువేల గ్రామాల్లో తాగునీటి సమస్య గుర్తించామని... అక్కడ తొలి ప్రాధాన్యంగా నీరు ఇస్తామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఏపీవ్యాప్తంగా 48వేల జనావాసాల్లో సురక్షిత తాగునీరు ఇవ్వాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. 2019 నుంచి 2024 మధ్య ఉపాధి హామీ పథకంలో రూ.610కోట్లు రోడ్ల కోసం ఖర్చు చేశారని తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.3,853కోట్లు రోడ్ల కోసం ఖర్చు చేశామని తెలిపారు. ఐదేళ్లలో 880 కిలోమీటర్లు సీసీ రోడ్లు వేస్తే మనం 6వేల కిలోమీటర్లు వేశామని వెల్లడించారు. వైసీపీ హయాంలో అన్ని రోడ్లు 8,500కిలోమీటర్లు వేస్తే... మనం రెండేళ్లలో 17,500 కిలోమీటర్ల రోడ్లు వేశామని తెలిపారు. చిట్టచివర్లో ఉన్న ప్రజానీకానికి కూడా ప్రభుత్వ ఫలాలు అందాలనే లక్ష్యంతో తాము పనిచేశామని పేర్కొన్నారు. ఇన్ని కష్టాలు, నష్టాలున్నా 11.75 ఆర్థిక వృద్ధిరేటు చూపించిన సీఎం చంద్రబాబుకు అభినందనలు. కోటి 11లక్షల సివిల్ కేసులు, 3కోట్లకు పైగా క్రిమినల్ కేసులు దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్నాయని ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ చెప్పారని అన్నారు. ఈ సమస్య పరిష్కరించాలని గవర్నర్ సూచించారన్నారు. మన వద్ద ఉన్న కోర్టుల సంఖ్య, సిబ్బంది సంఖ్య ప్రకారం ఈ కేసులు ఎప్పటికీ పరిష్కారమవుతాయో చెప్పలేమని అన్నారు. చాలా కోర్టుల్లో కనీస సౌకర్యాలు లేవని.. మహిళలకు ప్రత్యేక మరుగుదొడ్లు లేవని... న్యాయశాఖకు సరిపడా నిధులు బ్జడెట్‌లో కేటాయించాలని కోరుతున్నామని పేర్కొన్నారు. ఈ బ్జడెట్‌లో 100 కోర్టు గదులకు నిధులు కేటాయించటం సంతోషమని చెప్పుకొచ్చారు. ఎవరిపైన కేసు నమోదైనా అది వ్యక్తిగతం కాదని.. వారి కుటుంబం పైనా ప్రభావం చూపిస్తుందని తెలిపారు. వివాదాల పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయాలని గవర్నర్ సూచించారని అన్నారు. కోర్టుల్లో మౌలిక సౌకర్యాలు, సాంకేతిక వ్యవస్థ ఏర్పాటు చేయటం అత్యవసరమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# సంపాదకీయం

## ఈ యుద్ధం ముగిసేదెలా ?

పశ్చిమాసియా యుద్ధం ఇప్పట్లో ముగిసేలా లేదు. దీనికితోడు ఇది మూడో ప్రపంచ యుద్ధంగా మారబోతుందా అన్న భయాలు వెల్లడవుతున్నాయి. ఎందుకంటే ఇజ్రాయిల్, అమెరికాల దూకుడు తగ్గడం లేదు. ప్రతిగా ఇరాన్ కూడా విధ్వంసం సృష్టిస్తోంది. ఓ రకంగా చెప్పాలంటే ఇరాన్‌ను అమెరికా తక్కువ అంచనా వేసినట్లుగా అర్థం అవుతోంది. మరోవైపు యుద్ధాన్ని ఆపాలని చైనా, రష్యాలు రంగంలోకి దిగాయి. ఇరాన్‌కు ఈ రెండు దేశాలు మద్దతు ప్రకటించాయి. దీంతో ఏంజరగబోతుందో అన్న ఆందోళన సహజంగానే కలుగుతోంది.తాజాగా చైనా నోరు విప్పడంతో ఈ యుద్ధం కీలకమైన మలుపు తీసుకునే అవకాశం లేకపోలేదు. ఒకవేళ ఇరాన్‌లో రహస్యంగా కొనసాగుతున్న న్యూక్లియర్ రియాక్టర్ ఏ మాత్రం లీక్ అయినా, ఇరాన్, పరిసర ప్రాంతాల్లో ఉన్న దేశాలకు కూడా ముప్పు ముంచుకొస్తుంది. దీనిపై ఇటు ఇరాన్‌కు అటు అమెరికాకు కూడా అవగాహన ఉండివుంటుది. కానీ ఎందుకో ఇరాన్ కూడా తమ దాడుల తీవ్రత పెంచింది.ఈ యుద్ధంతో ఇప్పటికే మధ్య ప్రాచ్యం మండిపోతోంది. ఇరాన్ సార్వభౌమత్వాన్ని కాపాడతామంటూ చైనా రంగంలోకి దిగడంతో ప్రపంచ దేశాల్లో మూడో ప్రపంచ యుద్ధ భయాలు కనపడుతున్నాయి. ఇదే సమయం లో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై మరిన్న భీకర దాడుల్ని చేసేందుకు సిద్ధమౌతున్నట్లు ప్రకటించారు. యుద్ధం మరో నాలుగైదు వారాలు తప్పదని ట్రంప్ ముందే హెచ్చరించారు. ఆ వెనువెంటనే యుద్ధ తీవ్రత ఎలా ఉంటుందో కూడా చెప్పనే చెప్పారు. ఎనిమిది అరబ్దేశాలు ఇరాన్ దాడులతో విలవిల్లాడు తున్నాయి. ఇరాన్ అమెరికాతో రాజీ చర్చల కోసం ఏవిధంగానూ ప్రయ త్నించడం లేదు. మరోవైపు హర్మూజ్ జలసంధి మూసివేయడంతో ప్రపంచం మీద చమురు భారం పడుతోంది. సంక్షోభం తప్పేలా లేదు. అమెరికా మాత్రం చర్చలకు ఆలస్యం అయ్యిందని బెదిరిస్తోంది. ఇరాన్‌లో తదుపరి ఎవరు నేతగా ఉండాలో తామే నిర్ణయిస్తామని కూడా ట్రంప్ ప్రకటించాడు. ఇకపోతే ఇరాన్ దాడులతో గల్ఫ్ దేశాలు ముప్పు ముంగిట ఉన్నాయి. సౌదీలోని అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రం,రిఫైనపై ఇరాన్ దాడి చేయడంతో చమురు సరఫరా ఆగిపోయింది. ఇరాన్ తన హోర్ముజ్ జలసంధిని మూసి వేస్తే ప్రపంచ దేశాలకు అందే చమురు సరఫరా ఆగిపోగలదని అనుభవంఓలకి వచ్చింది. ఈ క్రమంలో బహ్రెయిన్ పోర్టులో ఆగి ఉన్న అమెరికాకు చెందిన స్టెనా ఇంపరేటివ్ చమురు నౌక పైనా డ్రోన్ దాడులు జరిగి మంటలు చెలరేగాయి. ఇరాన్ ప్రతీకార దాడుల్లో ప్రధానంగా అమెరికా తదితర దేశాల చమురు నౌకలు దెబ్బతింటే ఆయా దేశాలు ఇక చమురుకు కష్టాలు పడాల్సిందే. ఒకవైపు అమెరికా యుద్ధనౌకల మోహరింపు. మరోవైపు ఇరాన్, రష్యా యుద్ధ నౌకలు సంయుక్త నావికాదళ విన్యాసాల కవ్వింపుతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. యుద్ధ జ్వాలలు మింటికెగయడంతో భారత్ దేశంతో సహా ఎన్నో దేశాల్లో నిత్యావసర వస్తువుల ధరలు, పప్పు ధాన్యాలు, నూనెల ధరలపై విపరీతమైన ప్రభావం పడుతోంది. ఇప్పటికే దక్షిణ కొరియా, జపాన్, చైనా స్టాక్ మార్కెట్లు అతలాకుతలమయ్యాయి. తాజా పరిస్థితుల రీత్యా యుద్ధ సంకేతాలు విస్తరించి ఆయా దేశాలు ఏదో ఓ పక్కకు చేరిపోవడం ఒక్కటే ప్రత్యామ్నాయంగా ఉన్నందున యుద్ధం మరికొంతకాలం తమ ప్రతాపాలను చూపిస్తుంది. యుద్ధం ఆగినా యుద్ధకాలపు ప్రభావాలు అంతత్వరగా ఉపసంహరణ జరుగదు. ఆ తర్వాత కూడా మార్కెట్లు కోలుకోవడానికి, పెరిగిన ధరలు తగ్గడానికి మరెంతో కాలం పడుతుంది. ఎందుకంటే ఇప్పట్లో ఈ యుద్ధం ముగిసేలా లేదు. ఇరువైపులా భీకర యుద్ధమే సాగుతోంది. ఎవరూ తగ్గేటట్లు లేరు. నతాంజ్ అణు కేంద్రంపై ఇజ్రాయెల్, అమెరికా దాడి చేసాయి. ఈ దాడిలో ఏమరుపాటున ఆ అణుకేంద్రం నుంచి వెలువడే అణుధార్మికత ప్రమాదకరమే. ఇరాన్‌ను లొంగదీసుకోవాలని అమెరికా అధినేత ట్రంప్ ప్రయత్నిస్తున్న తరుణంలో చైనా ఇరాన్‌తో చేయికల్పడం ఎలాంటి పరిస్థితులకు దారితీస్తుందోనని సర్వత్రా భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. రష్యా కూడా రంగంలోకి దిగితే ఇక అది ప్రపంచ యుద్ధానికి దారితీయవచ్చు. మరోవైపు ఉక్రెయిన్ కూడా ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికాతో చేతులు కలిపింది. ఇది సహజంగానే రష్యాకు గిట్టదు. మొత్తంగా ప్రపంచ దేశాలు రెండు వర్గాలుగా ఏర్పడితే వినాశనం తప్పదు. ప్రజలు ఆకలిచావులకు లోను కావాల్సిందే. ఈ క్రమంలో యుద్ధాన్ని ఆపడానికి ప్రయత్నాలు సాగాలి. ఇరు దేశాల మధ్య ఇగోలను చల్లార్చాలి. ఈ దశలో ఎవరు ముందుకు వస్తారన్నదే ముఖ్యం.

## ప్రజాపాలన,ప్రగతి ప్రణాళిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.రవీందర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 6 (విజన్ఆంధ్ర)కామారెడ్డి జిల్లాలో తెలంగాణా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన..ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ పట్టణ ఆరోగ్య కేంద్రం రాజీవ్ నగర్ , కామారెడ్డిలో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాతా శిశు సంరక్షణ సేవలతో పాటు , స్పెషలిస్ట్ డాక్టర్ల చే ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించబడును..స్త్రీ వైద్య నిపుణులు , జనరల్ వైద్యనిపుణులు , ఎముకల వైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు, , దంత వైద్య నిపుణుల సేవలు , వివిధ రోగ నిర్ధారణ పరీక్షల తో పాటు అవసరమైన మందుల పంపిణీ చేయబడును.ఈ సదవకాషాన్ని ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.రవీందర్ గౌడ్ తెలిపారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

### విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



బచ్చన్నపేట, మార్చి06(విజన్ ఆంధ్ర):జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాల పరిరాలు పరిశుభ్రం గా ఉండాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఉపాధ్యాయులను ఆదేశించారు. జిల్లాలోని బచ్చన్నపేట మండల కేంద్ర పరిధిలో గల కేజీబీవీ పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో గల కిచెన్ ను సందర్శించి కూరగాయలు తాజాగా ఉన్నాయా లేదా అని అలాగే వంట సరుకుల నాణ్యతను, కోడిగుడ్లను నీటిలో వేసి వాటి నాణ్యతను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.పాఠశాలను ప్రతి రోజూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు గురించి ఎస్ఓను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యార్థులతో మాట్లాడుతూ ఉదయం అల్పాహారం ఏం పెట్టారు? ఎలా ఉంది? అని ఆరా తీశారు.మెనూ ప్రకారం విద్యార్థులకి పౌష్టికాహారం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓ గీత, తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ప్రజా పాలనప్రగతి ప్రణాళికపై ప్రత్యేక డ్రైవ్



కోరుట్ల మార్చ్6 (విజన్ ఆంధ్ర)తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన,ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా, ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోరుట్లలో మార్చ్6 నుండి మార్చ్15 వరకు 10 రోజులపాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబడుతుందని కళాశాల ప్రిన్సిపల్ తెలియజేశారు.

ఈ కార్యక్రమం పరిశుభ్రత, పారిశుధ్యం, సంస్థాగత నిర్వహణ, రికార్డుల నిర్వహణ, పరిపాలనా సామర్థ్యంపై దృష్టి సారించనుంది.ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ప్రిన్సిపల్ నడికట్ల సందీప్ మాట్లాడుతూ.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అధ్యాపకులు, విద్యార్థులు అందరూ భాగస్వామ్యం కావాలని తెలిపారు.ప్రగతి ప్రణాళికలో భాగంగా కళాశాలలో వివిధ విభాగాల సమన్వయంతో శుభ్రతా కార్యక్రమాలు, రికార్డుల సక్రమ నిర్వహణ, పరిపాలనా విధానాల మెరుగుదల, విద్యార్థులలో అవగాహన పెంపు కోసం ప్రత్యేక చర్యలు చేపట్టనున్నారు.ప్రిన్సిపల్ అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది అందరూ కలసి పనిచేస్తే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఆదిలాబాద్‌లోనే ప్రభుత్వ యూనివర్శిటీని ఏర్పాటు చేయాలి

- జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుకు విద్యార్థుల వినతి
- నిర్మల్‌కు తరలించే ప్రతిపాదనను విరమించుకోవాలని డిమాండ్
- వైటీసీ భవనంలో వెంటనే 'ఎస్టీ స్టడీ సర్కిల్' ప్రారంభించాలని విన్నపం



నేరడిగొండ, (విజన్ ఆంధ్ర) మార్చి 06: ఆదిలాబాద్ జిల్లా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జిల్లా కేంద్రంలోనే ప్రభుత్వ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుకు విద్యార్థులు మరియు సామాజిక కార్యకర్తలు వినతి పత్రం సమర్పించారు. శుక్రవారం నేరడిగొండ మండల కేంద్రంలో పర్యటించిన మంత్రిని కలిసి జిల్లాలోని విద్యా సమస్యలపై సమగ్రంగా చర్చించారు.నిర్మల్ ప్రతిపాదనపై అభ్యంతరం:ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మంత్రికి వివరిస్తూ.. గతంలో జిల్లాకు రావాల్సిన గిరిజన యూనివర్సిటీ ములుగుకు తరలిపోవడంతో ఇప్పటికే జిల్లా విద్యార్థులు పెద్ద అవకాశాన్ని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు కొత్తగా మంజూరు చేయనున్న యూనివర్సిటీని నిర్మల్ జిల్లాలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోందని, అయితే నిర్మల్ సమీపంలోనే నిజామాబాద్‌లోని తెలంగాణ యూనివర్సిటీ అందుబాటులో ఉందని గుర్తు చేశారు. కానీ ఆదిలాబాద్‌లోని మారుమూల ప్రాంతాల విద్యార్థులకు నిజామాబాద్ వెళ్లడం ఆర్థికంగా, ప్రయాణ పరంగా పెను భారంగా మారిందని, కావున ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోనే యూనివర్సిటీని ఏర్పాటు చేయడం సబబని కోరారు.అందుబాటులో భూమి.. అందని ఉన్నత విద్య:ఆదిలాబాద్ జిల్లా కేంద్రం సమీపంలో యూనివర్సిటీ నిర్మాణానికి వందల ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, ఇక్కడ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ వర్గాల విద్యార్థులకు ఉన్నత చదువులు చేరువవుతాయని పేర్కొన్నారు. సరైన విద్యా సంస్థలు లేక పేద విద్యార్థులు మధ్యలోనే చదువు మానేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఎస్టీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలి:అనంతరం లంబాడీల ఐక్యవేదిక ప్రతినిధులు మాట్లాడుతూ.. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే గిరిజన విద్యార్థుల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలో వెంటనే 'ఎస్టీ స్టడీ సర్కిల్' ప్రారంభించాలని కోరారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న వైటీసీ (ెజ) భవనాన్ని ఇందుకోసం సద్వినియోగం చేసుకోవాలని విన్నవించారు. జిల్లా విద్యార్థులకు న్యాయం జరగని పక్షంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త రాథోడ్ సందీప్, విద్యార్థి నాయకులు సోలంకి ప్రశాంత్, రాథోడ్ సాయి కుమార్, సబ్లే సంతోష్, నర్సింగ్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ప్రశ్నించేందుకు బీజేపీ ఎప్పుడు ముందుంటుంది

### బీజేపీ కౌన్సిలర్ లు మోటారీ శ్రీకాంత్, ఆకుల సుజిత



కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 6 (విజన్ఆంధ్ర)ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఉందని కౌన్సిలర్ లను పిలిచి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకపోగా కమిషనర్ ఒంటెద్దు పోకడ పోతున్నారని బీజేపీ కౌన్సిలర్ లు విమర్శించారు.మున్సిపల్ కార్యాలయంలో బీజేపీ కౌన్సిలర్ లు మోటారీ శ్రీకాంత్, ఆకుల సుజిత మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ ఒంటెద్దు పోకడ విచారకరం అని, కొత్త పాలకవర్గం ఎన్నికై 20 రోజులు కావస్తున్న ఇప్పటికీ మున్సిపల్ పాలక వర్గ సమావేశం పెట్టలేదు అని అన్నారు. కనీసం అధికారులతో పరిచయ కార్యక్రమం పెట్టలేదు అని, వార్డు కౌన్సిలర్ లు సమస్యల విషయమై ఎవరికి చెప్పాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం కూడా తూ తూ మంత్రంగా కొనసాగించే ప్రయత్నం చేస్తున్నారు అని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించేందుకు బీజేపీ ఎప్పుడు ముందుంటుందని, సమస్యల పరిష్కారం కోసం బీజేపీ పోరాటం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమాన్ని బీజేపీ కౌన్సిలర్ లు వాకౌట్ చేసి నిరసన తెలియజేశారు.

## కంచరోని చెరువు భూముల ఆక్రమణలు తొలగించిన అధికారులు



నిర్మల్ జిల్లా, మార్చి 06,(విజన్ ఆంధ్రా); నిర్మల్ పట్టణ మండలం కంచరోని చెరువు శిఖం భూముల ఆక్రమణలు అధికారులు తొలగించారు. చెరువు శిఖం భూముల్లో గుర్తు తెలియని వ్యక్తులు ప్లాట్ లు ఏర్పాటు చేసి విక్రయించే ప్రయతం చేయగా, సమాచారం అందుకున్న రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ఆ ప్రదేశానికి వెళ్లి ఆక్రమణలు తొలగించారు. అక్కడ వేసిన మొరం తీసివేశారు

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి

### రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

నిర్మల్ జిల్లా మార్చి 06,(విజన్ ఆంధ్రా); ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి (జిల్లా ఇన్ చార్జి మంత్రి) జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంత్రి జూపల్లి, ఆదిలాబాద్ కలెక్టరేట్ నుంచి, ఎంపీ గోడం నగేష్, పలువురు ఎమ్మెల్యేలతో కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు ప్రజలందరికీ క్షేత్రస్థాయిలో మెరుగ్గా అందాలన్న ఉద్దేశ్యంతో "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 99 రోజులపాటు, అన్ని శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక పరిశుధ్య పనులు చేపట్టాలని వివరించారు. పెండింగ్ లో ఉన్న ఫైల్స్ లను పరిష్కరించాలని పేర్కొన్నారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు



కలుగకుండా తగు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులతో మాట్లాడుతూ, జిల్లాల్లో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖలకు కేటాయించిన పనులన్నీ ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, పెండింగ్ ఫైల్స్ పరిష్కారం, వైద్యారోగ్య కార్యక్రమాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన, అరైవ్ అలైవ్ కార్యక్రమం, తదితర కార్యక్రమాలన్నీ ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని అన్నారు. అధికారులు, ప్రజలు, ప్రజాప్రతినిధుల సంయుక్త భాగస్వామ్యంతో 99 రోజుల ప్రత్యేక కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణను స్వయంగా పర్యవేక్షిస్తామని స్పష్టం చేశారు. సంబంధిత శాఖల అధికారులు అందరూ తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమాలలో పాల్గొనాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్, నిర్మల్ మున్సిపల్ చైర్మన్ అప్పాల కావ్య, వైస్ ఛైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, భైంసా మున్సిపల్ చైర్మన్ దత్తాత్రి, నిర్మల్, భైంసాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సోమ భీమ్ రెడ్డి, షిండే ఆనంద్ రావు పటేల్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లిని కలిసిన కంది శ్రీనివాస రెడ్డి

### పెన్ గంగా గెస్ట్ హౌజ్ వద్ద శాలువాతో సత్కారం

### పార్టీ స్థితిగతులపై చర్చ

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 06, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర టూరిజం ,ఎక్సైజ్ అండ్ ప్రోహిబిషన్, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు కు ఆదిలాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి ఘన స్వాగతం పలికారు. శుక్రవారం పట్టణంలోని పెన్ గంగా అతిథి గృహం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి పుష్ప గుచ్ఛమందించి స్వాగతించారు.శాలువాలతో సత్కరించారు.నియోజకవర్గంలో పార్టీ స్థితిగతులపై చర్చించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బట్టి సావర్గాం మహిళలు

### కండువాలు కప్పి స్వాగతించిన కంది శ్రీనివాస రెడ్డి



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 06, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా మావల మండలంలోని బట్టి సావర్గాం గ్రామపంచాయతీని అన్ని విధాల అభివృద్ధి చేసుకుందామని ఆదిలాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని తన క్యాంపు ఆఫీసు లో బట్టి సావర్గాం గ్రామ సర్పంచ్ అడ్వకేట్ శ్రీనివాస్ రెడ్డి, గణపతి రెడ్డి వెంకట రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరేందుకు తరలివచ్చిన బట్టిసావర్గాం దుబ్బగూడ మహిళలకు పార్టీ కండువాలు కప్పి సాదర స్వాగతం పలికారు. గ్రామ పార్టీ పెద్దల ఆధ్వర్యంలో బట్టి సావర్గాంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమతమవుతందన్నారు.గ్రామ పంచాయతీలోప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికి అందేలా కృషి చేయాలని సర్పంచ్ కు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు అందరికి వచ్చేలా కృషి చేస్తానన్నారు. నేడు సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కంది శ్రీనివాస రెడ్డి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.గ్రామాభివృద్ధికి పాటు పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ పట్టణ, మావల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిధుల కోసం మంత్రి జూపల్లి కి విన్నపం

### వినతి పత్రమిచ్చిన మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష,కంది శ్రీనివాస రెడ్డి



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 06, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర టూరిజం ,ఎక్సైజ్ అండ్ ప్రోహిబిషన్, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ను మున్సిపల్ చైర్మన్ బండారు అనూష,ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసారు. శుక్రవారం స్థానిక పెన్ గంగా వసతి గృహం వద్ద ఆయనకు మున్సిపల్ సమస్యలపై విన్నవించారు. ఆదిలాబాద్ మునిపల్ అభివృద్ధి కోసం 100 కోట్లను మంజూరు చెయ్యాలని మంత్రి కి వినతి పత్రం అందజేశారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# కల్కి భగవాన్ జన్మదిన వేడుకలకు ఆహ్వానం

హనుమకొండ జిల్లా ప్రతినిధి , మార్చి 06 (విజన్ ఆంధ్ర ): శ్రీ కల్కి భగవాన్ జన్మదినాన్ని పురస్కరించుకొని మార్చి ఏడవ తారీఖున శ్రీ వెంకటేశ్వర గార్డెన్ లో జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నామని శ్రీ కల్కి సేవా సమితి సభ్యులు జొన్నల రాజు తెలిపారు. ఈరోజు ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జొన్నల రాజు జి మాట్లాడుతూ శ్రీ కల్కి భగవాన్ దివ్య జన్మదిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని, లోక కల్యాణార్థం, మానవాళికి సంపూర్ణ ఆరోగ్యం, అష్ట ఐశ్వర్యాలు, ముక్తి చైతన్యం సిద్ధించాలని సంకల్పిస్తూ "శ్రీ కల్కి భగవాన్ సహస్ర కలశ సంపూర్ణ క్షీర పాదుకాభిషేకము" అనే అద్భుత ఆధ్యాత్మిక క్రతువును నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమం మార్చి ఏడవ తారీఖు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 2:30 గంటల వరకు నిర్వహిస్తామని, ఈ కార్యక్రమానికి శ్రీ భగవాన్ శిష్యులైన శ్రీ త్విష దాసాజీ పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమం అనంతరం భక్తులందరికీ మహా అన్నప్రసాద వితరణ ఉంటుందన్నారు. ఈ బృహత్ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ దివ్య క్రతువును దర్శించి, భగవంతుని కృపకు పాత్రులు కాగలరని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ కల్కి సేవా సమితి సభ్యులు జొన్నల సోమశ్వర్, గోల్డ్ రాజు, నరేష్ ,రంజిత్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' అమలుపై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మంత్రి జూపల్లి సమీక్ష

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 06, (విజన్ ఆంధ్ర). రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణను జిల్లాల్లో సమర్థవంతంగా అమలు చేయాలని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టు లకు సంబంధించి పెండింగ్ పనులను వేగవంతం చేయాలని, భూ సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, మరమ్మతులు ఏమైనా ఉంటే వెంటనే యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించాలని ఆదేశించారు. వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. సీఎంఆర్ వ్యవహారంలో మిల్లర్ల నుంచి ధాన్యం రికవరీ, కేసుల పురోగతి, వంటి అంశాలపై ఏప్రిల్ 30 నాటికి సమగ్ర నివేదిక అందించాలని ఆదేశించారు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జాబితాను ఆధార్, బ్యాంక్ ఖాతాలకు అనుసంధించాలని, ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపాలని, ఇసుక అక్రమ రవాణా, మైనింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలని, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక, అమలుకు సాంకేతికతను వినియోగించుకోవాలని స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను 10-15 రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. కొంతమంది అధికారులు తమ పరిధిలో ఉన్న సమస్యలను




పరిష్కరించేందుకు నిరాసక్తతను ప్రదర్శిస్తున్నారని, వాటిని ఉన్నతాధికారులకు నివేదిస్తున్నారని, దీంతో తీవ్ర జాప్యం జరుగుతుందని ఆయన అన్నారు. దీంతో బాధితులకు సకాలంలో సాంత్వన లభించడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. సంక్షేమ పథకాలతో పాటు కుల, నివాస, ఇతర అర్జీలను సకాలంలో ఆన్ లైన్ లో అందేలా చూడాలని చెప్పారు. బాసర సరస్వతీ ఆలయంలో అన్ని సేవలను ఆన్ లైన్ లో అందుబాటులోకి తేవాలని తెలిపారు. బాసర ట్రిపుల్ ఐటిలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా, ప్రజా ప్రభుత్వ లక్ష్యాల సాధనకు అధికారులు నిబద్ధతతో పని చేయాలని సూచించారు. జిల్లాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో వేగం పెంచి ప్రజలకు ప్రభుత్వ సేవలు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. పారదర్శకత, జవాబుదారీతనంతో పని చేసి ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పెంచాలని అన్నారు. జిల్లాలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు, రోడ్ల భద్రత, సురక్షిత ప్రయాణానికి చర్యలు, సంక్షేమ పథకాలు అర్హులైన వారికి చేరేలా పర్యవేక్షణ, పిల్లల భద్రత, డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు, విద్య, యువతక్రీడల అభివృద్ధి, మహిళల సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమాలను గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో సమన్వయంతో అమలు చేసి ప్రజలకు ఫలితాలు కనిపించేలా పనిచేయాలని సూచించారు. అనంతరం పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, శాసనసభ్యులు పాయల్ శంకర్, అనిల్ జాదవ్, వెడ్మ బొజ్జు పటేల్ ఆయా నియోజకవర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరించారు. అనంతరం ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ధ్రువపత్రాలను మంత్రి లబ్ధిదారులకు అందజేశారు. అలాగే ఆఖరి సఫర్ వాహనాన్ని జెండా ఊపి మంత్రి ప్రారంభించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్మల్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లా ఎమ్మెల్యేలు, కలెక్టర్లు కూడా సమావేశంలో...పాల్గొన్నారు..ఇందులో జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటిడిఏ పీఓ యువరాజ్ మర్మాట్, ఎంపీ గోడం నగేష్, ఆదిలాబాదు, బోథ్, ఖానాపూర్ శాసన సభ్యులు పాయల శంకర్, అనిల్ జాదవ్, వెడ్మ బొజ్జు, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమలపై జిల్లా ఉన్నత అధికారుల సమావేశంలో పాల్గొన్న

## బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ..!!

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 06, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన... ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం జిల్లా ఉన్నత అధికారుల సమావేశంలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ..

1. ఈ ప్రభుత్వానికి ఎమ్మెల్యేలకు నిధులు మంజూరు చేసే ఉద్యేశం ఉందా లేదా ఎమ్మెల్యేలకు నిధులు ఇవ్వకపోవడంతో కచ్చితంగా బోథ్ నియోజకవర్గంలో బోర్ వెల్ లు మంజూరు చేయాలి.
2. 120 కి.మీ ఉన్న బోథ్ నియోజకవర్గంలో ఫారెస్టు సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. అమాయకమైన గిరిజనులు, గిరిజనరేతరుల మీద పోలీసుల అండదండలతో ఫారెస్టు అధికారులు బలవంతపు కేసులు బనాయించి వారిని ఇబ్బందులు పెట్టడం వల్ల దౌర్భాగ్య పరిస్థితిలో ఎమ్మెల్యేలు ఉన్నారు.
3. గిరిజనులకు అడవుల్లో జీవించే హక్కు ఉంది మరియు వారిని అడవుల నుండి తొలగించే హక్కు ఎవరికి లేదు. అలాంటిది ఫారెస్ట్ అధికారులు రాత్రి కి రాత్రే గిరిజనులను బలవంతంగా అడవుల నుంచి గెంటివేయడం సరైనది కాదు.
4. గిరిజనులను ఇబ్బందులు పెడుతూ బలవంతపు కేసులు పెడితే సహించబోము వారి తరపున నాపై కేసులు బనాయించిన తాడో పేడో




తేల్చుకోవడానికి సిద్ధంగా ఉన్నా.

5. ఆదిలాబాద్ ఎయిర్పోర్ట్ వస్తుందా.. లేదా నాయకులే ప్రకటిస్తున్నారా..?? భూముల కొరకే ఎయిర్పోర్ట్ అని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారా అర్థం కావట్లేదు.
6. సీసీఐ మీద శ్రద్ధ చూపితే కనీసం 10 వేల మందికి ఉపాధి కలుగుతుంది కానీ భూముల కోసమో వ్యక్తిగత లాభం కోసమో ఎయిర్పోర్ట్ వస్తుందని ప్రజలను తప్పుదోవ పట్టించడం సరికాదు.
7. ఇండస్ట్రీయల్ పార్కులో బోథ్ నియోజకవర్గం కూడా సగం వస్తుంది కానీ నాకు కనీస సమాచారం లేకుండా ఎమర్జెన్సీ ఏరియల్ సర్వే ఎందుకు జరిగిందో తెలియడం లేదు దానిపై మంత్రి వివరణ ఇవ్వాలి అని కోరారు.

# పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం

## అదనపు కలెక్టర్ నర్సింగరావు

గద్వాల మార్చి 06 (విజన్ ఆంధ్ర)ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల శుభ్రతకు ప్రాధాన్యత నిస్తే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు అన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలలో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ఎర్రవల్లి మండలం బీచుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కొండపేట గ్రామంలో జరిగిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్ల పరిసరాల్లో మురుగునీరు నిలిస్తే దోమలు వృద్ధి చెంది అనారోగ్యాల బారిన పడాల్సి వస్తుందన్నారు. వానాకాలం ప్రారంభానికి ముందే నీళ్లు నిలిచే ప్రదేశాలను గుర్తించి సమస్యను పరిష్కరించాలన్నారు. మురుగు కాలువలతోపాటు రహదారులను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంకుడు గుంతలను నిర్మించుకుంటే మురుగు సమస్యకు పరిష్కారం లభించడమే కాక భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయన్నారు. పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్ ప్రత్యేక డ్రైవ్ కింద పరిష్కరించేందుకు సంబంధించిన శాఖల అధికారులు కార్యాచరణలతో ముందుకెళ్లాలని అన్నారు. మార్చి నెల ముగిసే లోగా ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వసూలు చేయాల్సిన పన్నులపై దృష్టి



సారిస్తే ఆయా మున్సిపాలిటీలకు, గ్రామపంచాయతీలకు మంచి ఆదాయం సమకూరుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్వాడి కేంద్రం, ప్రభుత్వ పాఠశాల, పల్లె దవాఖాన పరిసరాలను గ్రామస్తులతో కలిసి అధికారులు శుభ్రం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని గ్రామ పంచాయతీలతో పాటు పట్టణాల్లో సైతం 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అధికారులు పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, మున్సిపల్ చైర్మన్ లు, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల గృహ ప్రవేశంలో మంత్రి

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 06,( విజన్ ఆంధ్ర) నిరుపేదల సొంతింటి కలను నిజం చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని తెలంగాణా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని ఆయన అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ పర్యటనలో భాగంగా ఆయన ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో స్థానిక మహాలక్ష్మి వాడను సందర్శించారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు నాగుల నర్సమ్మ సంతోష్ ల నూతన గృహ ప్రవేశానికి ఆయన హాజరై దంపతుల చేత రిబ్బన్ కట్ చేయించి గృహప్రవేశం చేయించారు. అనంతరం దంపతులకు కంది శ్రీనివాస రెడ్డి కానుక అందించి శుభాకాంక్షలు తెలిపారు.



# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు


## ఆదిలాబాద్‌లో 4.90 కోట్లతో నిర్మించిన సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల భవనం ప్రారంభం

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 06, (విజన్ ఆంధ్ర) విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 4.90 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా గురుకులాలను బలోపేతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పించిన వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని మంత్రి ఆకాంక్షించారు. కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన భవన సముదాయాన్ని, పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తుందని, అందుకోసం ప్రత్యేకంగా 25 లక్షల నిధులను మంజూరు చేస్తున్నట్లు ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. భవన



నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యా వికాసానికి సహకరిస్తున్న ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి,ఎంపీ గోడెం నగేశ్, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, వెడ్మ బొజ్జు పటేల్, మున్సిపల్ చైర్ పర్సన్ అనూష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా అటవీ శాఖ అధికారి ప్రశాంత్ బాజీ రావ్ పాటిల్, ఆర్డీఓ స్రవంతి, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



తెలకపల్లి,మార్చి6(విజన్ ఆంధ్ర)మండల కేంద్రంలోని మార్పాకుల కౌండిన్య గౌడ సంఘం సభ్యులు నిర్మాణం చేసినశ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని శుక్రవారం ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవాలయంలో కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ నిర్వహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనకు దేవాలయాలు పెద్ద ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ,ఎమ్మెల్యే తో పాటు మాజీ ఎంపీపీ బండ పర్వతాలు,సర్పంచ్ కొమ్ము చంద్రశేఖర్, ఉపసర్పంచ్ వారణాసి శ్రీనివాసులు, ఎల్లమ్మ తల్లి పూజలు నిర్వహించి శారదమ్మ,ఆలయ కమిటీ నిర్వాహకులు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, నాయకులు భారీగారి రాజేందర్, భారీగారి లక్ష్మణ్,అమ్మవారిభక్తులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

# బీరు బాటిల్‌లో పురుగులు ....

## - ఆగ్రహం వ్యక్తం చేసిన కస్టమర్...



భద్రాద్రికొత్తగూడెం, పినపాక, మార్చి 06(విజన్ఆంధ్ర):పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ వద్ద ఉన్న అన్నపూర్ణ ఫ్యామిలీ రెస్టారెంట్ లో ఆశ్చర్యకర ఘటన చోటు చేసుకుంది. ఒక వ్యక్తి అక్కడ బీరు కొనుగోలు చేసి తాగుతుండగా, బాటిల్ లోపల పురుగులు కనిపించడం కలకలం రేపింది. బీరు తాగుతున్న సమయంలోనే బాటిల్‌లో పురుగులు గుర్తించిన బాధితుడు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాడు. తాను గమనించకుండా ఆ మద్యాన్ని తాగితే ప్రాణాలకు ప్రమాదం జరిగేదని ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ ఘటనపై స్థానికులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి నాణ్యతలేని మద్యం ఎలా విక్రయానికి వస్తుందో, ఆ బీర్లు ఎక్కడి నుంచి వచ్చాయో పూర్తి వివరాలు బయటపడాల్సి ఉందని వారు అంటున్నారు. సంబంధిత అధికారులు దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# టీబీ ఎక్స్-రే శిబిరంను ప్రారంభించిన సర్పంచ్ చిట్టెమ్మ సురేందర్ గౌడ్



పెంట్లవెల్లి మార్చి 6 : (విజన్ ఆంధ్ర) నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజు పాత ఉర్దూ మీడియం పాఠశాల భవనంలో ఉచిత టీబీ ఎక్స్-రే శిబిరంను పెట్లవెల్లి సర్పంచ్ చిట్టెమ్మ సురేందర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చిట్టెమ్మ సురేందర్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామస్తులు ఆరోగ్యం కోసమే ఈ టీబీ శిబిరాన్ని ఏర్పాటు చేశామని, గ్రామంలో ఎవరైనా ప్రజలు దగ్గు,జ్వరం, ఆయాసం వంటి లక్షణాలతో బాధపడుతూ ఉంటే ఉచిత శిబిరాన్ని ఉపయోగించుకోవాలని ఆమె గ్రామ ప్రజలను కోరారు. అలాగే వైద్యం చూయించుకున్న ప్రజలకు ఉచిత మందులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు గోవు రాజు,ఖలీల్,శేషు నాయుడు, బిజెపి నాయకులు భరత్ చంద్ర, డాక్టర్ దీప్తి, డాక్టర్ శ్రీశైలం సూపర్వైజర్స్ వెంకటమ్మ,నర్సమ్మ, ఏఎన్ఎం మంజుల వైద్య సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నిమ్మల శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు


సూర్యాపేట మార్చి 06:(విజన్ ఆంధ్ర)మలి దశ తెలంగాణ ఉద్యమకారుడు జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమ సమయంలో రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక పోశించి నాటి నుండి నేటి వరకు ప్రజా సేవలో సేవలందించి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గా గ్రంధాలయ అభివృద్ధికి పాటుబడి ఎందరో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనకు తోడ్పాటునందించారని కొనియాడారు. తెరాస పార్టీ వ్యవస్థాపక సభ్యులుగా రాష్ట్ర ఏర్పాటుకు పార్టీ అభివృద్ధి కి ఎనలేని సేవలందించారని తెలిపారు. పార్టీ ఆదేశం మేరకు పలు సేవా కార్యక్రమం లో నిస్వార్ధంగా సేవలందించిన అతనికి భవిష్యత్ లో పార్టీకి, ప్రజలకు చేరువ కావాలని ఆకాంక్షించారు. పట్టణంలో పలు వార్డులలో బి ఆర్ ఎస్ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. నిక్కార్సైన తెలంగాణ ఉద్యమకారుడు జై తెలంగాణ నినాదాన్ని తన ఊపిరిగా మలుచుకుని,ప్రత్యేక రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన నిమ్మల శ్రీనివాస్ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు మరింత సేవ చేయాలనీ పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ గాలి సాయి, పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ,బూర బాల సైదులు గౌడ్,గుర్రం సత్యనారాయణరెడ్డి, నెమ్మాది బిక్షం,పుట్ట కిషోర్,జీడి బిక్షం, తాహిర్ పాషా, దేశగాని శ్రీను, మద్ది శ్రీనివాస్,యాకూబ్ పాషా, కోడి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారం

## డోప్టాల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న

## జిల్లా ఇంచార్జి మంత్రి మంత్రి జూపల్లి కృష్ణారావు

బేల,మార్చి 06 , (విజన్ ఆంధ్ర) పేద ప్రజలకు గౌరవప్రదమైన జీవనం కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందులో భాగంగానే ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా బేల మండలం డోప్టాల గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ



కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లబ్ధిదారుల ఇళ్ల వద్ద రిబ్బన్ కత్తిరించి గృహప్రవేశం చేయించారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలియజేస్తూ వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు అందేలా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని స్పష్టం చేశారు. "పేదల జీవితాల్లో వెలుగులు నింపే ఈ పథకం ద్వారా ఎందరో సామాన్యుల సొంతింటి కల సాకారం అవుతోందని, కొత్త ఇళ్లలో లబ్ధిదారులు ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## రాజ్యసభ సభ్యుడికి సన్మానం



నిజామాబాద్ మార్చ్ 06:( విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిగా ఇదివరకే కొనసాగించి ప్రస్తుతం రాజ్యసభ సభ్యుడుగా వేం నరేందర్ రెడ్డి కి నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాటేపల్లి నరేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాటిపల్లి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తగా కొనసాగుతూ వాటికి మేలు జరిగే విధంగా కృషిచేసిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీలో ప్రత్యేక స్థానం ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో బహిరంగ సభలోని ప్రజల సమక్షంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో చిరస్థాయిలో ప్రజల గుండెల్లో నిలిచిపోతారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్త రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ ఫలాలను ప్రజల వద్దకు చేరే విధంగా కృషి చేయాలని ఆయన సూచించడం జరిగిందనీ అన్నారు. రాబోయే రోజులలో విడుదల వారీగా సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీకి కృషిచేసిన పనితీరును దృష్టిలో పెట్టుకొని ఖచ్చితంగా పదవులు కట్టబెట్టడం జరిగి తీరుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి సీనియర్ నాయకుడికి భరోసా ఇవ్వడం జరిగిందన్నారు. రాజ్యసభ సభ్యుడుగా నియమితులైన వేం నరేందర్ రెడ్డి కి శాలువా కప్పి పుష్పగుచ్చాన్ని అందించి మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో కాటిపల్లి నరేందర్ రెడ్డి తోపాటు కాటిపల్లి రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు

# ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం అధికారుల బాధ్యత

### మంత్రి దామోదర రాజనర్సింహ

గద్వాల మార్చి 06 (విజన్ ఆంధ్ర)ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు ఇతర కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం అధికారుల బాధ్యత అని ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహణకు సంబంధించి శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఐడిఓసి సమావేశ మందిరంలో ఐదు జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతి నిధులు, వివిధ శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం 99 రోజులపాటు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు రూపొందించిన ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం చేసేందుకు అధికార యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలన్నారు. ప్రభుత్వం ప్రధానంగా 10 అంశాలను తీసుకొని ఈనెల ఆరవ తేదీ నుంచి జూన్ 12 వరకు షెడ్యూల్ ప్రకారం వివిధ దశల్లో ఆయా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు వివిధ సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రధానంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అభివృద్ధి కమిటీల సమావేశాలు, ఉపాధ్యాయుల రేషియో, తాగునీరు, మైనారిటీ సంక్షేమ శాఖ పథకాల అమలు, తదితర అంశాలన్నింటినీ పరిగణలోకి తీసుకొని పరిష్కరించడం జరుగుతుందన్నారు. నల్లమల ప్రాంతంలో అటవీ భూముల సమస్యల పరిష్కారానికి రెవిన్యూ, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చి 12వ తేదీన నిర్వహించే జిల్లా స్థాయి ప్రజాప్రతినిధుల శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వం ఏ పథకం ప్రవేశపెట్టినా ప్రజల




నుంచి ఫిర్యాదులు రాకుండా అర్హులైన వారందరికీ వాటిని అమలు చేసేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై ఇప్పటికే చేసిన పనులను పెద్ద ఎత్తున ప్రచారం జరిగేలా సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. గ్రామసభలు నిర్వహించేటప్పుడు ఇప్పటికే వివిధ శాఖలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వాటిని సకాలంలో పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 46 లక్షలకు పైగా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నారని, 99 రోజులపాటు నిర్వహించే ఆయా కార్యక్రమాల్లో వీరిని పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు. పది అంశాలపై నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాల్లో తాను తరచు పాల్గొనడానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తానని తెలిపారు. ఆయా థీమ్ లకు సంబంధించి జిల్లా నోడల్ అధికారులు ప్రధాన బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి అధికారి బాధ్యతగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమాయత్తమైనట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. జిల్లా, మండల స్థాయిలో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఇప్పటికే సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. గ్రామ పంచాయితీ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు చేపట్టాల్సిన ఆయా కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించామన్నారు. ప్రభుత్వం ఈ రెండేళ్లలో అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆయా థీమ్ లకు సంబంధించి నోడల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చేపట్టే పనుల ఫోటోలు, ఇదివరకటి పరిస్థితి ఫోటోలు నోటీస్ చేయడం జరుగుతుందన్నారు. ఆయా శాఖల వారీగా వచ్చిన దరఖాస్తులకు సంబంధించి ఎప్పటికప్పుడు సంబంధిత శాఖల అధికారులు పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను, టీ షర్టులను అధికారులు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, మహబూబ్నగర్ శాసనసభ్యులు ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి, వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి, అచ్చంపేట శాసనసభ్యులు వంశీకృష్ణ, మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కోత్వాల్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి ఆయా జిల్లాల కలెక్టర్లు కుష్బూ గుప్తా, బాదావత్ సంతోష్, ఆదర్శ సురభి, అదనపు కలెక్టర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, ఆయా జిల్లాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గజదొంగ "చౌహాన్ రవి" పై పీడీ యాక్ట్ నమోదు

**ఉత్తర తెలంగాణ అంతట జిల్లాల్లో 26 దొంగతనాల కేసులు**
**ఇచ్చోడ కేసు నందు ఆదిలాబాద్ జైల్లో ఉన్న నిందితుడు**
**దొంగతనాలలో ఆరితేరి, గ్యాంగుల ద్వారా దొంగతనాలు చేపించిన చౌహాన్ రవి.**
**ఉత్తర్వులను జారీ చేసిన జిల్లా కలెక్టర్**
**చర్లపల్లి జైలుకు తరలించిన మావల పోలీస్ సిబ్బంది**
**నిందితులపై జిల్లా పోలీస్ యంత్రాంగం కఠిన చర్యలు తప్పవు**
**అలవాటుగా ఇళ్ళ దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిపై పీడీ యాక్ట్ అమలు**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 06, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా మావల ప్రాంతానికి చెందిన అలవాటుగా గృహ చోరీలకు పాల్పడుతున్న చౌహాన్ రవి (34) పై తెలంగాణ ప్రివెంటివ్ డిటెన్షన్ (పీడీ) చట్టం కింద జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఉత్తర్వులు జారీ చేసినట్లు మావల సీఐ కర్రె స్వామి తెలిపారు. మావల పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో ఆ ఉత్తర్వులు అమలు చేశారు.నిందితుడు చౌహాన్ రవి o/శీ బబన్ నివాసం కెఆర్కే కాలనీ, మావల. ఇతను అలవాటుగా దొంగతనాలకు పాల్పడే వ్యక్తిగా గుర్తింపు పొందినట్లు తెలిపారు. ఆదిలాబాద్, నిజామాబాద్, జగిత్యాల, మహబూబాబాద్, నిర్మల్ జిల్లాలతో పాటు వరంగల్, రామగుండం, రాచకొండ కమిషనరేట్ పరిధిలో కూడా అనేక కేసుల్లో పాల్గొన్నట్లు విచారణలో వెల్లడైంది2023 నుండి 2025 మధ్య కాలంలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇళ్ల చోరీలు, దుకాణాల దొంగతనాలు కలిపి మొత్తం 18 కేసుల్లో నిందితుడు పాల్గొన్నట్లు పోలీసులు తెలిపారు.



బెయిల్పై విడుదలైన తరువాత 2025 మే నుండి జూలై మధ్య కేవలం 9 వారాల్లోనే ఆదిలాబాద్ జిల్లాలో మరో 8 ఇళ్ల దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడైందిమావల, జైనథ్, ఇచ్చోడ, ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో తాళాలు పగులగొట్టి ఇళ్లలో చోరీలు చేయడం, దుకాణాల షట్టర్లు ఎత్తి నగదు అపహరించడం వంటి ఘటనల్లో బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, నగదు కలిపి లక్షల రూపాయల ఆస్తి అపహరించినట్లు తెలిపారుఇళ్లలో ఎవరూ లేని సమయాలను గమనించి, పూజలు, వేడుకలు లేదా ఇతర కార్యక్రమాలకు వెళ్లిన కుటుంబాలను లక్ష్యంగా చేసుకొని ఇనుప రాడ్లతో తాళాలు పగులగొట్టి చోరీలు చేసినట్లు విచారణలో బయటపడింది. నిందితుడు ఆర్య హన్మంత్ దేవకర్, మార్కాలే అనిల్ తదితరులతో కలిసి గ్యాంగ్గా పనిచేసినట్లు తెలిపారు.ఇంతకుముందు అనేకసార్లు అరెస్టై జైలుకు వెళ్లినా, బెయిల్పై విడుదలైన వెంటనే మళ్లీ చోరీలకు పాల్పడుతున్న నేపథ్యంలో ప్రజల భద్రతకు భంగం కలిగిస్తున్నాడని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ భావించి పీడీ యాక్ట్ కు సిఫార్సు చేసి, నిర్బంధం విధించినట్లు తెలిపారు.నిందితుడు చౌహాన్ రవి ని ఆదిలాబాద్ జిల్లా జైలు నుండి హైదరాబాద్ చెర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించినట్లు తెలిపారు.

# డిఫాల్ట్ మిల్లర్లపై విధించిన 25 శాతం పెనాల్టీ 12 శాతం వడ్డీని ఎత్తివేయాలి

**కేసులు పెడుతారనే భయం తో ఆత్మహత్య చేసుకున్న తనుకు స్వప్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**
**రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్**

ములుగు మార్చి 06;విజన్ ఆంధ్ర ప్రతినిధిశుక్రవారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై విధించిన 25% పెనాల్టీతోపాటు 12 శాతం వడ్డీని ప్రభుత్వం ఎత్తివేయాలన్నారు. డిఫాల్ట్ లిస్టులో ఉన్న నేపథ్యంలో సివిల్ సప్లై అధికారులు కేసులు పెడతారని భయంతో కరీంనగర్ జిల్లా కేశవపట్నం బాలాజీ ఇండస్ట్రీస్ యజమాని తనుకు సురేష్ భార్య తనుకు స్వప్న శుక్రవారం ఉదయం ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బాదం ప్రవీణ్ వెంటనే కరీంనగర్ చేరుకొని స్వప్న మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం స్వప్న ఆత్మహత్యకు గల గల కారణాలను కుటుంబ సభ్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ... డిఫాల్ట్ లిస్టు లో తమ రైస్ మిల్లు ఉన్న నేపథ్యంలో సివిల్ సప్లై అధికారులు, ప్రభుత్వం తమపై కేసులు పెడతారని భయంతో స్వప్న ఆత్మహత్య చేసుకొని మృతి చెందడం బాధాకరమని అన్నారు.స్వప్న పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన సందర్భంగా భగవంతుని వేడుకున్నారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను కాంగ్రెస్ ప్రభుత్వం మార్చినట్టుగానే





ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటున్న రైస్ మిల్లర్ వ్యవస్థపై ప్రభుత్వం పెద్ద మనసు చేసుకొని డిఫాల్ట్ మిల్లర్లపై విధించిన 25% పెనాల్టీతోపాటు 12 శాతం వడ్డీని ఎత్తివేయాలని ఆయన కోరారు. ఉరిశిక్ష పడిన ఖైదీకి సైతం క్షమాభిక్షపెడుతున్న ప్రజాస్వామ్య పాలనలో ఉన్నామని, ఎన్నో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించిన నక్సలైట్లకు పునరావాసం పేరుతో కోట్లాది రూపాయలు ఇస్తున్నటువంటి ప్రభుత్వం రైతులకు ప్రభుత్వానికి వారిదిగా ఉండే మిల్లర్లపై ఇంత కఠిన వైఖరిని ప్రదర్శిస్తుంది ఇప్పటికైనా డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు గోనెల రవీందర్ కార్యదర్శి సత్యనారాయణ ములుగు జిల్లా రైస్ మిల్లర్లు రామిని శ్రవణ్ కుమార్ శ్రీరాములు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ వి.రజని**





వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :అంతర్జాతీయ మహిళల దినోత్సవం వారోత్సవాలలో భాగంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రేవెల్లి మండలం, కేశంపేట గ్రామం, పాతతాండ గ్రామపంచాయతీకి చెందిన గిరిజన మహిళలకు చట్టాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మహిళల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి మహిళ వారి జీవిత లక్ష్యాలను సాధించాలని కోరారు. ప్రతి మహిళ మహిళా హక్కులు మరియు చట్టాలపై అవగాహన పెంపొందించుకొని సురక్షితమైన, స్వేచ్ఛాయుతమైన జీవితాన్ని పొందాలని సూచించారు. అవగాహన రహితంతో ప్రతి అనర్ధాన్ని కూడా మహిళలను బాధ్యులుగా చేసే సమాజానికి వ్యతిరేకంగా పోరాడాలని తెలిపారు. అదేవిధంగా గృహహింస చట్టం, వరకట్న నిషేధ చట్టం, గర్భాధారణకు ముందు మరియు ప్రసవానికి ముందు లింగ నిర్ధారణను నిరోధించే చట్టం మరియు పోష్ ఆక్ట్ గురించి వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీదేవి సబ్ ఇన్స్పెక్టర్ రజిత మరియు పారా లీగల్ వాలంటీర్ రవీందర్ పాల్గొన్నారు.

# విద్యార్థుల భోజనంలో నాణ్యత పాటించాలి

**ఉపాధ్యాయుడిగా మారి పదో తరగతి విద్యార్థులకు గణితం పైథాగరస్ సిద్ధాంతంపై మెలకువలు బోధించిన కలెక్టర్**
**పదో తరగతి బోర్డు పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి**
**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : తెలంగాణ గురుకులాల్లో సీటు కొరకు పోటీ అధికంగా ఉందని, అటువంటి అవకాశం సాధించిన విద్యార్థులు బాగా చదువుకొని పదో తరగతి బోర్డు పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కొత్తకోట పట్టణ కేంద్రంలో ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటగదిని పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు వండే ఆహారాన్ని తప్పనిసరిగా గ్యాస్ స్టౌవ్ పై మాత్రమే వండాలని సిబ్బందికి ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. ఆహారం విద్యార్థులకు వడ్డించే ముందు సూపర్వైజర్ తప్పనిసరిగా రుచి చూసి తర్వాతనే అందించాలని ఆదేశించారు. అనంతరం ఆహార పదార్థాల నిల్వ గదిని పరిశీలించి, మెస్ కమిటీ పనిచేస్తుందా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్, పాఠశాలకు సరఫరా అయ్యే ఆహార పదార్థాలను దిగుమతి చేసినప్పుడు మెస్ కమిటీ విద్యార్థులు తప్పనిసరిగా సంతకం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా



వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పాఠశాలలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్య నివేదికలను పరిశీలించి, ఆరోగ్యం పై సూచనలు చేశారు. తర్వాత పదో తరగతి విద్యార్థుల గదిని సందర్శించి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. రాబోయే బోర్డు పరీక్షల నేపథ్యంలో అందరూ కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో సీట్ల కోసం చాలా పోటీ మరియు డిమాండ్ ఉంటుందని, మీకు లభించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా పైథాగరస్ సిద్ధాంతాన్ని సులభమైన పద్ధతుల్లో ఎలా అర్థం చేసుకోవాలో విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులను ప్రశ్నలు అడిగి, సరైన సమాధానాలు చెప్పిన వారికి నోట్బుక్స్ను అందజేసి ప్రోత్సహించారు. డి ఎం హెచ్ ఓ డాక్టర్ సాయినాథ్రెడ్డి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ పరిమళ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్, ఎంఈఓ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరు మున్సిపాలిటీఅభివృద్ధికి సహకరించండి

**ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రికి చైర్మన్ వినతి**

వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :పట్టణ అభివృద్ధికి అవసరమైన ప్రత్యేక నిధులను మంజూరు చేయాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ సుమతి ఎల్లారెడ్డి, పెబ్బేర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదినిజిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, వనపర్తి డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు.శుక్రవారం మహబూబ్ నగర్ లోని మంత్రి ప్రజా పాలనలో జరిగిన ఈ భేటీలో మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్లో ఉన్న పలు కీలక



సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు మరిన్ని నిధులు అవసరమని మంత్రికి వివరించారు. ఽచైర్మన్ విజ్ఞప్తిపై ఇన్చార్జి మంత్రి సానుకూలంగా స్పందించారు. పట్టణ ప్రగతిలో భాగంగా ప్రాధాన్యత క్రమంలో నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనుల నివేదికలను వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## 'ప్రజా పాలన'ను విజయవంతం చేయండి : జిల్లా కలెక్టర్

హాహాహావనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : "99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నేటి నుంచి మార్చి 15వ తేదీ వరకు కొనసాగనున్న పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మొదటి థీమ్ అయిన "పరిశుభ్రత" కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి శుక్రవారం ప్రారంభించారు. అంతకుముందు అంబేద్కర్ చౌరస్తా నుంచి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానం వరకు అధికారులు, ప్రజా ప్రతినిధులు విద్యార్థులతో కలిసి పరిశుభ్రత అవగాహన ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ చైర్పర్సన్ మాధవి ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ర్యాలీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానానికి చేరుకుని అక్కడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ, "99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నేటి నుంచి మార్చి 15వ తేదీ వరకు కొనసాగనున్న పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్పై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే అధికారులు తమ తమ కార్యాలయాల్లో ఉన్న పెండింగ్ ఫైల్స్ను త్వరితగతిన క్లియర్ చేయాలని ఆదేశించారు. త్వరలో వానాకాలం ప్రారంభమయ్యే నేపథ్యంలో నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి వాటిని శుభ్రం చేయాలని సూచించారు. మురుగు కాలువలు శుభ్రపరిస్తే దోమలు పెరగకుండా నిరోధించి వ్యాధులను దూరం చేయవచ్చని తెలిపారు. ఈ పది రోజులలో మురుగు కాలువలతో పాటు రోడ్లను కూడా పరిశుభ్రంగా ఉంచే చర్యలు తీసుకుంటామని చెప్పారు. పరిశుభ్రత మరియు ఫైల్స్ క్లియరెన్స్పై చేపట్టిన ఈ పది రోజుల ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని అందరూ విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మార్చి నెల ఆర్థిక సంవత్సరానికి చివరి నెల కావడంతో మున్సిపాలిటీల ఆదాయం పెంచేందుకు పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పరిశుభ్రతపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఖీమ్యా నాయక్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీపీఆర్ఓ సీతారాం, డీవైఎస్ఓ సుధీర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కట్టుదిట్టమైన భద్రత నడుమ ఈవీఎంలు

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : జిల్లా కేంద్రంలోని ఈవీఎంలు భద్రపరిచిన గోదాము కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాములోని ఈవీఎం లను త్రైమాసిక తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లపై సిబ్బందిని అడిగి తెల్సుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీప్యాట్ గోదాం తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. అందులో భాగంగానే శుక్రవారం నాడు గోదాంలోని ఈవీఎంలను త్రైమాసిక తనిఖీ చేసినట్లు చెప్పారు. అనంతరం గోదాం వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, రెవెన్యూ అధికారులు చక్రపాణి, సీ సెక్షన్ సిబ్బంది రాజేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి నుంచి లక్ష్మయ్య, శంకర్, కాంగ్రెస్ నుంచి వేనా చారి, సిపిఎం నుంచి పరమేశ్వర్ చారి, బీజేపీ నుంచి కుమారస్వామి, ఆంజనేయులు, బీ ఆర్ ఎస్ నుంచి గట్టు యాదవ్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## హనుమంతాపూర్‌లో భూమి పూజలో పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



నర్మెట్ట, మార్చి06(విజన్ ఆంధ్ర):జనగామ నియోజకవర్గంలోని నర్మెట్ట మండలం హనుమంతాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు గ్రామ సర్పంచ్ పండుగ జ్యోతి రమేష్, ఉప సర్పంచ్ పూల కిరణ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి గ్రామపంచాయతీ కార్యాలయం నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పెన్నులు పంపిణీ




నారాయణపేట, మార్చి 6 (విజన్ ఆంధ్ర) ఎరాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల కు గ్రామానికి చెందిన ఆవుటి ఉషారాణి వసంత కుమార్ దంపతులు విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల జిహెచ్ఎం భారతి మాట్లాడుతూ అంగన్వాడి టీచర్ పదో తరగతి82 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను పెన్నులను పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుటి ఉషారాణి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు ఏకాగ్రతతో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించి గ్రామానికి పాఠశాలకు మంచి పేరు తీసుకుని రావాలని విద్యార్థులకు పదవ తరగతి చాలా కీలకమైనదని మంచి మార్కులు సాధించడం ద్వారా ఉన్నత విద్యకు గట్టి పునాది అవుతుందని విద్యార్థులు భవిష్యత్తులో పదో తరగతి ఉత్తీర్ణులై తమకిష్టమైనటువంటి కోర్సును ఎన్నుకొని జీవితంలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మధుసూదన్ భాను ప్రకాష్ లక్ష్మణ్ నరసింహ నర్సింలు ప్రతాప్ నిర్మల శశిరేఖ శ్రీదేవివెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే మేయర్



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 6 విజన్ ఆంధ్ర మహబూబ్ నగర్ జిల్లా నూతన కలెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన కుష్బూ గుప్తాని క్యాంపు కార్యాలయంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుమ్మాల మమత శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే తో పాటు డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ తదితరులు ఉన్నారు.

# అవగాహన లేని ప్రతిపక్ష మున్సిపాలిటీ కౌన్సిలర్లు

### బానోత్ రవిచందర్

### ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్



ములుగు మార్చి 06;విజన్ ఆంధ్ర ప్రతినిధిములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతనిప్పుల బిక్షపతి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ పాల్గొని మాట్లాడుతూ

తేదీ06-03-2026 నాడు ములుగులోని కొందరు ప్రతిపక్ష పార్టీలకు చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు అవగాహన లేని మాటలు మాట్లాడడం జరిగింది ములుగు మున్సిపాలిటీ అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర మంత్రి సీతక్క సహకారంతో గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో 15 కోట్ల రూపాయలతో టెండర్లు వేయడానికి పిలుపునిచ్చినప్పుడు 2026 ఫిబ్రవరి నెలలో మొదటి వారం వరకు ములుగు మున్సిపాలిటీ ఎన్నికలు గానీ కౌన్సిలర్లు గానీ లేరు అప్పటికే అధికారులు టెండర్లను పిలవడం జరిగింది,కానీ ఇటీవలే గెలుపొందిన ప్రతిపక్ష పార్టీలకు చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు అవగాహన లేని మాటలు మాట్లాడుతూ ప్రజల్లో చులకన అవుతున్నారనీ గతంలో జరిగిన టెండర్ల ప్రక్రియను రద్దుచేసి మళ్ళీ కొత్త టెండర్లు వేయాలని ప్రతిపక్ష కౌన్సిలర్ల అనుమతి కావాలని కలెక్టర్ ని కోరడం వారి అవివేకాన్ని నిరూపిస్తుందనీ ఎద్దేవ చేశారులి మున్సిపాలిటీ ఎన్నికల కంటే ముందు మొదలైన టెండర్లకు ఇటీవలే గెలుపొందిన కౌన్సిలర్లకు వాటి మీద ఎలాంటి సంబంధం లేకుండా మాట్లాడుతున్నారు. ములుగు ప్రజలు వారి మీద ఎంతో నమ్మకంతో గెలిపించిన ప్రజల్లో ఇలాంటి పరిజ్ఞానం లేని అవగాహన లేని మాటలు మాట్లాడుతూ చిల్లర కాకుండా చూసుకోవాలని సూచించారు ములుగు అభివృద్ధి కోసం మంత్రి సీతక్క చేస్తున్న సహకారానికి మద్దతు ఇవ్వకుండా తప్పుడు మాటలు మాట్లాడుతూ చిల్లర కాకుండా ఉండాలని అన్నారు .ములుగు మున్సిపాలిటీ పరిధిలోనీ పనులకు నిధులు వచ్చినప్పుడు మున్సిపాలిటీ పరిధిలోనీ పనులు జరుగుతాయి తప్ప వేరే మండలాల్లో జరుగవు అంతే తప్ప ఏదో అడ్డుపడాలని అవగాహన లేని వారు అనవసరంగా మాట్లాడుతూ ప్రజల్లో తప్పుడు సంకేతాలు ఇవ్వకుండా మర్యాదను కాపాడుకోవాలని హెచ్చరించారు. ఈ సవేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు,మున్సిపాలిటీ కౌన్సిలర్లు,మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం గ్రామ అభివృద్ధికి సర్పంచ్ కాకుల మర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు మేనకోడలు భారీ విరాళం



ములుగు మార్చి 06;విజన్ ఆంధ్ర ప్రతినిధిఏటూర్ నాగారం శుక్రవారం ఏటూరు నాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుల మేనకోడలు అమెరికా లో స్థిరపడినా, తన పుట్టిన గడ్డను మరువకుండా ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ అభివృద్ధికి భారీ ఆర్థిక సాయం 2000 డాలర్ల (భారతీయ కరెన్సీలో సుమారు ₹1,83,400) భారీ విరాళాన్ని ప్రకటించారు.లి ఈ నిధులను ప్రధానంగా గ్రామంలోని మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడేలా ప్రత్యేక మహిళా టాయిలెట్ల నిర్మాణం ఇతర పారిశుధ్య పనుల కోసం వెచ్చించనున్నారు.సర్పంచ్ దంపతుల హర్షం: తమ మేన కోడలు ( లక్ష్మణ బాబు మాట్లాడుతూ మా అక్క కుమార్తె) విదేశాల్లో ఉన్నా, తాము చేస్తున్న గ్రామ సేవను చూసి స్ఫూర్తి పొంది ఇలా స్వయంగా వచ్చి సాయం అందించడం తమకెంతో గర్వకారణ మన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, గ్రామపంచాతీ కార్యదర్శి రమాదేవి , జాడి బోజారావు, వార్డు సభ్యులు ఉమ్మనేని రమేష్, కొండాయి చిన్ని, అంగాల వీరన్న, కాళ్ల రామకృష్ణ, రెడ్డి ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి


### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

### అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టి నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశం




వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా 99 రోజులపాటు చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సనహక సమావేశంలో భాగంగా వనపర్తి నియోజకవర్గంలో ప్రధాన సమస్యలపై అధికారులు దృష్టి కేంద్రీకరించాలని వనపర్తి శాసనసభ్యులు తూడీ మేఘారెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మహబూబునగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సనహక సమావేశంలో ఎమ్మెల్యే పలు అంశాలపై ప్రస్తావించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదరం రాజనర్సింహతో పాటు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి, మహబూబ్నగర్ ఎమ్మెల్యే యే న్నం శ్రీనివాసరెడ్డి, తో పాటు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఊబేదుల కొత్వాల్, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి తో పాటు ఉమ్మడి జిల్లాలోని వనపర్తి, నాగర్ కర్నూల్, గద్వాల, మహబూబ్ నగర్, నారాయణపేట, జిల్లా కలెక్టర్లతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే మాట్లాడుతూ అటవీ శాఖకు సంబంధించిన చిన్న చిన్న సమస్యల పైన అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎన్నో సంవత్సరాల నుంచి అటవీ శాఖలో సమస్యలు ఆవిష్కృతంగానే ఉన్నాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అంతేకాక జిల్లా హాస్పిటల్ లో అత్యవసర వైద్య సేవల కోసం వచ్చే పేద ప్రజలకు వైద్యం అందించకుండా హైదరాబాద్ కు తరలిస్తున్నారని ఆసుపత్రిలో కావాల్సిన అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తెచ్చారు. సమృద్ధిగా యూరియా కొరత ఉన్నప్పటికీ చిన్నచిన్న సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆన్లైన్ బుకింగ్ లాంటి వాటిపై వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి బేస్ మెట్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులో పూర్తిస్థాయి అవగాహన లేదని అందువల్ల లబ్ధిదారులకు అవగాహన కల్పించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. అంతేకాక వ్యవసాయానికి సంబంధించి విద్యుత్తు సరఫరా లో కొన్ని ప్రాంతాల్లో ఒక విధంగా మరికొన్ని ప్రాంతాల్లో మరొక విధంగా విద్యుత్ కోతలు విద్యుత్ సమస్య ఉందని విద్యుత్ సమస్యల లో ఎక్కడ కూడా కొరత లేకుండా రైతులకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా విద్యుత్ శాఖ అధికారులు ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు చేపట్టాలని వనపర్తి ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. అంతేకాక ప్రజా రవాణాకు సంబంధించి ఆటోలలో ఇతరత్రా వాహనాల్లో ఎక్కువమంది ప్రయాణిస్తూ ప్రమాదాలకు గురవుతున్నారని ఈ విషయం పైన సంబంధిత రోడ్డు ట్రాన్స్పోర్ట్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ఓవర్ లోడ్ అధిక ప్రయాణికులను తరలిస్తున్న ప్రైవేటు వాహనాలపై చర్య తీసుకోవాలని ఆర్టీవో అధికారులకు వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆదేశించారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో అభివృద్ధి పనుల పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉమ్మడి జిల్లాలోని అధికారులతో పాటు ముఖ్యంగా వనపర్తి నియోజకవర్గంలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులకు వారధిగా ఉంటూ ప్రజా సంక్షేమం కోసం ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకలతో పాటు అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టాలని ఆయన ఆదేశించారు

# నిజమామాబాద్ లో ఇఫ్తార్ విందులో పాల్గొన్న పోలీస్ కమీషనర్



నిజామాబాద్ మార్చ్06:( విజన్ ఆంధ్ర)నిజామాబాదు పట్టణంలోని టౌన్ 1 పోలీస్ స్టేషన్ పరిధిలో ని కచ్చియాన్ మసీద్‌లో మజీద్ కమిటీ అధ్యక్షుడు యాసిన్ బాయ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఇఫ్తార్ విందు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవనీయులు నిజామాబాద్ పోలీస్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్. ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. మేహిమాన్ హజ్జి నిర్వహించిన దువాలో సీపీ పాల్గొని, అనంతరం ఉపవాస విరమణ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ రంజాన్ మాసం విశిష్టతను విశ్లేషణాత్మకంగా వివరించారు. రంజాన్ అనేది కేవలం ఉపవాసాల నెల మాత్రమే కాకుండా, మనస్సును పరిశుభ్రం చేసుకునే ఆత్మపరిశీలన కాలమని అన్నారు. ఉపవాసం ద్వారా నియమం, సహనం, క్రమశిక్షణ పెంపొందుతాయని, పేదల పట్ల కరుణాభావం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. దానధర్మాలు, సహనశీలత, సోదరభావం వంటి విలువలు ఈ పవిత్ర మాసంలో మరింత ఆవిష్కృతమవుతాయని చెప్పారు. అల్లా కృపతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సుఖసంతోషాలు నెలకొనాలని ఆకాంక్షించారు.అలాగే అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగి నిజామాబాదుకు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎ.సి.పి మరియు నిజామాబాదు డివిజన్ ఇంచార్జి శ్రీ మస్తాన్ అలీ , ట్రాఫిక్ సి. ఐ శ్రీ ప్రసాద్ , వన్ టౌన్ ఎస్. హెచ్ ఓ శ్రీ రఘుపతి , కచ్చియాన్ మస్జిద్ ప్రెసిడెంట్ శ్రీ యాసీన్ భాయ్, వైస్ ప్రెసిడెంట్ ఆఫీస్ బాయ్, సెక్రెటరీ ఇస్మాయిల్ , ముస్లిం సోదరులు పాల్గొన్నారు. సీపీ హాజరుకావడం పట్ల కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులకు స్పీకర్ల పైపులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మార్చ్ 06ఎమ్మెల్యేక్యాంపుకార్యాలయంలో తిమ్మాజిపేట్ మరియు బిజినపల్లి మండలాలరైతులకుస్ప్రింక్లర్ పైపులను పంపిణీచేసిన మన ప్రియతమ నేత ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ఈ సందర్భంగా. ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం మరియు వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. నీటి వినియోగాన్ని తగ్గిస్తూ పంటల ఉత్పత్తిని పెంచేందుకు స్ప్రింక్లర్ విధానం రైతులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. తిమ్మాజిపేట్ మరియు బిజినపల్లి మండలాల రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి మెరుగైన దిగుబడులు సాధించాలని ఆయన సూచించారు. రైతులకు అవసరమైన సహాయం అందించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వర్ద్ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు



ములుగు మార్చి 06;విజన్ ఆంధ్ర ప్రతినిధివర్డు సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్లో ఆర్ఫోస్ పిల్లలతో కేక్ కట్ ఘనంగా నిర్వహించగా ముఖ్య అతిథులుగా ములుగు మున్సిపాలిటి 4వ వార్డు కౌన్సిలర్ గుంటోజు పావని,5వ వార్డు కౌన్సిలర్ గుగ్గిల్ల దివ్య, ,మదన పెల్లి సర్పంచ్ నేత కరుణ, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జన్ను రవి లు విచ్చేసి మహిళలను ఉద్దేసించి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రానించాలని సమాజానికి దిక్సూచి గా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతి నిధులు సిస్టక్ సోలి, సిస్టర్ రెజి చాకో లిటిల్ ఫ్లవర్ పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ శల్మ, మాధవి, మహేశ్వరి, స్రవంతి, సురేందర్, ప్రభాకర్, ప్రదీప్, సిస్టర్ తార, సిస్టర్ ఆగ్నేసు మొదలగు వారు పాల్గొన్నారు. .

## ప్రగతి ప్రణాళిక ఉమ్మడి వరంగల్ జిల్లా సమావేశంలో కలెక్టర్ దివాకర్ టిఎస్





ములుగు మార్చి 06;విజన్ ఆంధ్ర ప్రతినిధి మహబూబాబాద్:శుక్రవారం జరిగిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల పై ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లు, సంబంధిత అధికారులతో కలిసి ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ సమీక్షించారు. ఈ సమావేశంలో ములుగు జిల్లా నుండి కలెక్టర్ దివాకర టి.ఎస్., ఏ ఎస్ పి ఏటూరు నాగారం మనన్ భట్, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక స్పెషల్ డ్రైవ్ ప్రారంభం




బెల్లంపల్లి, మార్చి 06 విజన్ ఆంధ్ర తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా 10 రోజుల పాటు నిర్వహించనున్న ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను శుక్రవారం బెల్లంపల్లి పురపాలక సంఘ కార్యాలయంలోమున్సిపల్ కమిషనర్ జె. సంపత్ ఆధ్వర్యంలో చైర్‌పర్సన్ దావా స్వాతి, వైస్ చైర్మన్ రాగంశెట్టి సత్యనారాయణ, కౌన్సిలర్ల తో కలిసి ప్రారంభించారు. ప్రత్యేక కార్యాచరణలో భాగంగా మొదటి రోజు 01, 07, 25 వార్డ్ ప్రాంతాల్లో సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పారిశుధ్య పనులను ప్రారంభించారు. పట్టణంలో పరిశుభ్రతను మెరుగుపర్చే దిశగా చెత్త తొలగింపు, కాలువల శుభ్రత వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జె. సంపత్, వైస్ చైర్మన్ రాగంశెట్టి సత్యనారాయణతో పాటు కౌన్సిలర్లు కొయ్యడ ప్రసన్న, లక్కాకుల సౌజన్య,గోగర్ల స్వప్న. సల్ల కృష్ణవేణి, డికొండ పద్మ,గాలి సుమలత. చింతల వసంత. కల్పన. నీలి హారిక. కంకటి ప్రణీత. ఎండి నిజాముద్దీన్, తిరుమల వాసు ధరావత్. దొంగల రాజకుమార్. బెతి శ్రావణ్ కుమార్. పున్నం చంద్, కొక్కుల రామ్మూర్తి, నాయకులు, మున్సిపల్ సిబ్బంది, మెప్మ సిబ్బంది, సానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు.

## ముస్లిం కౌన్సిలర్లకు తాజ్ బాబా సేవా సమితి సత్కారం

బెల్లంపల్లి, మార్చి 6 విజన్ ఆంధ్ర బెల్లంపల్లి మున్సిపల్ ఎన్నికల్లో అతి విజయం సాధించిన ముస్లిం మైనారిటీ కౌన్సిలర్లను తాజ్ బాబా సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. పట్టణంలోని మస్జిద్-ఎ-తాజ్‌ఉల్-వర వద్ద నిర్వహించిన కార్యక్రమంలో 19వ వార్డు నుంచి విజయం సాధించిన సిమ్రాన్ కలిం మీర్జా, 8వ వార్డు నుంచి గెలుపొందిన నిజాముద్దీన్‌లను శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించారు. ప్రజల ఆశీర్వాదాలతో విజయం సాధించిన కౌన్సిలర్లు ప్రజలకు మంచి సేవలు అందించాలని పలువురు పెద్దలు ఆకాంక్షించారు. భారతదేశ చరిత్రలో ముస్లిం మైనారిటీలు కీలక పాత్ర పోషించారని అన్నారు. స్వాతంత్ర్య సమరంలో అనేక మంది ముస్లింలు దేశం కోసం ప్రాణత్యాగాలు చేశారని గుర్తుచేశారు. ముస్లింలు ఐక్యంగా ఉండి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఎన్నికల్లో ముస్లిం ఓట్లు కీలక పాత్ర పోషిస్తాయని, అందరూ ఐక్యతతో ఒకటిగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బస్తీ మస్జిద్-ఎ-తాజ్‌ఉల్-వర ఇమామ్ హాఫిజ్ అష్రఫ్ రజా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో అసిఫ్, షేక్ ఇర్ఫాన్ తాజ్ బాబా సేవా సమితి కమిటీ సభ్యులు ఆసిఫ్, అంజూ, ఇమ్రాన్, రహ్మత్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా పారిశ్రామికవేత్తల సాధికారతకు ఎల్ అండ్ టీ ఫైనాన్స్ 'స్వూర్తి' ప్రారంభం

హైదరాబాద్, మార్చి 06 (విజన్ ఆంధ్ర) : మహిళా దినోత్సవం సందర్భంగా, దేశంలోని ప్రముఖ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలలో ఒకటైన ఎల్ అండ్ టీ ఫైనాన్స్ లిమిటెడ్, గతంలో ఎల్ అండ్ టీ ఫైనాన్స్ హోల్డింగ్స్ లిమిటెడ్‌గా పిలువబడిన సంస్థ 'స్వూర్తి' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఎల్ అండ్ టీ ఫైనాన్స్ థర్డ్ పార్టీ ప్రొడక్ట్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్-అర్బన్ సెక్యూర్డ్ అసెట్స్ మిస్టర్ జేసేష్ షా శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ గృహ ఆస్తి కొనుగోలుకు ఆర్థిక సహాయం అందించడం లేదా వ్యాపార విస్తరణ, వర్కింగ్ క్యాపిటల్ అవసరాల కోసం ఆస్తిపై రుణం అందించడం ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలకు సాధికారత కల్పించడమే ఈ కార్యక్రమ లక్ష్యం అన్నారు. ఆర్థిక వ్యవస్థలో మహిళలు పోషిస్తున్న కీలక పాత్రను గుర్తిస్తూ వ్యాపారం లేదా వృద్ధిని స్వతంత్రంగా లేదా సంయుక్తంగా నిర్వహిస్తున్న మహిళలకు మద్దతు ఇవ్వడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభ దశలో ముంబై, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, పూణే, అహ్మదాబాద్, కోల్‌కతా, హైదరాబాద్ వంటి ప్రధాన మెట్రోపాలిటన్ నగరాల్లో అమలు చేస్తున్నట్లు చెప్పారు. గత డిసెంబర్ 31తో ముగిసిన మూడవ త్రైమాసికంలో ఎల్ అండ్ టీ ఫైనాన్స్ యొక్క గృహ రుణాలు, ఆస్తిపై రుణం విభాగం రూ. 2,879 కోట్ల వ్యాపారాన్ని నమోదు చేసిందని తెలిపారు.

# గ్రామ స్థాయి నుంచి కాంగ్రెస్‌కు పునర్వైభవం!

**పతి గడపకూ పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్తాం..కార్యకర్తలే మా బలం**
**నియోజకవర్గాల్లో పటిష్టమైన యంత్రాంగం ఏర్పాటుకు శ్రీకారం**
**విలేకరులతో ఎమ్మెల్యే మేఘా రెడ్డి వెల్లడి**



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :వనపర్తి జిల్లాలో గ్రౌండ్ లెవెల్ గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని పూర్తిస్థాయిలో పటిష్ట పరిచే దిశగా ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుల ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షుడు ఆదేశాల మేరకు వనపర్తి జిల్లాలోని ఏనిమిది మండలాలలో రెండు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి బూత్ లెవెల్ కమిటీలు నుంచి జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీలను నియమిస్తున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వెల్లడించారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే తో పాటు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్త కాపు శివసేన రెడ్డి మాట్లాడుతూ 2029 సంవత్సరంలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో రెండోసారి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టాలని దేశంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి ని చేయడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలు మండల కమిటీలతో పాటు జిల్లా కమిటీలను వేగవంతంగా పూర్తి చేసి కాంగ్రెస్ పార్టీకి ఒక పూర్వ వైభవం తీసుకురావడమే కాక శాశ్వతంగా కాంగ్రెస్ పార్టీ మారుమూల ప్రాంతాలలో సైతం దేశవ్యాప్తంగా బలమైన పార్టీగా తీర్చిదిద్దడానికి ప్రతి కార్యకర్త ఈ కమిటీలలో భాగస్వాములు కావాలని పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు నాయకులకు కాంగ్రెస్ పార్టీలో ఈ పదవులు దక్కడం ఖాయమని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం జెండా మోసి జెండా కింద పార్టీని నమ్ముకుని పనిచేసిన కార్యకర్త నుంచి మొదలుకుంటే నాయకుల వరకు అందరికి సామాజిక వర్గాలుగా సామాజిక న్యాయం చేస్తూ ఈ కమిటీలలో అవకాశం కల్పిస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి గ్రామ కమిటీల తర్వాత త్వరలో జరగబోయే ఎంపీటీసీ జడ్పీటిసి పరిషత్ ఎన్నికలతో పాటు సహకార సంఘాల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా తిరుగులేని శక్తిగా అవతరించి మెజార్టీ స్థానాలను గెలుపొందే విధంగా పార్టీని ఇప్పటినుంచే ఒక స్ట్రక్చర్ ఏర్పాటు చేస్తూ ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నామని ఆయన వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ తో పాటు వనపర్తి మున్సిపల్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అత్యంత కీలకం

**ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ**
**స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి**
**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

లింగాల ఘణపురం, మార్చి06(విజన్ ఆంధ్ర):ప్రజలకు మెరుగైన వైద్యం అందించి, జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందని స్టేషన్ ఘన్‌పూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగాశుక్రవారం లింగాల ఘణపురంలో ప్రాధమిక ఆరోగ్యం కేంద్రంలో వైద్య ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. మల్లిఖార్జునరావు ఆధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డిసిపి రాజమహేంద్రనాయక్ లతో కలిసి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ…కుటుంబంలోని మహిళలు ఆరోగ్యంతో ఉ న్నట్లయితే , తమ భర్తతో పాటు కుటుంబం బాగుండి , వారి ఆర్థిక పరిస్థితి స్థిరంగా వుంటుందని పేర్కొన్నారు. జనగామ జిల్లాను ధాన్యం దిగుబడిలో, నీటి పారుదల రంగంలో, విద్య, వైద్యం తో పాటు ఉపాధి అవకాశాల్లో మరింత ముందుకు తీసుకుపోలని అన్నారు అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు చేరువ చేసేందుకు మరించి కృషి చేయాలని, తద్వారా ప్రజల యొక్క జీవన విధానాలు మార్పుకు దొహదపతుందని సూచించారు.అందుకు నా వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు.ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజులు పాటు చేపట్టడం ప్రజలకు శు భసూచకమని అన్నారు.పేద ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడమే రాష్ట్ర ప్రభుత్వము ముఖ్య ఉద్దేశమని చెప్పారు.ఈ ఆరోగ్య శిభిరంలో



కంటి, దంత , గైనకాలజీ, ఆర్థోపెడిక్స్, పీడియాట్రిక్స్, జనరల్ మెడిసిన్ విభాగాలకు చెందిన ప్రత్యేక వైద్య నిపుణులు పాల్గొంటున్నారని తెలిపారు.ఇలాంటి శిభిరాలను ప్రజలందరు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలో ఆరోగ్య కేంద్రాలు మెరుగ్గా పనిచేస్తున్నయని గ్రామస్థాయిలో కూడా ఇంకా బాగా పనిచేయాలన్నారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల అతంత్య ప్రాధాన్యత ఇస్తున్నందున స్వయం సహాయ సంఘాల సభ్యులకు,అలాగే మోడల్ పాఠశాలు,ఆశ్రమ పాఠశాలు, రెసిడెన్షియల్ పాఠశాలు, కస్తూరీభా పాఠశాలల్లో అందరికి స్కీనింగ్ పరీక్షలు నిర్వహించి, ప్రొఫైలింగ్ చేసి, డిజిటల్ డేటా ను నమోదు చేసి, వారికి మార్గనిర్దేశం చేసి, హెల్త్ కార్డులు ఇచ్చేందుకు ప్రణాళికలు చేపట్టాలని కోరారు.అలాగే బిపి, షుగర్, క్యాన్సర్ ఎముకల నోప్పుల వంటి వ్యాధుల గుర్తించేందుకు వైద్య పరీక్షలు చేపట్టి, అవసరమైన మందులు అందించాలన్నారు. ఇందుకు ఆశావర్కర్లు, ఎఎన్ఎంలు కీలక పాత్ర పోషించాలన్నారు.స్టషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి ఈ సంవత్సరంలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తామన్నారు.అలాగే స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో మరో 3 ప్రైమరీ హెల్త్ కేంద్రాల ఉపయోగం ఎంతగానో ఉందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యక్రమాన్ని చేపట్టిందని, ఇందులో స్థానిక ప్రజాప్రతినిధులు భాగస్వాము చేస్తే మరింత మంచి ఫలితాలు సాధించుటకు అవకాశం ఉంటుందన్నారు.ప్రజలందరు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాన శాసన సభ్యులు కోరారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో తప్పని సరిగా స్థానిక ప్రజాప్రతినిధుల ను భాగస్వాము చేయాలన్నారు. ఇందుకు మందుగానే వారికి షెడ్యూల్డ్ ను అందించాలన్నారు.ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక (99) రోజుల కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు అదిక సంఖ్యలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులకు వైద్యం కోసం వచ్చే పెషంట్లను అవసరమైన పరీక్షలు నిర్వహించాలన్నారు. స్థానికంగా వీలు కాని పక్షంలో పెద్ద ఆసుపత్రులకు రెఫరల్ చేయాలన్నారు.అలాగే రోజువారిగా నిర్దేశించి లక్ష్యాలను సాధించుటకు ఆశావర్కర్లు స్థానికుల సహకారం తీసుకోవాలన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. అంతకుముందు కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం ఆసుపత్రిలోని ప్రసూతి వార్డు, దంతపరీక్షల గది, జనరల్ వార్డు, డ్రగ్స్ మొయిన్ స్టోర్, చిన్న పిల్లల వార్డుల పరిసరాలను డిసిపి , జిల్లా కలెక్టర్ తో కలిసి శాసన సభ్యులు కలియ తిరిగి పరిశీలించారు.అలాగే పెషెంట్ల రిజిష్టర్ చేయు పద్దతి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి, గోపిరామ్, డిపిహెచ్ ఎస్, డా. నరేందర్ శర్మ, వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ శివకుమార్, స్థానిక సర్పంచ్ లావణ్య, మండలంలోని సర్పంచులు, వివిధ శాఖల జిల్లా అధికారులు,డాక్టర్లు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తడి పొడి చెత్తలను వేరువేరుగా అందించాలి



సూర్యాపేట మార్చి 06:(విజన్ ఆంధ్ర)తడి పొడి చెత్తలను వేరుచేసి మున్సిపల్ కార్మికులకు ప్రజలు అందించాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత,మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి కోరారు.శు క్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 42వ వార్డు ఇందిర పార్కు వద్ద ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రతి ఇంట్లో రెండు రకాల తడి పొడి చెత్తను తప్పనిసరిగా వేరు చేస్తేనే దాన్ని మళ్లీ ఉ పయోగంలోకి తెచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వెయ్యకుండా వర్మి కంపోస్టులను వినియోగించుకోవాలని అన్నారు. చెత్తను డ్రైనేజీ,మురికి కాలువ,బహిరంగ ప్రదేశాల్లో పడేయడం వల్ల దోమలు పెరిగి ప్రజలు రోగాల బారిన పడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా,కౌన్సిలర్ అంగిరేకుల నాగార్జున,శానిటేషన్ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,వార్డు ఆఫీసర్ సాయి ప్రణతి,వార్డు జవాన్ కొండేటి వెంకన్న, ఉప్పల శ్రీనివాస్,శంకర్, మునిసిపల్ కార్మికులు వల్దాస్ చెన్నయ్య, వీరయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ను విజయవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్**



సూర్యాపేట మార్చి 06:(విజన్ ఆంధ్ర)సూర్యాపేట మున్సిపాలిటీ లో జరిగిన కార్యక్రమం లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్యాపేట మున్సిపాలిటీ లో 99 రోజుల పాటు వివిద ప్రభుత్వ శాఖ ల సహకారంతో ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలు నిర్వహించాలని అ అధికారులకు సూచించారు.99 రోజుల ప్రోగ్రామ్ లో శానిటేషన్, రోడ్డు భద్రత, భవన నిర్మాణాల అనుమతులు, విద్య, పిల్లల భద్రత, వ్యవసాయం, మహిళా భద్రత, మహిళ ఆర్ధిక వికాసం, పిల్లల భద్రత, డ్రగ్స్ నిర్మూలన వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలని అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది మాట్లాడుతూ మున్సిపాలిటీ ఆద్వర్యంలో ప్రభుత్వ సూచనల ప్రకారం ప్రజా పాలన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు చెప్పారు. మున్సిపల్ కమీషనర్ హన్మమంతరెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమాల నిర్వహణ కౌన్సిలర్ లు, వార్డు సిబ్బంది సహకారం తో నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫి వుల్లా, ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, వార్డు కౌన్సిలర్ లు, మున్సిపల్ ఇ ఇ కిరణ, ఎస్ ఐ సారగండ్ల శ్రీనివాస్, టిపివొ సోమయ్య, జూనియర్ అసిస్టెంట్ లు గౌసుద్దిన్, ఎస్ ఎస్ ఆర్ ప్రసాద్, యాదగిరి , మెప్మా ఇంఛార్జ్ శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత అంబలి పంపిణి



నారాయణపేట మార్చి 6 (విజన్ ఆంధ్ర) వేసవి కాలం సందర్భంగా పట్టణంలో ని చౌక్ బజార్ లో టి కొట్టు తో అంజి అనే యువకుడు జీవనాదారం కొనసాగిస్తున్నాడు వేసవికాలం ప్రారంభం తో తన సంపాదనలో కొంత ప్రజల వేసవి తపాన్ని తీర్చాలానే సంకల్పం తో శు క్రవారం తన సొంత ఖర్చులతో తైద అంబలిని ప్రజలకు పంపిణి చేసే కార్యక్రమాన్ని ప్రారంభించాడు దీంతో మానవత దృపదం చాటుకున్నరు పలువురు తైదా అంబలిని సేవించి కృతజ్ఞతలుతెలిపి అభినందించారు

# మహిళలకు అవకాశాన్ని ఇవ్వండి సమాజ అభివృద్ధిని పొందండి

**తెలంగాణ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మరియు శ సంక్షేమ శాఖ మాత్యులు ధన సూరి సీతక్క**

నిజామాబాద్ మార్చ్ 06:( విజన్ ఆంధ్ర ) మహిళలకు అవకాశాలు ఇవ్వటం ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడతామని తెలంగాణ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసురి సీతక్క అన్నారు. శుక్రవారం నాడు స్థానిక విజయలక్ష్మి గార్డెన్లో ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా లినిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్‌లి ఆధ్వర్యంలో మహిళా సాధికారతకు అవగాహన సదస్సును నిర్వహించారు. ముందుగా ముఖ్య అతిథులతో జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం వందేమాతర గీతాన్ని ఆలపించి సభను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లిజిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు సీతక్కలి పాల్గొని మాట్లాడుతూ 1911లో కమ్యూనిస్టు నాయకురాలు జంక్షన్ అన్నగారి ఉన్న మహిళల అసమానత్వాన్ని నివారించుటకు పోరాటం చేశారు. దాన్ని పురస్కరించుకొని మార్చి 8ని అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా నిర్వహించుకోవడం జరిగింది. ప్రతి సంవత్సరం ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందనీ అందులో భాగంగా 2026 సంవత్సరానికి గాను "గివ్ టు గైన్" అన్న నినాదాన్ని తీసుకోవడం జరిగిందని అన్నారు. మహిళలకు సమాన అవకాశాలను ఇచ్చినట్లయితే వారి నుండి సమాజ అభివృద్ధికి ఎంతో పొందుతామని




అర్ధాన్నిస్తుందని దానికి అనుగుణంగానే ఐక్యరాజ్యసమితి ఇచ్చిన పిలుపుమేరకు మనందరం మహిళలకు ఆ అవకాశాలను ఇవ్వటమే కాకుండా వారికి బాసట గా నిలుద్దాము అని అన్నారు. మహిళా సాధికారత సాధించడంలో లింగ విభేదాన్ని విడనాడాలని , గివ్ టు గైన్ అన్న నినాదాన్ని సార్థకత చేసుకుంటూ సమాజంలోని ప్రతి ఒక్కరూ మహిళా సాధికారతకు పాటుపడదామని పిలుపునిచ్చారు.చదువు, క్రమశిక్షణతో మనం మనంగా నిరూపించుకోవాలని అది చదివైనా, పని అయినా ఏ రంగంలోనైనా మనంగా నిరూపించబడాలని అన్నారు. ఓటమి అనేది విజయానికి నాంది అన్న నానుడిని ఆదర్శంగా తీసుకోవాలని అబ్రహం లింకన్, మదర్ తెరిసా, మేరీకాన్ లాంటి ఆదర్శవంతమైన వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని మన అభివృద్ధికి అడుగులు వేయాలని అన్నారు. నేడు మహిళా సాధికారతకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా అనేకమందికి జీరో వడ్డీ రూపేనా రుణాల అందిస్తూనే అనేక మందిని గొప్ప వ్యాపారవేత్తలుగా కోటి మందిని మహిళా వ్యాపారవేత్తలుగా చేయటమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు అంతేకాకుండా రాష్ట్రంలో 15 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు మహిళా సంఘాలలో సభ్యత్వాలను కల్పించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు కి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.ఈ సందర్భంగా లినిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ చైర్మన్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్యలి మాట్లాడుతూ సమాజంలోని మహిళల విజయాలను యువతగా మీకు పరిచయం చేయాలన్న లక్ష్యంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా చైతన్యవంతమైన యువతకి అందించాలని లక్ష్యంతో సమాజంలోని చీడపీడలైన డ్రగ్స్ వంటి మహమ్మారిపై అవగాహన కల్పించాలని నేటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు నిజామాబాదు వ్యవసాయ ఆధారిత జిల్లాగా వ్యవసాయము వాణిజ్యము వైద్య పరంగా జిల్లాపై చుట్టుపక్కల ఉన్న జిల్లాలు ఆధారపడి ఉన్నాయని అలాంటి పరిస్థితుల్లో భద్రత కల్పించాలని ఆ భద్రత లో భాగంగా భద్రత , ట్రాఫిక్ భద్రత , సైబర్ భద్రత తదితర విషయాలపై యువతకు అవగాహన కల్పించి చైతన్యవంతులుగా చేయటమే నేటి కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ , అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా , రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి , నిజామాబాద్ మేయర్ కె.ఉమారాణి, నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ కన్వీనర్ డిసిపి(అడ్మిన్ ) జి. బస్వా రెడ్డి , ట్రెజరర్ కే.సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కవిత రెడ్డి , ఎన్.ఎస్.సి సభ్యులు కాకతీయ కాలేజ్ రజినీకాంత్ , కామారెడ్డి ఏసిపి చైతన్య రెడ్డి , కామారెడ్డి డి.ఎఫ్.ఓ నిఖీత , నుడా చైర్మన్ కేశ వేణు, వివిధ కళాశాలకు చెందిన విద్యార్థిని లు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగాన్ని అంతం చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయి

**రాష్ట్ర వార్షిక బడ్జెట్లో యువజన రంగానికి అధిక నిధులు,జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి**
**ఏ ఐ వై ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా**

జూలూరుపాడు మార్చి 7 (విజన్ ఆంధ్ర) నిరుద్యోగాన్ని అంతం చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యారని అఖిల భారత యువజన సమాఖ్య(ఏ ఐ వై ఎఫ్) జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం వల్ల తీవ్ర ఆందోళన వ్యక్తమవుతుందన్నారు. అటు ప్రభుత్వ రంగం నుండి కొత్త ఉద్యోగ ప్రకటనలు తక్కువగా రావడం, ఇటు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కోల్పోవడం, ఈ రెండు కలసి ఒక కుంభమేళం లాగా నిరుద్యోగాన్ని పెంచిపెడుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ నియామక ప్రక్రియలు చాలా నెమ్మదిగా జరగడం, గ్రూప్ పరీక్షల ప్రకటనలు సంవత్సరాల తరబడి అలస్యం అవుతుండగా, నియామకాల్లో తారతమ్యాలు, కోర్టుల స్టేలు, రాజకీయ ప్రతిస్పందనలు మరింత కల్లోలం సృష్టిస్తున్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో యువత తమ జీవిత భద్రతపై ఆశను కోల్పోతున్నారన్నారు. రాబోయే 10-20ఏళ్లలో మనం తీవ్ర సంక్షోభాన్ని, సామాజిక అసమతుల్యతను ఎదుర్కొవల్సి వస్తుందని. దీనికి పరిష్కార మార్గాలు ఉన్నప్పటికీ, వాటిని అమలు చేయాలన్న చొరవ పాలకుల నుండి కనిపించడం లేదన్నారు. ఉద్యోగ నియామక ప్రక్రియలు వేగవంతం చేయాలని, ఖాళీలను నిబంధనలతో నింపాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే అని అన్నారు. నిరుద్యోగ యువతకు నిరంతరం ధైర్యం ఇచ్చేవిధంగా ప్రభుత్వ రంగం ముందుకు రావాలని,. నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఆర్థిక మద్దతు లేదా స్వయం ఉపాధి యోజనాల ద్వారా భరోసా కల్పించాలన్నారు. నవతరానికి సామాజిక భద్రత, పెన్షన్, ఆరోగ్యబీమా, విద్యా సహాయం వంటి రంగాల్లో యువతకు మద్దతు ఇవ్వడం ద్వారా వారి భవిష్యత్తుపై నమ్మకాన్ని పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై వున్నదని అన్నారు. ఈ మార్గాల్లో చర్యలు తీసుకోకపోతే రేపటి సమాజం ఘోరసంక్షోభాన్ని ఎదుర్కొవలసి వస్తుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్రమోదీ ప్రభుత్వం గడిచిన 12ఏండ్ల కాలంలో బడా కార్పొరేట్ లకు 15లక్షల కోట్ల రూపాయల దేశ సంపదను అక్రమంగా దోచి పెట్టిన నీచ చరిత్రను మూటగట్టుకున్నారని వారు ధ్వజమెత్తారు. గతంలో బడా కార్పొరేట్ శక్తులు ప్రభుత్వం కు 37శాతం పన్ను కడితే, ఈ బీజేపీ హయాంలో దానిని 16శాతానికి తగ్గించారని, దీని కారణంగా దేశ సంపదకు 9లక్షల కోట్ల రూపాయలు నష్టం వాటిల్లిందని ఆరోపించారు.బడా కుబేరులకు యథేచ్ఛగా రాయితీలు ప్రకటించి, కార్పొరేట్ సంస్థల ఊడిగం చేస్తున్నారని ధ్వజమెత్తారు అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది నిరుద్యోగ యువత ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తుండ గా, రాష్ట్ర ప్రభుత్వం మరియు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీ జీ పీ ఎస్ సీ ) ఇప్పటికీ సంపూర్ణ జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోవడం తీవ్ర అన్యాయం అని, ప్రభుత్వ శాఖల్లో లక్షల సంఖ్య లో పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ, వాటి భర్తీ కి సంబంధించి స్పష్టమైన కాల పట్టిక ఇవ్వకపోవడం వల్ల యువత లో అయోమయం, ఆందోళన పెరుగుతోందని, ఇది కేవలం పరిపాలనా వైఫల్యం అని, ఈ నెలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న వార్షిక బడ్జెట్లో యువజన రంగానికి అధిక నిధులు కేటాయించాలని, జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయాలని,రాజీవ్ యువ వికాస పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో సత్తా చాటండి



ఊట్కూర్, మార్చి 6 ( విజన్ ఆంధ్ర) జిల్లాస్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో సత్తా చాటి గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని ఊట్కూర్ జిల్లా పరిషత్తు బాలికల ఉన్నత పాఠశాల జిహెచ్ఎం కుసుమ సూచించారు. శుక్రవారం ఊట్కూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు తరలి వెళ్లడంతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నెల 6న ఉ మ్మడి జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 14 సాఫ్ట్ బాల్ పోటీలకు తమ పాఠశాలకు చెందినవిద్యార్థి వెంకటేష్, విష్ణు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ నెల 7 నుండి 9 వరకు మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు గ్రామంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటున్నట్లు వివరించారు. విద్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు తరలి వెళ్లడంతో సర్పంచ్ ఎం. రేణుక భరత్, ఉప సర్పంచ్ రమేష్ తో పాటు పాఠశాల పిడి సాయినాథ్ అభినందించారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభా చాటి పుట్టిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.రాష్ట్రస్థాయి పోటీలకు వెళుతున్న విద్యార్థులను అభినందిస్తున్న జిహెచ్ఎం.పిడి.

## చిన్నారులకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలి

సూర్యాపేట మార్చి 06:(విజన్ ఆంధ్ర)శ్రీ చిన్నారి హాస్పిటల్ కు వచ్చే పిల్లలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో 44వ వార్డు విద్యానగర్ లో శ్రీ చిన్నారి పిల్లల హాస్పిటల్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణ ప్రజలు హైదరాబాద్ విజయవాడ వంటి నగరాలకు వెళ్లకుండా సూర్యాపేట లో శ్రీ చిన్నారి పిల్లల హాస్పిటల్ ప్రారంభించడం అభినందనీయమన్నారు. నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ ప్రైవేట్ ఆసుపత్రిని అందుబాటులోకి తెచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. అప్పుడే పుట్టిన పిల్లలకు ఎన్ఐసీయూ(నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్) చికిత్స తో పాటు,నెలల తర్వాత పిల్లలకు పిఐసియు (పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్)లో అత్యాధునిక చికిత్సలను అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 44 వ వార్డు కౌన్సిలర్ గుణగంటి హేమ సతీష్, మున్సిపల్ కౌన్సిలర్ నాగుల వాసు, కొండపల్లి దిలిప్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్,డాక్టర్ వినోద్,హాస్పటల్ యాజమాన్యం గుండగాని సురేష్, పట్టణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దెబోయిన శ్రీనివాస్, నారాయణ ప్రవీణ్ రెడ్డి, నాగేల్లి అరుణ్, 44 వ వార్డు ప్రముఖులు బంధు వీరయ్య,బంధు శ్రీధర్,రాజా రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక

## 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక..

### కార్యక్రమాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్..




జగిత్యాల జిల్లా ప్రతినిధి, మార్చ్6 (విజన్ ఆంధ్ర)"ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక" లో భాగంగా రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని శుక్రవారం జగిత్యాలలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను విజయవంతంగా అమలు చేయాలని ప్రతిజ్ఞ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ముఖ్యంగా పట్టణ పరిశుభ్రత అంశంపై చర్చించారు. పట్టణంలో పరిశుభ్రతను మెరుగుపరచి, ప్రజలకు శుభ్రమైన వాతావరణాన్ని అందించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అలాగే 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అధికారులు వార్డుల్లో తిరిగి డ్రైనేజీ వ్యవస్థ, నల్లా నీటి సరఫరా పరిస్థితులను పరిశీలించారు. అలాగే వార్డుల్లో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను కూడా పరిశీలించి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని చేపట్టిన ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పట్టణాల్లో పారిశుధ్యం, తాగునీరు, డ్రైనేజీ, గృహ నిర్మాణం వంటి ముఖ్యమైన సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరించనున్నట్లు తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, ప్రజలు కూడా అధికారులతో కలిసి పరిశుభ్రత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను సమన్వయంతో అమలు చేసి జగిత్యాల పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రజా పాలన ' ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచడం, అభివృద్ధి పనులను వేగవంతం చేయడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రత్యేకంగా పట్టణాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచడం, డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా నిర్వహించడం, కార్యాలయాల పరిశుభ్రత, పన్నుల వసూళ్లు, ఫైళ్ల క్లియరెన్స్,తాగునీటి సరఫరాను నిరంతరం అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను వార్డుల సందర్శన ద్వారా గుర్తించి తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అలాగే నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారులకు త్వరగా అందేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రతి శాఖ సమర్థవంతంగా పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ స్పందన, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమీక్ష సమావేశంలో పాల్గొన్న మెదక్ జిల్లా ఇంచార్జ్ గడ్డం వివేక్ వెంకటస్వామి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి 06 మార్చిశుక్రవారం మెదక్ జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధ్యక్షతన జరిగిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాఖ మంత్రి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహణపై తగు ఆదేశాలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట, సంగారెడ్డి కలెక్టర్లు కే. హైమావతి, ప్రవీణ్యా లు, ఎంపీలు మాధవనేని రఘునందన్ రావు, సురేష్ షెట్కర్ ,శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, సంజీవ రెడ్డి, ఏంఎల్ సి అంజిరెడ్డి , టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణలో ఉమ్మడి మెదక్ జిల్లా మొదటి స్థానంలో ఉండేలా ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఘనంగా నిర్వహించాలని అన్నారు. ప్రజలతో మమేకమై వారితో కలిసి పనిచేసి నప్పుడే సమస్యలు తెలుసుకునిపరిష్కరించేందుకు అవకాశం ఉందని సీఎం భావించి ఈ కార్యక్రమంను తీసుకొచ్చారని దీన్ని అమలుచ్చేసే భాధ్యత అధికారులదే అన్నారు. వేసవికాలంలో త్రాగునీరు సమస్యరాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని అవసరమైన ప్రాంతాలలో బోర్ల రిపేర్లు, ప్రత్యామ్నాయ తాగునీరు సరఫరాకు ప్రతిపదనలు పంపాలన్నారు. అసెంబ్లీలో చర్చించి త్రాగునీరు సమస్య రాకుండా కావలసిన తాత్కాలిక పనుల కోసంఅనుమతులు తీసుకుంటాను అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రాణాళిక కార్యక్రమంలో భాగంగా 10 థీమ్స్ లలో రూపొందించిన కార్యక్రమాలను ఆయా శాఖల ద్వారా పకడ్బందీగా నిర్వహించాలని వాటితో పాటు 99 రోజుల ప్రణాళికను అన్ని శాఖలచే నిర్వహించాలని సూచించారు. నంగునూరు మండలం నర్మెట్టలో ఆయిల్ ఫెడ్ వారు నిర్మించినఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీనీ ప్రారంభించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రారంభించేలా చర్యలుతీసుకుంటానన్నారు. రెసిడెన్సియల్ స్కూల్లలో త్రాగునీరు సమస్య తలెత్తకుండా చూడాలని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు కాలుష్య నియంత్రణ చర్యలు తీసుకునేలా వారిని మానిటర్ చెయ్యాలన్నారు. గుమ్మడిదలలో ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, సోలార్ విద్యుత్తు సౌకర్యాన్ని కల్పించే సూర్య ఘర్ యోజన పథకం పై రివ్యూ చెయ్యాలన్నారు. ఏటిసిలు త్వరగా నిర్మాణం అయ్యేలా టిజీఐఐసి చర్యలు తీసుకోవలని సూచించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో 6 గ్యారంటీలు ప్రజలకు పూర్తిగా అందేలా చూడాలని, నిర్మాణంలో ఉన్నఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులచే గృహప్రవేశాలు చేయించాలని అన్నారు. మన దేశ అవసరాలకు మించి వరి పంట దేశంలో పండుతుందని రైతులు లబ్ధి పొందేలా 30% పంట మార్పిడిచేయించాలన్నారు. అధిక ఆదాయాన్ని సమకూర్చే ఆయిల్ ఫామ్ తోటల పెంపకానప్రోత్సహించాలన్నారు. విద్యా, వైద్యం చాలా ముఖ్యమని పేద ప్రజలకు నాణ్యమైన విద్యా, వైద్య సేవలాందించాలన్నారు. రేషన్ కార్డ్స్, డిజిటల్ హెల్త్ కార్డ్స్ అర్హత ఉన్న పేదలందరికీ అందేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కే. హైమావతి మాట్లాడుతూ.. అధికారులతో పాటు ప్రజలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిశీలించేందుకు ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమాన్ని ప్రణాళిక బద్దంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఇప్పటికే గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి కార్యక్రమాల నిర్వహణపై జిల్లా, మండల స్థాయి అధికారులకు అవగాహన కల్పించడంజరిగిందన్నారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా శాఖల వారీగా 10 వివిధ థీమ్ లతో 99 రోజుల కార్యక్రమం రూపొందించామని తెలిపారు. ఏప్రిల్ 2న గ్రామ స్థాయిలో గ్రామ సభల నిర్వహణ, ఏప్రిల్ 16న మండల స్థాయిలో కార్యక్రమం, మే 2న నియోజకవర్గ స్థాయి కార్యక్రమం, మే 22న జిల్లా స్థాయిలో కార్యక్రమం, జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుక నిర్వహిస్తామని తెలిపారు. 99 రోజుల్లో శాఖల వారీగా ప్రజా ప్రతినిధులచే ప్రభుత్వం అభివృద్ధి పనుల శంకుస్థాపనలు,ప్రారంభోత్సవ చేస్తామని తెలిపారు. పంట మార్పిడి చేసుకోనేలా రైతులకు అవగాహన కల్పిస్తామని, జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగును పెంచేందుకు రైతులతో నిరంతరాయంగా అవగాహన సదస్సుల నిర్వహించడంతో పాటు ఖమ్మం జిల్లాలో ఆయిల్ ఫామ్ తోటలను పరిశీలించేందుకు ఏడు మండలాల నుండి రైతులను ఉచితంగా బస్సులను ఏర్పాటు చేసి తీసుకెళ్లడంజరిగిందన్నారు. గ్రామ సభల్లో ఆయా గ్రామాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందిన లబ్ధిదారుల జాబితా ప్రదర్శించడంతోపాటు వారితో అనుభవాలను పంచుకుంటామని తెలిపారు. జిల్లా ప్రజల ఆరోగ్య ప్రమాణాలు పెరిగేలా వైద్య సేవలను అందించడంతోపాటు గ్రామాల్లో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలను తీసుకుంటామని తెలిపారు. క్యాన్సర్ వ్యాధి భారి నుండి ప్రజలను రక్షించేందుకు ప్లాస్టిక్ వాడకకంను తగ్గించేందుకు అవగాహనకల్పిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెరిగేలా మరియు డ్రాప్ అవుట్స్ తగ్గేలా విద్యాకార్యక్రమాలు చేపడతామని, 174 స్కూల్లో నూతనంగా నిర్మించిన ప్రహరీ గోడలను, టాయిలెట్లను, నూతన నిర్మించిన 74 అంగన్వాడీ భవనాలనుప్రారంభిస్తామని తెలిపారు. జిల్లాలోని రహదారులపై గుర్తించిన 15 బ్లాక్ స్పాట్ల వద్ద రహదారి ప్రమాదాలు జరగకుండా అవసరమైన ఏర్పాటులను చేయడంతో పాటు బోర్డులను ఏర్పాటు చేసి వాహనదారులకు అవగాహన కల్పిస్తామని అన్నారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ..ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. దుబ్బాకలో ఆర్డీఓ కార్యాలయం ఏర్పాటు చెయ్యాలని, కొత్త మండలాల ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలునిర్మించాలన్నారు. ప్రతీ సంవత్సరం దేశవ్యాప్తంగా లక్షా 25 వేల మందిరోడ్డుప్రమాదాచనిపోతున్నారు. రవాణా శాఖ డ్రైవింగ్ లైషన్స్ ఇచ్చేటప్పుడు రోడ్డు భద్రత నియమాలపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. వివిధ నిర్మాణాలు, రహదారులు, పరిశ్రమలలో కాలుష్యాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని, ప్లాస్టిక్ వ్యర్థాల నుండి డీజిల్ ను తీసేందుకు ముందుకు వచ్చిన స్వచ్ఛంద సంస్థకు సిద్దిపేట పట్టణంలో అర ఎకరం స్థలం కేటాయించాలని, నంగునూరు మండలం నర్మెట్టలో ఆయిల్ ఫెడ్ వారు నిర్మించిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని రాష్ట్ర ముఖ్యమంత్రి చే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోసూచించఎంఎల్సి చిన్నమైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో డంపింగ్ యార్డుఏర్పాటుచేయాలని, గ్రామాలలో మల్టీపర్పస్ వర్కర్లను పెంచాలని, వాహన ప్రమాదాలు జరగకుండా వాహనాలు అధికంగా నడిచే ప్రాంతాల్లో అండర్ పాస్ నిర్మించాలని, అపోజిట్ లో వాహనాలు వెళ్లకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకువాలని, ఆయిల్ ఫామ్అధికంగా సాగు చేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు. ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో ఓపీ ఫీజులు వసూలు చేయకుండా చూడాలన్ఈ సమావేశంలో సిద్దిపేట జిల్లా నుండి జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అబ్దుల్ అమీద్, జిల్లా అటవీ శాఖ అధికారి పద్మజారాణి, సిపిఓ దశరథ్, అడిషనల్ డీసీపీ కుషాల్కర్, సిద్దిపేట ఆర్డీవో సదానందం, జడ్పీ సీఈఓ రమేష్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిఎం& హెచ్ఓ డాక్టర్ ధన్ రాజ్, జిల్లా ఉద్యానవన అధికారి సువర్ణ, డీఈఓ శ్రీనివాసరెడ్డి, డిపిఓ రవీందర్, ఇడి ఎస్సీ కార్పొరేషన్ విజయ్ భాస్కర్, జిల్లా సంక్షేమ అధికారి శారద, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి హమీద్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి రఫీక్, డిస్ట్రిక్ట్ ఇరిగేషన్ అధికారి నాగరాజు, పిడి హౌసింగ్ తదితరులు పాల్గొన్నారు.




## ముత్యంపల్లి రైతు వేదికలో అవగాహన కార్యక్రమం



బెల్లంపల్లి, మార్చి 6:విజన్ ఆంధ్ర కాసిపేట మండలం ముత్యంపల్లి రైతు వేదికలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంటల దిగుబడులు పెంచే మార్గాలు, భూమి సారాన్ని కాపాడుకునే విధానాలపై అధికారులు వివరించారు. అనుమతి లేని హెచ్‌టీ పత్తి విత్తనాల సాగు రైతులకు నష్టాలను కలిగించే ప్రమాదం ఉందని అధికారులు తెలిపారు. కలుపు మందుల అధిక వినియోగం వల్ల భూమి సారం తగ్గిపోవడం, పంటల దిగుబడులు పడిపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయని చెప్పారు. అందువల్ల రైతులు ప్రభుత్వ అనుమతి పొందిన విత్తనాలను మాత్రమే వినియోగించాలని సూచించారు. ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన యూరియా బుకింగ్ యాప్ వినియోగంపై కూడా రైతులకు అవగాహన కల్పించారు. ఈ యాప్ ద్వారా ముందుగానే యూరియాను బుక్ చేసుకోవడం ద్వారా ఎరువుల కొరత సమస్యను అధిగమించవచ్చని తెలిపారు. పంటల దిగుబడులు పెంచడానికి పంట మార్పిడి విధానం ఎంతో అవసరమని అధికారులు పేర్కొన్నారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించేందుకు నానో యూరియా, నానో డి.ఏ.పీ వినియోగం ప్రయోజనకరమని చెప్పారు. రైతుల ఆదాయం పెంచేందుకు సమగ్ర వ్యవసాయం (ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్)ను ప్రోత్సహించాలని, ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తి కోసం సేంద్రియ వ్యవసాయాన్ని అవలంబించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముత్యంపల్లి సర్పంచ్ చాకటి సుగుణ, ఆత్మ చైర్మన్ రౌతు సత్తయ్య, బెల్లంపల్లి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు వి. రాజా నరేందర్, మండల వ్యవసాయ అధికారులు ప్రభాకర్, సుష్మ, ఉ ద్యానవన అధికారి అర్చన, ఉప సర్పంచ్ మల్లెత్తుల సందీప్, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆత్మ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

## గిరిజన జాతీయ కమిషన్ నెంబర్ జాటోత్ కు జన్మదిన శుభాకాంక్షలు

### జాతీయ ఎస్ టి గిరిజన కమీషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ జన్మదిన వేడుక పురస్కరించుకొని కేక్ కట్ చేసిన జూలూరుపాడు బీజేపీ నాయకులు



జూలూరుపాడు మార్చి 7 (విజన్ ఆంధ్ర) జూలూరుపాడు మండల కేంద్రంలో జాతీయ ఎస్ టి గిరిజన కమీషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ జన్మదిన వేడుకను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించిన బీజేపీ మండల అధ్యక్షుడు భూక్యా రమేష్ ఈ సందర్భంగా వారి జన్మదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే వారు గిరిజనుల సంక్షేమానికి అభ్యున్నతికి చేస్తున్న కృషిని , గిరిజన గ్రామాలలో మౌలిక సదుపాయాలను ఎస్టి గిరిజన కమీషన్ ద్వారా నిరంతరం వారు చేస్తున్న కృషిని కొనియాడారు . ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నిమ్మటూరి రామారావు, ఉపాధ్యక్షుడు ధారావత్ బాలకిషన్ , యువమోర్చ అధ్యక్షుడు రాంబాబు , కార్యదర్శి బాబులాల్ , సోషల్ మీడియా కన్వీనర్ భుక్య చరణ్ , నరసింహారావు , కృష్ణంశెట్టి గోపాల్ రావు , నవీన్ గార్లు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం అధికారుల బాధ్యత

గద్వాల :ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు ఇతర కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం అధికారుల బాధ్యత అని ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహణకు సంబంధించి శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఐడిఓసి సమావేశ మందిరంలో ఐదు జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం 99 రోజులపాటు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు రూపొందించిన ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం చేసేందుకు అధికార యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలన్నారు. ప్రభుత్వం ప్రధానంగా 10 అంశాలను తీసుకొని ఈనెల ఆరవ తేదీ నుంచి జూన్ 12 వరకు షెడ్యూల్ ప్రకారం వివిధ దశల్లో ఆయా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు వివిధ సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రధానంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అభివృద్ధి కమిటీల సమావేశాలు, ఉపాధ్యాయుల రేషియో, తాగునీరు, మైనారిటీ సంక్షేమ శాఖ పథకాల అమలు, తదితర అంశాలన్నింటినీ పరిగణలోకి తీసుకొని పరిష్కరించడం జరుగుతుందన్నారు. నల్లమల ప్రాంతంలో అటవీ భూముల సమస్యల పరిష్కారానికి రెవిన్యూ, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చి 12వ తేదీన నిర్వహించే జిల్లా స్థాయి ప్రజాప్రతినిధుల శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వం ఏ పథకం ప్రవేశపెట్టినా ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా అర్హులైన వారందరికీ వాటిని అమలు చేసేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై ఇప్పటికే చేసిన పనులను పెద్ద ఎత్తున ప్రచారం జరిగేలా సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. గ్రామసభలు నిర్వహించేటప్పుడు ఇప్పటికే వివిధ శాఖలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వాటిని సకాలంలో పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 46 లక్షలకు పైగా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నారని, 99 రోజులపాటు నిర్వహించే ఆయా కార్యక్రమాల్లో వీరిని పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు. పది అంశాలపై నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాల్లో తాను తరచు పాల్గొనడానికి ఉ మ్మడి జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తానని తెలిపారు. ఆయా థీమ్ లకు సంబంధించి జిల్లా నోడల్ అధికారులు ప్రధాన బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి అధికారి బాధ్యతగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమాయత్తమైనట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. జిల్లా, మండల స్థాయిలో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఇప్పటికే సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. గ్రామ పంచాయితీ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు చేపట్టాల్సిన ఆయా కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించామన్నారు. ప్రభుత్వం ఈ రెండేళ్లలో అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆయా థీమ్ లకు సంబంధించి నోడల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చేపట్టే పనుల ఫోటోలు, ఇదివరకటి పరిస్థితి ఫోటోలు నోటీస్ చేయడం జరుగుతుందన్నారు. ఆయా శాఖల వారీగా వచ్చిన దరఖాస్తులకు సంబంధించి ఎప్పటికప్పుడు సంబంధిత శాఖల అధికారులు పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను, టీ షర్టులను అధికారులు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, మహబూబ్నగర్ శాసనసభ్యులు ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి, వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి, అచ్చంపేట శాసనసభ్యులు వంశీకృష్ణ, మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కోత్వాల్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి ఆయా జిల్లాల కలెక్టర్లు కుష్బూ గుప్తా, బాదావత్ సంతోష్, ఆదర్శ సురభి, అదనపు కలెక్టర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, ఆయా జిల్లాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంజేపీటీబీసీ, తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల స్కూల్‌లో వైద్య శిబిరం




బెల్లంపల్లి మార్చి 06 విజన్ ఆంధ్ర ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా బెల్లంపల్లిలోని ఎంజేపీటీబీసీ, తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ &బాలికల డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. సుధాకర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో విద్యార్థినులకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో వైద్య బృందం వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు . డా. మూర్తి (పెడియాట్రీషియన్), డా. కిరణ్ కుమారి (గైనకాలజిస్ట్), డా. సుచరిత (పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్), సత్తయ్య (సీహెచ్ఓ), శ్రీనివాస్ (హెచ్ఈఓ), డా. జుబైర్ హుస్సేన్, డా. శిరీష (ఆర్‌బీఎస్‌కే మెడికల్ ఆఫీసర్లు) పాల్గొని విద్యార్థినులకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించి అవసరమైన వైద్య సూచనలు అందజేసి, అవసరమైన మందులను కూడా పంపిణీ చేశారు. ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స అందించడంలో ఇటువంటి వైద్య శిబిరాలు కీలక పాత్ర పోషిస్తాయని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజేపీటీబీసీ స్కూల్ & కాలేజ్ ప్రిన్సిపల్ పి. రమాదేవి పాల్గొని వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థినుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. కాగా తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ కార్యక్రమానికి హాజరు కాలేదు.

## ముగిసిన కేర్ హాస్పిటల్స్ 'ప్రవరా-2026' సదస్సు

**-సురక్షిత వైద్య సేవలకై కేర్ హాస్పిటల్స్ 'ప్రవరా-2026**

**-ఆసుపత్రుల పరిపాలన, చట్టాల అమలుపై నిపుణుల చర్చ**




హైదరాబాద్, మార్చి 06 (విజన్ ఆంధ్ర) :కేర్ హాస్పిటల్స్ నిర్వహించిన రెండు రోజుల 'ప్రవరా ' 2026' గవర్నెన్స్, కంప్లయెన్స్ సమ్మిట్ శుక్రవారం ముగిసిందని కేర్ హాస్పిటల్స్ చీఫ్ సేల్స్, మార్కెటింగ్ ఆఫీసర్ శలభ్ డాంగ్ తెలిపారు. కేర్ హాస్పిటల్స్ వైస్ ప్రెసిడెంట్(క్వాలిటీ, ఆపరేషన్స్, ఈఎస్జీ) రాజీవ్ చౌరే తో కలసి ఆయన మాట్లాడుతూ హయత్ ప్లేస్‌లో జరిగిన ఈ సదస్సులో ఆసుపత్రుల పరిపాలన, చట్టపరమైన నిబంధనలు, రోగి భద్రత వంటి అంశాలపై ఆసుపత్రి నిర్వాహకులు, వైద్య నిపుణులు, న్యాయ నిపుణులు, క్వాలిటీ మరియు కంప్లయెన్స్ విభాగాల ప్రతినిధులు చర్చించారని చెప్పారు. సదస్సు రెండో రోజు కార్పొరేట్ కంప్లయెన్స్, మెడికో-లీగల్ కేసులు, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, ఆసుపత్రి భద్రత ప్రమాణాలు వంటి అంశాలపై నిపుణులు ప్రసంగించారని చెప్పారు. ఆసుపత్రుల్లో సమగ్ర పరిపాలన వ్యవస్థలు ఉండటం రోగుల భద్రతకు, వైద్య సేవల నాణ్యతకు ఎంతో అవసరమని వారు అభిప్రాయపడ్డారు. స్టాట్యూటరీ కంప్లయెన్స్ ఎక్సలెన్స్ అవార్డులు ప్రదానం చేయడంతోపాటు కేర్ హాస్పిటల్స్ నెట్‌వర్క్‌లో చట్టపరమైన నిబంధనలను సమర్థంగా అమలు చేస్తున్న విభాగాలు, బృందాలను గుర్తించి సత్కరించినట్లు తెలిపారు.

## డంపింగ్ యార్డ్ ఆకస్మిక తనిఖీ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 06 ( విజన్ ఆంధ్ర ) : డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి. శుక్రవారం ఉదయం వికారాబాద్ పట్టణ పరిధి గంగారం లో ఉన్న డంపింగ్ యార్డ్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యర్థాల నిర్వహణ విధానం, శుభ్రత, వ్యర్థాల వర్గీకరణ మరియు పారిశుధ్య చర్యలపై అధికారులతో మాట్లాడారు. డంపింగ్ యార్డ్‌లో చెత్తను సక్రమంగా వర్గీకరించి శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పర్యావరణానికి హాని కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెత్తను తడి, పొడి వ్యర్థాలుగా వేరు చేసి రీసైక్లింగ్ చర్యలను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతాల్లో శుభ్రతను కచ్చితంగా పాటించాలని, దుర్వాసన మరియు కాలుష్యాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పట్టణం లో 28 వ వార్డ్ ను సందర్శించి వార్డ్ సమస్య ల పై ఆరా తీశారు. ప్రతి ఇంటికి వెహికిల్ తిరిగి 100% తడి, పొడి చెత్త సేకరణ జరగాలని, వెహికిల్ లో జియో ట్యాగింగ్, సౌండ్ సిస్టం ఏర్పాటు చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థ లు అదనపు కలెక్టర్ సుధీర్,మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డి, వైస్ చైర్మన్ అర్ద సుధాకర్ రెడ్డి,మున్సిపల్ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నగరాన్ని ఐదేండ్లలో అద్భుతంగా తీర్చిదిద్దుతాం

**-- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 6 విజన్ ఆంధ్ర మహబూబ్ నగర్ కార్పొరేషన్ ను వచ్చే ఐదేళ్లలో అద్భుతంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం 31వ డివిజన్ గణేష్ నగర్‌లో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమం వివరాలను అధికారులకు, ప్రజలకు వివరించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 99 రోజుల పాటు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. మహబూబ్ నగరంలోని నగరపాలక సంస్థ పరిధిలో డివిజన్ లలో నగర అభివృద్ధి పనులకు త్వరలోనే శంకుస్థాపనలు ప్రారంభమవుతాయని తెలిపారు. నగరంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం గౌరవ ముఖ్యమంత్రి గారు రూ.220 కోట్లను మంజూరు చేశారని తెలిపారు. అలాగే నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు కోసం రూ.603 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. త్వరలో ప్రతి డివిజన్ అభివృద్ధి పనుల కోసం రూ.50 లక్షలు అందించనున్నట్లు వెల్లడించారు. అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను అందజేశారు. గణేష్ నగర్‌లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ పట్టణ మేయర్ గుమ్మాల మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి ,, మున్సిపల్ కమిషనర్ రామాంజనేయులు రెడ్డి, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలకు జిల్లా యంత్రాంగం, టిటిడి సమిష్టిగా సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి**

**ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామిబ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు**

**జేఈఓ వి. వీరబ్రహ్మం**




ఒంటిమిట్ట,మార్చి 06 (విజన్ ఆంధ్ర)ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామి ఆలయం లో జరగనున్న శ్రీ కోదండ రామ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీరామనవమి మరియు శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం సందర్భంగా అన్ని శాఖలు సమిష్టి గా సమన్వయం తో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులకు సూచించారు. గురువారం సాయంత్రం ఒంటిమిట్ట టిటిడి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి,టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం,జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ తదితర అధికారులతో కలిసి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో మార్చి 26న అంకురార్పణతో కార్యక్రమాలు ప్రారంభమై, మార్చి 27నధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు మొదలవుతాయని తెలిపారు. ఏప్రిల్ 1న జరిగే శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం లో గౌ. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పట్టు వస్త్రాల సమర్పణ జరగనుందని చెప్పారు. గౌ. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా పటిష్ట బందోబస్తు వ్యవస్థ, హెలిప్యాడ్, భక్తుల రద్దీ నేపథ్యంలో ప్రశాంతంగా స్వామివారి దర్శన భాగ్యం కలిగేందుకు వీలుగా పటిష్టమైన బ్యారికేడింగ్ వ్యవస్థ,భక్తులకు అన్నదానం, గ్యాలరీలలో తాగునీరు మజ్జిగ పంపిణీ, మీడియా కవరేజ్ నిమిత్తం లైవ్ స్ట్రీమింగ్, మెడికల్ క్యాంపు నిర్వహణ,గ్యాలరీ లలో అత్యవసర వైద్య సేవలు నిమిత్తం మెడికల్ సిబ్బంది ... ప్రతి శాఖ వారు చేపట్టవలసిన ఏర్పాట్లపై శాఖల వారీగా సమీక్షిస్తూ టీటీడీ అధికారులతో జిల్లా యంత్రాంగం సమన్వయం చేసుకొని బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అందరి సమిష్టిగా పని చేయాలన్నారు. టిటిడి జె ఈ ఓ వి.వీరబ్రహ్మం మాట్లాడుతూ, భక్తుల రద్దీ దృష్ట్యా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, గ్యాలరీలు, పార్కింగ్, పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్ వంటి ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని చలువ పందిళ్లు, తాగునీరు, మజ్జిగ, అన్నప్రసాదాలు, వైద్య సదుపాయాలు కల్పించాలని అధికారులకు ఆదేశించారు. అలాగే ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ, అంబులెన్స్ సేవలు, నిరంతర విద్యుత్ సరఫరా, పుష్పాలంకరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా యంత్రాంగం, టిటిడి అధికారులతో జిల్లా కలెక్టర్, టిటిడి జేఈవో శాఖల వారీగాసమీక్షనిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, డిఆర్ఓ విశ్వేశ్వర్ నాయుడు, రాజంపేట సబ్ కలెక్టర్ భావన,టిటిడి సీఈ సత్యనారాయణ, ఎస్ ఈలు శ్రీ మనోహరం, శ్రీ వేంకటేశ్వర్లు, డిప్యూటీ ఈవోలు శ్రీ రాజేంద్ర కుమార్, శ్రీ సెల్వం, శ్రీ శివప్రసాద్, అన్నప్రసాదం ప్రత్యేక అధికారి శ్రీ జి ఎల్ ఎన్ శాస్త్రి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

**... టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు**

**... రూరల్ ఎస్సై రాముడు**



నారాయణపేట( ప్రతినిధి) మార్చ్ 6 (విజన్ ఆంధ్ర) నారాయణపేట మండల పరిధిలోని సర్పంచులు, గ్రామ పెద్దలు, దేవాలయాల ఆర్గనైజర్స్‌తో నారాయణపేట టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు, రూరల్ ఎస్సై రాముడు పోలీస్ స్టేషన్లో ప్రత్యేక సమావేశం నిర్వహించి గ్రామాల్లో భద్రత పై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో శాంతి భద్రత పరిరక్షణలో సర్పంచులు, గ్రామ పెద్దలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు. గ్రామాల్లో భద్రతను బలోపేతం చేయడానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఇటీవల దేవాలయాల్లో జరుగుతున్న దొంగతనాల నేపథ్యంలో గ్రామాల్లోని దేవాలయాల వద్ద ప్రత్యేకంగా లాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చసుకోవాలని విలువైన ఆభరణాలు ఉంటే బ్యాంకు లాఖరులో ఉంచాలని ఉత్సవాల సమయంలో తీసుకోవాలని తెలిపారు. అలాగే గ్రామాలలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు గ్రామాలకు వచ్చినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే గ్రామాల్లో శాంతి భద్రత పరిరక్షణకు గ్రామ ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సర్పంచులు, గ్రామ పెద్దలు, దేవాలయాల నిర్వాహకులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలి

**జిల్లా ఎస్పీ డా. వినీత్**

**...మహిళ సాధికారతకు విద్యే మూలం.**

**...మహిళలకు కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లు పంపిణీ**



నారాయణపేట (ప్రతినిధి) మార్చ్ 6 (విజన్ ఆంధ్ర) అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణపేట జిల్లా కేంద్రంలోని శిల గార్డెన్‌లో ఓ యం ఐ ఎఫ్ (ఆపరేషన్ మెస్సి ఇండియా ఫౌండేషన్) ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ హాజరై మహిళలకు కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జోగిని వ్యవస్థ నుండి బయటపడిన మహిళలు, వారి పిల్లలు, బీద మరియు మధ్యతరగతి మహిళలు, ఒంటరి మహిళలు, తల్లిదండ్రులు లేని విద్యార్థులు వారికి స్వయం ఉపాధి పొందడం కోసం సహాయంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 10 సెంటర్లలో కుట్టు మిషన్ మరియు బ్యూటీ పార్లర్ ట్రైనింగ్ పొందిన సుమారు 300 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయగా, 30 మంది ఒకేషనల్ కోర్స్ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. అదేవిధంగా సంస్థలో పనిచేస్తున్న మహిళల్లో కొందరు గతంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచులు, వార్డ్ మెంబర్లుగా ఎన్నికై విజయం సాధించిన వారికి ఎస్పీ ప్రత్యేకంగా శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుకు సాగాలని తెలిపారు. ప్రపంచంలో పురుషులు ఎంతమంది ఉన్నారో దాదాపు అంతే సంఖ్యలో మహిళలు ఉన్నారని, అందరికీ సమాన హక్కులు ఉన్నాయని, -టిని సద్వినియోగం చేసుకుని జీవితంలో ఎదగాలని సూచించారు. మహిళలు ఉన్నతంగా ఎదగాలంటే చదువు అత్యంత ముఖ్యమని, ప్రతి మహిళ చదువుకుంటే వారి కుటుంబం మాత్రమే కాకుండా తరతరాల భవిష్యత్తు కూడా మెరుగుపడుతుందని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చెప్పినట్లుగా ప్రతి ఇంట్లో ఒక మహిళ చదువుకుంటే ఆ కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి గ్రామాల అభివృద్ధితోనే సాధ్యమని, గ్రామాల్లోని కుటుంబాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ లక్ష్మి పతి గౌడ్, అడిషనల్ పిపి సురేష్, ఓ ఎం ఐ ఎఫ్ స్టేట్ డైరెక్టర్ డా. బెరిల్ డిసౌజా, ప్రాజెక్టు మేనేజర్ ఏంజెలా దేవిస్, జిల్లా కోఆర్డినేటర్ ఆజమ్మ, జోష్, సి డబ్ల్యూ సి చైర్మన్ అశోక్ శ్యామల, యాదయ్య, కమల, సఖి సెంటర్ సభ్యులు క్రాంతి, కవిత, కౌన్సిలర్ మహేష్, మహిళలు పాల్గొన్నారు.

# SSC విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ

**హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో**



నర్మెట్ట, మార్చి06(విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా నర్మేట మండల పరిధిలో ఉన్న వెల్దండ, వెంకిర్యాల గ్రామంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 41 మంది విద్యార్థినీ విద్యార్థులకు దాతలు జు. అమృత, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ విద్యుత్ శాఖ వారి సహకారంతో ఎగ్జామ్ కిట్లులను పంపిణీ చేసినట్టు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమృత గతంలోనూ ఈ 2 స్కూళ్ళకి నోటుపుస్తకాలు, వార్షిక పరీక్ష ఫీజు అందజేశారు అని అదేవిధంగా ఇప్పుడు సైతం ఎగ్జామ్ కిట్లును పంపిణీ చేశారన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో 10వ్త చదువుతున్న విద్యార్థులకు చదువుకి కొంత చేయూతని అందించాము అని తెలిపారు. విద్యార్థులు కూడా పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో సాధించలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, వీరన్న ఉపాధ్యాయులు శ్రీనివాస్, లక్ష్మణ్, సిద్దులు,తిరుమల రెడ్డి , శామ్యూల్ ఆనంద్,మాధవి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రహదారులుసిసిరోడ్ల మరమ్మతులకుప్రాధాన్యత కల్పిస్తా



ఊట్కూర్, మార్చి 6 ( విజన్ ఆంధ్ర) ఎంపీ డీకే అరుణ సహకారంతో రహదారులు సీసీ రోడ్లు,డ్రైనేజీల ఏర్పాటుకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తానని పెద్దపోర్ల సర్పంచ్ బోయిన్ పల్లి కాశమ్మఅన్నారు. శుక్రవారం ఊట్కూర్ మండల పరిధిలోని పెద్దపోర్ల లో మొరం మట్టి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చైర్మన్ వెంకటయ్య ఇంటి నుండి గ్రామ వైకుంఠధామం వరకు మొరం రోడ్డు పనులు చేపడుతున్నట్లుతెలిపారు. గ్రామంలో నెలకొన్న వివిధ సమస్యలు దశలవారీగా పరిష్కరిస్తానని అన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిధులతో గ్రామ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఎంపీడీకే అరుణ తో ప్రత్యేక నిధులు తీసుకువచ్చి వివిధ సమస్యలు పరిష్కరిస్తానని గ్రామంలో ప్రధాన చౌరస్తా ల వద్ద హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తానన్నారు. వేసవికాలంలో గ్రామంలో తాగునీటి ఎద్దడి లేకుండా కృషి చేస్తాననిఅన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు వార్డ్ మెంబర్ బోయిన్పల్లి రమేష్, కృష్ణయ్య, డాక్టర్ వెంకటేష్, నరేష్ కుమార్ ,సంటి రవి, సత్యం అంజప్ప ,సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు. పెద్దపోర్ల లలో మొరం మట్టి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ కాశమ్మ.

## రేషన్ బియ్యం వాస్తవాలు...జాగ్రత్తలు...అవగాహన



ఖమ్మం, మార్చ్ 6 విజన్ ఆంధ్రారేషన్ బియ్యం తక్కువ ఇస్తున్నారా? డీలర్ మీతో దురుసుగా ప్రవర్తిస్తున్నారా?ప్రభుత్వం పేదల కోసం పంపే రేషన్ సరుకులు మీ హక్కు. డీలర్ మీకు చేసే 'సాయం' కాదు. ఒకవేళ డీలర్ అక్రమాలకు పాల్పడితే అతని లైసెన్స్ రద్దు చేయించే అధికారం మీకు ఉంది. వాస్తవాలు. జాతీయ ఆహార భద్రతా చట్టం (చీఖీూా): ఈ చట్టం ప్రకారం ప్రతి కార్డ్ హోల్డర్ నిర్ణీత పరిమాణంలో, నిర్ణీత ధరకే (లేదా ఉచితంగా) సరుకులు పొందే చట్టబద్ధమైన హక్కు కలిగి ఉంటారు. 100 గ్రాములు తక్కువ ఇచ్చినా అది నేరమే. షాపులో కచ్చితంగా ఎలక్ట్రానిక్ తూకం యంత్రం ఉండాలి మరియు అది మీకు కనిపించేలా ఉండాలి. 1. తూకం తనిఖీ: డీలర్ తూకం వేసినప్పుడు మీకు అనుమానం వస్తే, అక్కడే ఉన్న వేరే వస్తువుతో సరిచూసుకోమని అడగండి. డీలర్ నిరాకరిస్తే అది చట్టవిరుద్ధం. 2. టోల్ ఫ్రీ నంబర్ (1967): తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రేషన్ సమస్యల కోసం 1967 అనే టోల్ ఫ్రీ నంబర్ ఉంది. బియ్యం ఇవ్వకపోయినా లేదా లంచం అడిగినా వెంటనే ఈ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయండి. 3. తహసీల్దార్ కి ఫిర్యాదు: మీ మండల పరిధిలోని తహసీల్దార్ రేషన్ షాపులపై పర్యవేక్షణ అధికారి. వ్రాతపూర్వక ఫిర్యాదు ఇస్తే వారు షాపును తనిఖీ చేసి సీజ్ చేసే అవకాశం ఉంటుంది. 4. సోషల్ ఆడిట్: గ్రామ సభల్లో లేదా వార్డు మీటింగుల్లో రేషన్ షాపు పనితీరుపై నిలదీయండ డీలర్ ప్రవర్తన సరిగ్గా లేకపోతే సామూహికంగా సంతకాలు చేసి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయండి.

# వీకే కోల్ మైన్ బొగ్గు ఉత్పత్తి సింగరేణి కార్మికులతోనే జరగాలి ఏఐటీయూసీ డిమాండ్

కొత్తగూడెం బ్యూరో మార్చి 07 (విజన్ ఆంధ్ర)వీకే కోల్ మైన్‌లో బొగ్గు ఉత్పత్తి పూర్తిగా సింగరేణి కార్మికులతోనే జరగాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జునరావు, కేంద్ర కార్యదర్శి వంగా వెంకట్ సారథ్యంలో నాయకులు సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజును కలిసి మెమోరాండం అందజేశారు. గౌతంఖని ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్ట్ మూసివేత అనంతరం జీకే ఓసీ నుండి జేవీఆర్ ఓసీతో పాటు సత్తుపల్లి ఏరియాకు డిప్యూటేషన్‌పై పంపిన కార్మికులను వెంటనే తిరిగి వీకే సీ ఎం లో నియమించాలని కోరారు. అలాగే కోల్ క్రషర్లు, బొగ్గు రవాణా పనులు సింగరేణి సిబ్బందితోనే నిర్వహించాలని, వీకే సీ ఎం కు తగిన సిబ్బంది మరియు మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వీకే సీ ఎం ప్రైవేటీకరణ జరిగితే కొత్తగూడెం ప్రాంతంలో కార్మికుల సంఖ్య తగ్గి ప్రజానీకం, వ్యాపార వర్గాల జీవనోపాధిపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. డిప్యూటేషన్‌పై వెళ్లిన కార్మికులను తిరిగి వీకేసీ ఎం లో నియమించి కొత్తగూడెం ఏరియాను కాపాడాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ రాములు, సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ హుమాయిన్, వీకే సీ ఎం పిట్ సెక్రటరీ ఎంఆర్‌కే ప్రసాద్, ఏరియా స్టోర్స్ పిట్ సెక్రటరీ కమల్, వర్క్‌షాప్ పిట్ సెక్రటరీ మధుకృష్ణ రాజేశ్వరరావు, సాంబమూర్తి, బండారి మల్లయ్య, రమణ, సురేష్, సాయి పవన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం

### పేదల సొంతింటి కల ఇందిరమ్మ ప్రభుత్వంలో నెరవేరుతుంది

### నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 6 ( విజన్ ఆంధ్ర )శుక్రవారం గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ పరిధిలోని 16 వ డివిజన్ గరీబ్ నగర్ మరియు ధర్మారం గ్రామాలలో నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు శాలువాతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు.ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ....ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని,పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని,ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలి

### రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఆబ్కారీ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 06,(విజన్ ఆంధ్ర)ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికా కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఆబ్కారీ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గొడం నగేష్, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్.పి. అఖిల్ మహాజన్, శాసనసభ్యులు పాయల శంకర్, అనిల్ జాదవ్, వెడ్మ బొజ్జు ఇతర అధికారులతో కలిసి ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అటవీ శాఖ అధికారులు, అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు వరకు 99 రోజుల కార్యచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. గ్రామస్థాయి, మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి లలో కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న పైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్ అలైవ్, సంక్షేమం, పిల్లలు భద్రత, వ్యవసాయం, విద్య, యువత, మహిళలు, పర్యావరణం తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తి చేయాలని తెలిపారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పెండింగ్ ఫైళ్ళ క్లియరెన్స్, రెవెన్యూ మినహా 15 రోజుల కంటే ఎక్కువగా ఎటువంటి ఫైల్ పెండింగ్ ఉండకూడదని, ప్రతి కలెక్టరేట్, రెవెన్యూ, తహసిల్దార్ కార్యాలయాలలో ఫైళ్ళ క్లియరెన్స్ సంబంధిత రిజిస్టర్ నిర్వహించాలని,



ప్రభుత్వ పాఠశాలలలో, కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూభారతి పెండింగ్ దరఖాస్తుల వివరాలతో నివేదిక రూపొందించాలని, జిల్లాలో అసంపూర్తిగా ఉన్న భవనాల నిర్మాణల పురోగతిపై పూర్తి వివరాలతో నివేదిక తయారు చేయాలని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించి నివేదిక సమర్పించాలని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ల ఆధ్వర్యంలో మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల అసెస్మెంట్ పూర్తి చేయాలని తెలిపారు. వేసవి దృష్ట్యా త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, త్రాగునీటి పంపిణీ పై ప్రత్యేక దృష్టి సాధించాలని తెలిపారు. కలెక్టర్లు విద్య, ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అందరికీ అందేలా సక్రమంగా చర్యలు తీసుకోవాలని, పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలోని సిఎంఆర్ డెలివరీ బకాయిలు ఏప్రిల్ 30 నాటికి పూర్తి చేయాలని, గ్రామపంచాయతీ కార్యదర్శులు, గ్రామ పాలన అధికారులకు జిల్లా స్థాయిలో సమావేశం ఏర్పాటు చేసి సరైన మార్గదర్శకాలు అందించాలని తెలిపారు. జిల్లా వారిగా, శాఖల వారీగా పైన పేర్కొన్న అంశాలకు సంబంధించిన నివేదిక సిద్ధం చేసి ఉంచాలని, జిల్లా స్థాయిలో త్వరలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని సిద్ధంగా ఉండాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ 99 రోజులకు గాను ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శాఖల వారీగా ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని, శుక్రవారం నుంచి పారిశుధ్య ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, ఈ-ఆఫీస్ ద్వారా పెండింగ్ ఫైళ్ళ క్లియరెన్స్ చేయడం జరుగుతుందని, భూభారతిలో దరఖాస్తులు ఎక్కువగా వస్తున్నాయని, వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వివిధ స్థాయిలలో ఉన్న భవనాలు నిర్మాణ ప్రక్రియ పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. త్రాగునీటికి సంబంధించి నెలకొన్న చిన్న సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని, అమృత్ కి సంబంధించి పనులు త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇల్లు దశల వారీగా త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి సంబంధించి జిల్లాలోని ప్రభుత్వ శాఖల అధికారులకు సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేయడం జరిగిందని, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి భాస్కర్, జిల్లా అటవీశాఖ అధికారి శివ్ ఆశీష్ సింగ్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు సంక్షేమ పథకాలు అందజేయాలి

### జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 06 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ తెలిపారు. శుక్రవారం రంగారెడ్డి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన వివిధ శాఖల అధికారులకు ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శాసన మండలి చీఫ్ విప్ డాక్టర్ పి.మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్లు నారాయణ రెడ్డి, మను చౌదరి, దీపక్ తివారి, మల్కాజిగిరి, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ లు వినయ్ కుమార్ రెడ్డి, సృజన ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించి ప్రధాన అంశాలపై చర్చించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు మంచి పేరు వస్తుందని ఆయన తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు జవాబుదారి తనంతో పని చేయాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి ఐటీ, పరిశ్రమల వాణిజ్య శాఖ మంత్రి మాట్లాడుతూ.. రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 99 రోజుల పాటు చేపడుతున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో జవాబుదారీ తనంతో ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి తెలిపారు. 99 రోజుల పాటు చేపడుతున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ అందని వారిని గుర్తించి నిర్లక్షం వహించకుండా అమలు కాని అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి అధికారులకు సూచించారు. శాసనమండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... 99 రోజుల పాటు చేపట్టే ప్రజా పాలన - ప్రగతి



ప్రణాళికలో 10 అంశాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకుప్రజల వద్దకే అధికారులు వస్తున్నారన్నారు. ఇప్పటికీ రేషన్ కార్డులు, ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లను కేటాయించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన తెలిపారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6 హామీలను నెరవేర్చే దిశగా పని చేస్తామన్నారు. జిల్లాలోని 4 నియోజకవర్గాలకు నోడల్ అధికారులను నియమించడం జరిగిందని అన్నారు. ఎప్పటికప్పుడు జిల్లా స్థాయిలో అధికారులను సమన్వయం చేసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన అన్నారు. అనంతగిరి ఈకో పార్క్ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. హౌసింగ్ ద్వారా ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి ఎప్పటికప్పుడు చెల్లింపులు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీల్లో నీటి కొరత లేకుండా తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. జిల్లాలోని 106 గురుకుల పాఠశాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా, మండల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నాణ్యమైన భోజనాన్ని అందించే దిశగా పనిచేస్తామని ఆయన తెలిపారు.వఈ అవగాహన సమావేశంలో శాసన సభ్యులు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య, శంకరయ్య, వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డిలతో పాటు వివిధ శాఖల చైర్మన్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం 2కె రన్

### వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 06 ( విజన్ ఆంధ్ర ) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, 5వ థీమ్ అయిన "పిల్లల భద్రత డ్రగ్స్ కు అడ్డుకట్ట" అంశంపై కొడంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ స్థాయిలో 2కె రన్ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఈగ్ల్ టీం డైరెక్టర్ సందీప్ శ్యాండిల్య పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తూ మాదక ద్రవ్యాల రహిత తెలంగాణను నిర్మిద్దాం అనే నినాదాలతో యువత ముందుకు సాగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాల్సిన నేటి విద్యార్థులే రేపటి భారత పౌరులని, వారిని మాదకద్రవ్యాల మహమ్మారి నుండి కాపాడుకోవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, యువత తమ శక్తిని క్రీడలు, విద్య ఇతర నిర్మాణాత్మక కార్యక్రమాల వైపు మళ్లించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈగ్ల్ టీం విభాగాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఎక్కడైనా డ్రగ్స్ సరఫరా లేదా వినియోగం జరుగుతున్నట్లు సమాచారం ఉంటే భయపడకుండా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. డ్రగ్స్ వ్యాపారంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని, యువత భవిష్యత్తును కాపాడటమే పోలీస్ శాఖ, ఈగల్ టీమ్ ల ప్రధాన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. మహిళలు విద్య, ఉద్యోగం, క్రీడలు ఇతర రంగాల్లో రాణించి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ అవగాహన కార్యక్రమం



కేవలం కొడంగల్కే పరిమితం కాకుండా, వికారాబాద్ జిల్లాలోని 20 పోలీస్ స్టేషన్ల పరిధిలోని 76 గ్రామాలలో విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో అవగాహన ర్యాలీలు, సమావేశాలు, విద్యాసంస్థల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతలో డ్రగ్స్ పై చైతన్యం తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. డ్రగ్స్ నియంత్రణలో పోలీస్ ▪ ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం శ్రద్ధ వహించాలని, విద్యాసంస్థలు కూడా విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ నడుం బిగించి "డ్రగ్స్ రహిత తెలంగాణ" లక్ష్యంగా కలిసి పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈగ్ల్ టీం అదనపు ఎస్పీ కృష్ణ మూర్తి, జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, పరిగి డిఎస్పీ శ్రీనివాస్, డీటీసీ డిఎస్పీ శ్రీనివాసులు, ఎఆర్ డిఎస్పీ వీరేష్, కొడంగల్ ఎంఆర్ఓ రాంబాబు, ఎంపీడీఓ ఉష అరి , ఎంఈఓ రాం రెడ్డి , మునిసిపల్ ఛైర్మన్ ప్రశాంత్, మునిసిపల్ కమిషనర్ బలరాం నాయక్, ఈగిల్ టీం సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువజన సంఘాలు మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం



గద్వాల :ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల శుభ్రతకు ప్రాధాన్యత నిస్తే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు అన్నారు.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలలో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ఎర్రవల్లి మండలం బీచుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కొండపేట గ్రామంలో జరిగిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్ల పరిసరాల్లో మురుగునీరు నిలిస్తే దోమలు వృద్ధి చెంది అనారోగ్యాల బారిన పడాల్సి వస్తుందన్నారు. వానాకాలం ప్రారంభానికి ముందే నీళ్లు నిలిచే ప్రదేశాలను గుర్తించి సమస్యను పరిష్కరించాలన్నారు. మురుగు కాలవలతోపాటు రహదారులను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంకుడు గుంతలను నిర్మించుకుంటే మురుగు సమస్యకు పరిష్కారం లభించడమే కాక భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయన్నారు. పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్ ప్రత్యేక డ్రైవ్ కింద పరిష్కరించేందుకు సంబంధించిన శాఖల అధికారులు కార్యాచరణలతో ముందుకెళ్లాలని అన్నారు. మార్చి నెల ముగిసే లోగా ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వసూలు చేయాల్సిన పన్నులపై దృష్టి సారిస్తే ఆయా మున్సిపాలిటీలకు, గ్రామపంచాయతీలకు మంచి ఆదాయం సమకూరుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్వాడి కేంద్రం, ప్రభుత్వ పాఠశాల, పల్లె దవాఖాన పరిసరాలను గ్రామస్తులతో కలిసి అధికారులు శుభ్రం చేశారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని గ్రామ పంచాయతీలతో పాటు పట్టణాల్లో సైతం 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అధికారులు పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, మున్సిపల్ చైర్మన్ లు, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సింగరేణిలో మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు



కొత్తగూడెం బ్యూరో మార్చి 07 (విజన్ ఆంధ్ర)అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ప్రధాన కార్యాలయం లో ఉమెన్స్ సెల్ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు, అప్రెంటిస్లు మరియు మహిళా కాంట్రాక్ట్ కార్మికుల కోసం శుక్రవారం ఆటల పోటీలను నిర్వహించారు. కార్పొరేట్ ఏరియా పరిధిలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న మహిళా అధికారులు, ఉద్యోగులు ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి జీఎం (పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి. కిరణ్ కుమార్, జీఎం (పర్సనల్) ఈఈ & ఆర్సి ఏజీఎం మురళీధర రావు ముఖ్య అతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, ఈ పోటీలలో అధిక సంఖ్యలో మహిళా ఉద్యోగులు, కాంట్రాక్ట్ మహిళా ఉద్యోగులు పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు.ప్రతి సంవత్సరం సంస్థ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తూ మహిళలను ప్రోత్సహిస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాంబ్ ఇన్ సిటీ, పాసింగ్ బాల్, మ్యూజికల్ చైర్ వంటి ఆటల పోటీలను నిర్వహించారు. పోటీలలో విజేతలైన మహిళా ఉద్యోగులకు మార్చి 10న మధ్యాహ్నం 3 గంటలకు సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్డీ కాన్ఫరెన్స్ హాల్లో జరిగే మహిళా దినోత్సవ వేడుకలలో బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) కేసా నారాయణరావు, ఉమెన్స్ డే ఆర్గనైజర్లు బి. సుమలత, కే. రమ, డి. శారద, జీబీ అరుణకుమారి, బి. ప్రియాంక, ఏ. అరుణకుమారి, ఎం. సౌమ్య, టి. శాంతతో పాటు కార్పొరేట్ ఏరియా మహిళా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పరిశుద్ధ కార్మికులతో కలిసి చీపిరి పట్టిన, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మార్చ్ 0699 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పరిశుభ్రత కార్యక్రమాలకు చీపిరీ పట్టి శ్రీకారం చుట్టిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టిన మొదటి థీమ్ "పరిశుభ్రత" కార్యక్రమాన్ని కలెక్టరేట్ లో కలెక్టర్ చీపిరి పట్టి ప్రారంభించారు. ఐడీఓసి కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్వయంగా చీపిరి పట్టి అధికారులతో కలిసి పరిశుభ్రతకార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ."99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నేటి నుండి మార్చి 15వ తేదీ వరకు ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలునిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, ప్రజలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.పతి ప్రభుత్వ కార్యాలయంలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. కార్యాలయ పరిసరాలు, గదులు, రికార్డు గదులు పరిశుభ్రంగా ఉంచాలని, అలాగే కార్యాలయాల్లో ఉన్న పెండింగ్ ఫైల్స్ను త్వరితగతిన క్లియర్ చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలకు సంబంధించిన ఫైళ్లు ఎక్కువకాలం పెండింగ్లో ఉండకుండా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.మురికి నీరు నిల్వ ఉండే ప్రదేశాలను ముందుగానే గుర్తించి వాటిని శుభ్రం చేయాలని తెలిపారు. ఈ పది రోజుల ప్రత్యేక డ్రైవ్లో భాగంగా మురుగు కాలువలు, రహదారులు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరిశుభ్రత కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.పరిశుభ్రతతో పాటు పరిపాలనలో వేగం పెంచేందుకు ఫైల్స్ క్లియరెన్స్పై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని శాఖలు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది మరియు ప్రజలు కలిసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ పరిశుద్ధ కార్మికుల సేవలను అభినందిస్తూ, సమాజ ఆరోగ్య రక్షణలో వారి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూతమపరిసరాలనుపరిశుభ్రంగాఉంచుకోవాలని, పరిశుభ్రతపై సామూహిక బాధ్యతగా ముందుకు రావాలని సూచించారు.ఈకార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు రమేష్ కుమార్, శ్రీరాములు, అధికారులు, పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ నల్ల జెండాల ప్రదర్శన

### మాదిగలకు రాజ్యసభ సీటు ఇవ్వకుండా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

### భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీని రాజకీయ సమాధి చేస్తాం

### కనక ప్రమోద్ మాదిగ ఎం ఆర్ పి ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు

నిజామాబాద్ మార్చ్ 06: (విజన్ ఆంధ్ర)తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న మాదిగలకు రాజ్యసభలో ఒక సీటు కల్పించడంలో మోసం చేసినందుకు నిరసనగా నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నల్ల జెండాల ప్రదర్శన చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కనక ప్రమోద్ మాదిగ మాట్లాడుతూ " 2023 లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నిత్యం మాదిగలకు మోసం చేస్తూనే ఉందని తెలియచేయడం జరిగింది. 2024 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 3 ఎస్సీ రిజర్వుడు స్థానాలు ఉంటే ఒకటి అంటే ఒక్కటి కూడా మాదిగలకు ఇవ్వకుండా మోసం చేసింది. తెలంగాణ రాష్ట్రంలో 12% ఉన్న మాదిగలకు వర్గీకరణ చట్టం ప్రకారం 11% రావాల్సింది ఉండగా కూడా 9% ఇచ్చి మాదిగలను మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని తెలియచేయడం జరిగింది. ఆ సమయంలో కూడా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగలకు జనాభా ప్రకారం 11% రిజర్వేషన్లు కల్పించాలని పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారి నాయకత్వంలో నిరసన దీక్షలు చెయ్యడం జరిగిందని గుర్తు చెయ్యడం జరిగింది. పార్లమెంటులో ఇది వరకే 7 గురు రెడ్డి కులస్తులు ఉండగా కూడా రేవంత్ రెడ్డి గారు తన సొంత మిత్రుడైన వేం నరేందర్ రెడ్డి గారికి మళ్ళీ చోటు కల్పించడం అంటే ఇది ప్రజాపాలన కాదు రెడ్ల పాలన అని తెలుస్తుందని, కొంచెం కూడా సామాజిక న్యాయాన్ని పాటించకుండా రెడ్ల పాలనను కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా భూస్థాపితం చేస్తామని హెచ్చరించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మాదిగలను మోసం చేసినందుకు రేపటి నుంచి ఈ నెల 13 వరకు వివిధ రూపాలలో నిరసనలు తెలియచేస్తామని, సమాజంలో కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాన్ని ఎండగడుతామని హెచ్చరించడం జరిగింది.ఈ నిరసన కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు సరికేల పోశెట్టి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు గంధమల నాగభూష్ మాదిగ, ఎంఎంఎస్ జాతీయ నాయకులు యమున మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లాసింగారి భూమయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆకారం రమేష్ మాదిగ, ఎం ఆర్ పి ఎస్ టౌన్ అధ్యక్షుడు మహేష్ మాదిగ, మోహన్ మాదిగ, సత్యం మాదిగ, అనిల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# జనగణనలో అధునాతన సాంకేతిక, ఖచ్చితమైన డేటా అత్యంత కీలకం

## ప్రకృతి వ్యవసాయం ద్వారా వ్యయాన్ని తగ్గించుకోవచ్చు

### రైతు సాధికార సంస్థ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్



కడప, మార్చి 6 (విజన్ ఆంధ్ర) కడప జిల్లాలోని ఉటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం (ఖఎఖ) లో అగ్రికల్చర్ అండ్ రూరల్ ట్రాన్స్ఫర్మేషన్ అంశంపై నిర్వహించిన పోస్ట్ బడ్జెట్ వెబినార్ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యంగా ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్, విత్తన పెల్లెటైజేషన్ మరియు హాఫ్ మూన్ మోడల్ వంటి పద్ధతులను రైతులు అనుసరించడం వల్ల నేల సారం మెరుగుపడి పంటల పెరుగుదల బలంగా ఉండి మంచి దిగుబడులు సాధ్యమవుతాయని తెలిపారు. అలాగే నేల ఆధారంగా జీవన ఎరువులు మరియు జీవ ఉత్ప్రేరకాల వినియోగం ఎంతో అవసరమని, ఇవి నేలలో సూక్ష్మజీవుల సంఖ్యను పెంచి పంటలకు అవసరమైన పోషకాలను అందుబాటులోకి తీసుకువస్తాయని వివరించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా వ్యయాన్ని తగ్గించుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను కలిసిన కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 6 విజన్ ఆంధ్ర మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాని మహబూబ్నగర్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించారు. అదేవిధంగా జిల్లా ఇంచార్జిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ , రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియని కలిసి సన్మానించారు

## జిల్లా కలెక్టర్ ప్రిన్సిపల్ సెన్సెస్ అధికారి డా. శ్రీధర్ చెరుకూరి



కడప, మార్చి 6 (విజన్ ఆంధ్ర:) జనగణన సర్వే ప్రక్రియలో అధునాతన సాంకేతిక పరిజ్ఞాన వినియోగంతో పాటు. ఖచ్చితమైన, దోషరహిత డేటా సేకరించడం అత్యంత కీలకమని. అపుడే స్పష్టమైన అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన సాధ్యం అవుతుందని జిల్లా కలెక్టర్ & ప్రిన్సిపల్ సెన్సెస్ అధికారి డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సభా భవన్ లో భారత సెన్సస్ 2027 నిర్వహణకు సంబంధించి సర్వే నిర్వాహక అధికారులకు మూడు రోజుల పాటు నిర్వహించే జిల్లాస్థాయి శిక్షణా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ & ప్రిన్సిపల్ సెన్సెస్ అధికారి డా. శ్రీధర్ చెరుకూరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు జేసీ డా. నిధి మీనా, డిఎఫ్ఓ వినీత్ కుమార్, రాజంపేట సబ్ కలెక్టర్ భావన, సెన్సెస్ జాయింట్ డైరెక్టర్ డా. జగన్నాథ్ మజ్జి, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు హాజరయ్యారు 2027 నిర్వహణపై ఈ నెల 6వ తేదీ నుండి 8వ తేదీ వరకు మొదటి విడతగా హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సస్ లో భాగంగా జిల్లా, మున్సిపల్ కార్పొరేషన్ స్థాయిలో సెన్సస్ సర్వే నిర్వాహక అధికారులకు జాతీయ సెన్సెస్ విభాగ అధికారులతో శిక్షణ కార్యక్రమంప్రారంభించబడింది జిల్లా కలెక్టర్ & ప్రిన్సిపల్ సెన్సెస్ అధికారి డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ. సాంకేతిక ఆధారిత డేటా సేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డిజిటల్ సాంకేతికతల్లో సమాచార సేకరణ, డేటా ఎంట్రీలో ఖచ్చితత్వం, ఫీల్డ్ స్థాయి ధృవీకరణ ప్రక్రియలు వంటి వాటికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. ఆధునిక సాఫ్ట్వేర్ వ్యవస్థల వినియోగంతో పారదర్శకత, వేగం, విశ్వసనీయత పెరుగుతాయని నిపుణులు వివరించారు. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో సెన్సెస్ ఆఫ్ ఇండియా విభాగం నుండి ప్రత్యేక అధికారుల ద్వారా ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో నిర్వహించే జనగణన సర్వే నిర్వహణపై జిల్లా, మున్సిపల్, ఛార్జ్ లెవెల్ సెన్సెన్ సర్వే నిర్వాహకులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. భారతదేశ జనాభా లెక్కలను ప్రపంచంలోనే అతిపెద్ద పరిపాలనా, గణాంక ప్రక్రియగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. అయితే దేశంలో మొట్టమొదటి సారిగా డిజిటల్ విధానంలో జనాభా లెక్కల సేకరణ చేపడుతున్నట్టు తెలిపారు. ఆండ్రాయిడ్, ఐవోఎస్ వెర్షన్‌లకు అందుబాటులో ఉండే మొబైల్ అప్లికేషన్‌లను ఉపయోగించి డేటాను సేకరిస్తారన్నారు. జనాభా లెక్కల సేకరణలో క్షేత్రస్థాయిలో 30 లక్షల మంది సిబ్బంది పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాలు నియమించిన ఎన్యూమరేటర్లు(సాధారణంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు) వారి సాధారణ విధులతో పాటు జనాభా లెక్కల క్షేత్రస్థాయి పనిని చేస్తారన్నారు. 10 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఈ జన గణన కార్యక్రమం 2027 ఇప్పటి వరకు 16 గణాంక సర్వేగా నమోదవుతుందన్నారు. స్వాతంత్ర్యానంతరం 1952 మొదటగా ప్రారంభం కాగా ప్రస్తుతం 8వ జన గణన కార్యక్రమంనిర్వహించుకోవడం జరుగుతోంది. రూ. 13 వేల కోట్ల అంచనా వ్యయంతో 16 ప్రాంతీయ భాషల్లో డిజిటల్ విధానంలో కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించడం జరుగుతోందన్నారు. జేసీ డా. నిధి మీనా మాట్లాడుతూ 2027 జనాభా లెక్కలు దేశంలోని మొత్తం జనాభాను కవర్ చేస్తుంది. ఈ ప్రక్రియలో భాగంగా నియమించబడిన సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించనున్నారు. గృహాల జాబితా, గృహ గణన, జనాభా గణన కోసం రూపొందించి ప్రత్యేక ప్రశ్నాపత్రంలోని అంశాలకు సమాధానాలను సేకరించడం చేపట్టనున్నారు. ఎన్నికలు ఎంత సున్నితంగా, జాగ్రత్తగా, సమన్వయంతో, బాధ్యతతో ప్రధాన్యతగా నిర్వహిస్తామో అంతే ప్రముఖ్యతతో ఈ జన గణన సర్వే ప్రక్రియను కూడా జాగ్రత్తగా తప్పులు లేకుండా నిర్వహించాలన్నారు. సెన్సెస్ జాయింట్ డైరెక్టర్ డా. జగన్నాథ్ మజ్జి, మాట్లాడుతూ జనగణన యొక్క ప్రాముకృతను తెలియజేసారు. సెన్సస్ జిల్లా ఇంచార్జి మోహన్ రమణ మాట్లాడుతూ ఈ సెన్సస్ 2027 ప్రక్రియను రియల్ టైమ్ ప్రాతిపదికన నిర్వహించడానికి, పర్యవేక్షించడానికి సెన్సస్ మేనేజ్‌మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ (సీఎంఎంఎస్) పోర్టల్ ద్వారా నిర్వహించడం జరుగుతోందన్నారు. రెండు దశలలో జనాభా లెక్కలు ప్రస్తుతం తొలి దశలో భాగంగా 2026 మే నెలలో గృహాల జాబితా, గృహ గణన చేపట్టనున్నారు. ఈ మొదటి దశలో హౌసింగ్ పరిస్థితులు, సౌకర్యాలు మరియు ఆస్తులకు సంబంధించిన 34 ప్రశ్నల వివరాలను సేకరిస్తారన్నారు. రెండో దశలో 2027లో జనాభా గణన నిర్వహించనున్నారు. మే 1 నుండి మే 30వ తేదీ వరకు గణాంక సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సర్వేలో గతంలో కుటుంబ వివరాలను పేపర్లలో నింపే విధానంకు బదులు డిజిటల్ మోడ్ లో యాప్ ద్వారా అత్యంత సులభంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. శిక్షణ మెంటర్స్ మాట్లాడుతూ సెన్సస్ 2027 ద్వారా సేకరించే భవిష్యత్ జాతీయ ప్రణాళికలు, సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఖచ్చితమైన డేటా దేశ ఆర్థిక, సామాజిక ప్రగతికి ఆధారమని స్పష్టం చేశారు. సమగ్ర సమన్వయం, సాంకేతిక నైపుణ్యం, క్షేత్రస్థాయి కట్టుదిట్టమైన అమలు–ఈ మూడు అంశాల సమ్మిళిత ఫలితమే సెన్సస్ 2027 విజయ వంతానికిమూలస్తంభమని వివరించారు. ఆంధ్రప్రదేశ్ సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టరేట్ నుండి పలువురు నిపుణులు పాల్గొని వివిధ సాంకేతిక, పరిపాలనా పర్యవేక్షణ అందించారు. ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సవాళ్లు, వాటి పరిష్కార మార్గాలు, సమన్వయ వ్యవస్థపై సమగ్ర అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సెన్సెస్ ప్రాశస్త్యం, నివాహన వల్ల కలిగే లాభాలు, జిల్లా నోడల్ అధికారి కిరణ్ కుమార్ శిక్షణా బృందం నిర్వహణ పట్ల జిల్లా కలెక్టర్ ప్రశంసలు వ్యక్తం చేశారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ముందుగా జిల్లా కలెక్టర్ అనంతరం ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించగా సెన్సెస్ శిక్షణకు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సెన్సెస్ విభాగ డిప్యూటీ డైరెక్టర్ దివాకర్ బరిహా, సెన్సస్ జిల్లా ఇంచార్జి మోహన్ రమణ, సెన్సస్ జిల్లా నోడల్ అధికారి కిరణ్ కుమార్, కెఎంసి కమిషనర్ రాకేష్, ఆర్డీఓలు చంద్ర మోహన్, చిన్నయ్య, ట్రైనింగ్‌లో టీమ్ సభ్యులు విష్ణు మాధురి, విష్ణు ప్రియా, దీపక్ భరద్వాజ్ మరియు శ్రీనివాసులతో పాటు ఛార్జ్ లెవెల్ సెన్సస్ అధికారులు మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

## షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మార్చ్ 06 ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిజినపల్లి మరియు తాడూర్ మండలానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను సంబంధించిన లబ్ధిదారులకు పంపిణీ చేసిన మన ప్రియతమ నేత ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులు తమకు అందించిన సాయానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. చివరిగా, ప్రజల సంక్షేమం కోసం మరింత సమర్థంగా పనిచేసేందుకు ప్రతి ఒక్కరూసహకరించాలని, అందరూకలిసిరాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల ముఖ్య నాయకులు, ప్రభుత్వ అధికారులు, లబ్ధిదారులు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలంటేయాక్షన్ ప్లాన్ అమలు కీలకం

### –టీజీఐఐసీ ఛైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



సంగారెడ్డి, విజన్ ఆంధ్ర బ్యూరో ( మార్చి 06)క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి ప్రభుత్వం చేపట్టిన యాక్షన్ ప్లాన్ అమలు కీలకమని టీజీఐఐసీ ఛైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. మెదక్ కలెక్టరేట్లో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రూపొందించిన యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు మరింత సమర్థవంతంగా అమలు కావాలని ఆమె అన్నారు. ప్రతి శాఖ అధికారి సమయపాలన పాటిస్తూ, అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో పూర్తి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు పనిచేయాలని నిర్మల జగ్గారెడ్డి సూచించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు. యాక్షన్ ప్లాన్‌లో నిర్ణయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సమావేశంలో అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎంపీలు సురేష్ శెట్కార్, రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు రోహిత్ రావు, సంజీవ రెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.






## ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 6సిద్దిపేట జిల్లా కేంద్రంలో గలడాక్టర్రవీంద్రనాయక్ ,రాష్ట్రసంచాలకులు ప్రజా ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమం గారు ఈరోజు సిద్దిపేట జిల్లాలోని చిన్నకోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక నూతన కార్యక్రమాన్నిప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టితో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని 99 రోజులు నిర్వహిస్తుందనితెలియజేశారు. ఈ ఆరోగ్య వైద్య శిబిరాలలో స్త్రీల రుతు సంబంధమైన ఆరోగ్య సమస్యలు, కౌమార దశలోని యువతుల సమస్యలకు, కంటి , పంటి, ఎముకల చిన్న పిల్లల వైద్య నిపుణులను జిజిహెచ్ సిద్దిపేట నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపించి ప్రజలకు చేరువలో ఆరోగ్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు ఈ సందర్భంగా శిబిరంలో ప్రజలతో మాట్లాడుతూ అన్ని రకాల సేవలను అందుబాటులోకి తేవడం జరిగిందని ప్రజలు ఈ అవకాశాన్నివినియోగించుకొని ఆరోగ్య సమాజం వైపుముందడుగు వేయాలని ప్రజలకు సూచించారు . అదే సందర్భంలో మాట్లాడుతూ ఈ కార్యక్రమంలోఆరోగ్యశిబిరాలు,క్షేత్రస్థాయిలోని ప్రజలకు అన్ని ఆరోగ్య కార్యక్రమాల పైన అవగాహన అన్ని పాఠశాలలోనిపిల్లలకుప్రత్యేక నిపుణుల తో వైద్య సేవలు. మాతా శిశు ఆరోగ్యంపైనప్రత్యేకశ్రద్ధవహించడం ,రక్తహీనత,రుతుసంబంధమైన ఆరోగ్య సమస్యలు, మానసిక రుగ్మతులపైన అవగాహన కల్పించారు. ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్లో అసంక్రమిత వ్యాధుల మరియు క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహణ హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన మరియు స్క్రీనింగ్ నిర్వహణ. ఎండాకాలంలో సంభవించే ఆరోగ్య సమస్యల పైన అవగాహన మరియు ాాా పంపిణి కీటక జనిత వ్యాధులు, టీబీ ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధుల నిర్మూలన పైన అవగాహన కార్యక్రమాలునిర్వహిస్తారని మాతా శిశు ఆరోగ్యం పైన ప్రత్యేక శ్రద్ధ వహించడం. ఆరోగ్య సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించడం. వృద్ధాప్యంలో సంభవించే ఆరోగ్య సమస్యలను గుర్తించి వైద్య సేవ అందించడం మొదలగు కార్యక్రమాలు ఈ తొమ్మిది తొమ్మిది రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు నిర్వహించడంజరుగుతుందనితెలియజేశారు. అదేవిధంగా మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఆశాలు మరియు ఆరోగ్య కార్యకర్తలు పర్యవేక్షకుల పర్యవేక్షణలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనిసమయానుకూలంగాఆరోగ్యకార్యక్రమాలను చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ డాక్టర్ వినోద్ బాబ్జి డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ మహేందర్ రెడ్డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నిర్మల డాక్టర్ దీప్తి డాక్టర్ మీనా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఐశ్వర్య, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ సి హెచ్ ఓ యాదగిరి మరియు వైద్య సిబ్బందిపాల్గొన్నారు.

## మల్కాపూర్ వార్డులో ఇఫ్తార్ విందు



చేవెళ్ల, మార్చి 6 (విజన్ ఆంధ్ర) : చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 4, 12వ వార్డులకు చెందిన ముస్లిం సోదరులకు మల్కాపూర్ వార్డు కౌన్సిలర్ మాధవి యాదిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలె యాదయ్య, మున్సిపల్ ఛైర్ పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇఫ్తార్‌లు మతసామరస్యానికి ప్రతీలకని, సోదరభావం పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ముఖ్య పాత్ర పోషిస్తాయన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ పెంటయ్య గౌడ్, కౌన్సిలర్ బండారు శైలజా ఆగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ బక్కారెడ్డి రవీందర్ రెడ్డి, ముడిమ్యాల్ పీఏసీఎస్ మాజీ ఛైర్మన్ గోనె ప్రతాప్‌రెడ్డి, ముడిమ్యాల్ సర్పంచ్ శ్రీనివాస్, స్థానిక నాయకులు నరేందర్ గౌడ్, గండు రవీందర్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## బంగారు పతకం సాధించిన తుమ్మ ఇషాన్

### జిల్లా స్థాయి ఆర్చరీ పోటీల్లో ప్రతిభ, రాష్ట్ర స్థాయికి ఎంపిక



కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చి 06 (విజన్ ఆంధ్ర)కరీంనగర్ నగరానికి చెందిన తుమ్మ ఇషాన్ జిల్లా స్థాయి ఆర్చరీ పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు. మార్చి 02న కరీంనగర్‌లోని బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్‌లో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆర్చరీ పోటీల్లో ఇషాన్ ఈ ఘనత సాధించాడు. కరీంనగర్ పోలీస్ డిపార్ట్మెంట్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న తుమ్మ ప్రవీణ్ కుమార్ తనయుడైన తుమ్మ ఇషాన్, ఈ పోటీల్లో అండర్-13 కాంపౌండ్ విభాగం లో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచాడు. తన గురి తప్పనినైపుణ్యంతో ప్రత్యర్థులను వెనక్కి నెట్టి బంగారు పతకాన్నిసొంతం చేసుకున్నాడు. జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన ఇషాన్, ఈ నెల 8వ తేదీన (మార్చి 08, 2026) హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికయ్యాడు. ఇషాన్ తల్లిదండ్రులు మరియు కోచ్ అభిషేక్ అతడిని ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ఇదే విధమైన ప్రతిభను కనబరిచి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, తద్వారా జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని వారు ఆకాంక్షించారు. ఇషాన్ సాధించిన ఈ విజయం పట్ల కరీంనగర్ ఆర్చరీ క్రీడాకారులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేసారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. **RNI.NO.70731/1999** EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.